మ్యాగజైన్ గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 314, పేజీలు : 10+4 వెల : 6.50



టిటిడి ఇఒ ధర్మారెడ్డికి జైలుశిక్ష, జరిమానా 2లో

జికా వైరస్ కలకలం.. కర్ణాటకలో తొలి కేసు 5లో




2001 పార్లమెంటుపై దాడి ఘటనలో అమరులకు మంగళవారం నివాళులర్పించేందుకు క్యూలో నిలబడిన స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా, పీయూష్, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తదితరులు 2లో

# ఢిల్లీలో బిఆర్ఎస్ తొలి అడుగు

## పార్టీ కార్యాలయం నేడు ప్రారంభం

**హాజరుకానున్న అఖిలేశ్, తేజస్వి, కుమారస్వామి, టికాయత్‌లు**

### పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ నేతలు

### రెండు రోజులు కొనసాగిన యాగాలు




మంగళవారం న్యూఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్13:** తెలంగాణ రాష్ట్ర సమితి.. జాతీయ పార్టీగా అవతరించిన అనంతరం ఢిల్లీలో పార్టీ కార్యాలయ ఏర్పాటు వేగంగా సాగుతున్నాయి. రెండు రోజుల ముందే హస్తినకు చేరుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. సర్దార్ పటేల్ మార్గ్‌లో బుధవారం జాతీయ పార్టీ తాత్కాలిక కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. బిఆర్ఎస్ విజయవంతం కావడం, దేశం సుభిక్షంగా ఉండేందుకు దైవకృప కోసం రెండు రోజుల పాటు చేపట్టిన రాజశ్యామల యాగానికి గణపతి పూజతో శ్రీకారం చుట్టారు. మంగళవారం పుణ్యాహవాచనం,యాగశ్యామల ప్రవేశం, చండీ పారాయణం, మూలమంత్ర జపాలు జరిగాయి, బుధవారం నవ చండీహోమం, రాజశ్యామల హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు 12 మంది రుత్వికులు గణపతి పూజతో రాజశ్యామల యాగానికి శ్రీకారం చుట్టారు. యాగ నిర్వహణ కోసం వారు సోమవారమే ఢిల్లీకి చేరుకున్నారు. యాగాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శృంగేరి పీఠం గోపికృష్ణ శర్మ, ఫణి శశాంక శర్మ ఆధ్వర్యంలో యాగాలు జరుపుతున్నారు. సిఎం కెసిఆర్ కుటుంబ సమేతంగా ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ≫2



## షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి

### షరతులు వర్తిస్తాయని వెల్లడి

6లో



## గోవాలో పట్టుబడిన నవీన్ రెడ్డి

### కాండోలీమ్ బీచ్‌లో అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఇబ్రహీపట్నంలోని మన్నేగూడకు చెందిన వైశాలి అనే యువతి కిడ్నాప్ వ్యవహారంలో నాలుగు రోజులుగా పరారీలో వున్న నవీన్ రెడ్డి అలియాస్ నవీన్ ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ నెల తొమ్మిదవ తేదీన జరిగిన ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి గాలిం పు చేబట్టడంతో వైశాలిని నవీన్ రెడ్డి వదిలేయడంతో ఆమె అదేరోజున ఇంటికి చేరుకుంది. ఈ ఘటనలో 32 మందిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినా ప్రధాన సూత్రధారి నవీన్ రెడ్డి మాత్రం ఇప్పటి వరకు పత్తాలేకుండా పోయాడు. ఇతని కోసం దేశ వ్యాప్తంగా గాలింపు చర్యలు చేబట్టారు. చివరకు మంగళవారం నాడు సాయం త్రం గోవాలోని కండోలిమ్ బీచ్‌లో వుండగా ఆదిభట్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నవీన్ రెడ్డిని హైద రాబాద్‌కు తరలిస్తున్నారు. బుధవారం ఉదయం అతన్ని నగరానికి తరలించి అరెస్టు చూపించే వీలుంది.

# అడ్మిషన్లు లేని డిగ్రీ కాలేజీలు

కోర్సులకు వచ్చే ఏడాది అనుమతి నో!

50 వేలు పైగా సీట్లకు కోత

50 నుంచి 100 లోపు కాలేజీలు మూతపడే అవకాశం

**2023-24లో ఆయా కాలేజీలు, కోర్సులకు అనుమతి లేదన్న ఉన్నత విద్యా మండలి?**

15 శాతం నిండిన కోర్సులపై యాజమాన్యాలతో చర్చించాక నిర్ణయం

లక్షల్లో సీట్లు ఉండడం వల్ల ఉపయోగం లేదంటున్న ఉన్నత విద్యా మండలి



**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత మూడేళ్లుగా ఒక్క అడ్మిషన్ కూడా జరగని ప్రైవేటు డిగ్రీ కాలేజీలపై వేటు పడనుంది. అలాగే గత మూడు సంవత్సరాలుగా అడ్మిషన్లు లేని కోర్సులను సైతం రద్దు చేయాలనే ఆలోచనలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఉన్నట్టు తెలుస్తోంది. మూడేళ్లుగా అడ్మిషన్లు జరగని కాలేజీల్లో ఈ ఏడాది 2022-23లో కూడా అడిమ్షన్లు రాలేదని ఉన్నత విద్యా మండలి పరిశీలనలో తేలింది. అలాగే గత మూడేళ్లుగా కొన్ని కోర్సుల్లో అడ్మిషన్లు జరగడం లేదు.. అలాంటి కోర్సుల్లో ఈ ఏడాది 2022-23లో కూడా అడ్మిషన్లు రాలేదు. ఇదే విషయాన్ని దోస్త్ అడ్మిషన్ల ద్వారా ఉన్నత విద్యా మండలి పరిశీలించింది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగేళ్లుగా అడ్మిషన్లు జరగని కాలేజీలకు ఇకపై అనుమతి ఇవ్వకూడదని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాలకు తెలియజేయాలని ఆలోచిస్తోంది. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగానే 4 ఏళ్లుగా అడ్మిషన్లు రాని ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు అనుమతులు ఇవ్వొద్దని పేర్కొంటూ 6 యూనివర్సిటీలకు ఉన్నత విద్యా మండలి యూనివర్సిటీలకు లేఖలు రాయనున్నట్టు సమాచారం. గత 4 ఏళ్లుగా అడ్మిషన్లు రాని కాలేజీలు సుమారు 50 నుంచి 100లోపుగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే గత 4 ఏళ్లుగా ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లోని కొన్ని కోర్సులకు ఒక్క అడ్మిషన్ కూడా రాలేదు. అటువంటి కాలేజీలకు ఈ ఏడాది దోస్త్ 4వ విడతలో సీట్లను ఫ్రీజింగ్ చేసింది. ఈ ఏడాది కూడా ఆయా కోర్సుల్లో అడ్మిషన్లు కాలేదు. దీంతో వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో 4 ఏళ్లుగా జీరో అడ్మిషన్లు వచ్చిన కోర్సులకు అనుమతులు ఇవ్వొద్దని కూడా తెలంగాణ ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు సమాచారం. ఇలాంటి సీట్లు రాష్ట్రంలో సుమారు 50 వేల వరకు ≫2




మంగళవారం మంత్రి కెటిఆర్ సమక్షంలో రాష్ట్రసర్కార్‌తో ఒప్పందం చేసుకుంటున్న జపాన్ సంస్థ ప్రతినిధులు

# రూ.450 కోట్ల పెట్టుబడులు

**రాష్ట్ర ప్రభుత్వంతో జపాన్ సంస్థ ఒప్పందం**

**మంత్రి కెటిఆర్ సమక్షంలో ఎంఒయు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్13:** తెలంగాణలో జపనీస్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ దైఫుకు (డిఏఐఎఫ్‌యుకెయు) భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మ్యానుప్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు మంగళవారంనాడు ఎంఒయు కుదుర్చుకుంది. హైదరాబాద్‌లోని చందనపల్లిలో దైఫూకు ఇండియా తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు కంపెనీ సన్నద్ధమైంది, ఈ మేరకు రూ.450 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 800 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో దైఫుకు ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఆటోమేటెడ్ స్టోరేజ్ సిస్టమ్, కన్వేయర్లు సహా ఆటోమేటిక్ స్టార్టర్స్ వంటి పరికరాలను ఈ సంస్థ తయారు చేస్తోంది. 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ పెంచి అత్యాధునిక పరిశ్రమను స్థాపించనుంది. మొదటి దశ విస్తరణకు రూ.200 కోట్లకు ప్లాన్ రూపొందించుకుంది. రాబోయే 18 నెలల్లో నూతన పరిశ్రమను ప్రారంభించే యోచనలో ఉంది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో జపాన్ ప్రపంచానికి ఆదర్శమని,జపాన్ దేశంలో తయారీ రంగ సంస్కృతి అద్భుతమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు దృష్టి సారించి చైనా ప్లస్ 1 ఆలోచనను భారతదేశం అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఇతర దేశాల్లోని తయారీ ≫2



## జాతీయ విద్యావిధానంలో పేదలు విద్యకు దూరం

### ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారు

### విద్యార్థులు ముందుండి పోరాడాలి

### ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో మాణిక్ సర్కార్

3లో

# కాంగ్రెస్‌లో కోవర్టులు

### వారితోనే పార్టీకి తీరని నష్టం

### మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్‌కు కోవర్టిజమే కొత్తరోగం పట్టుకుందని ..దాంతోనే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని గత 8ఏళ్లుగా ఇది కొనసాగుతుందని సీనియర్ కాంగ్రెస్‌నేత మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ్మా వ్యాఖ్యానించారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి మెదక్‌జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశమైన అనంతరం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో ప్రక్షాళన జరగాలని పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత సీనియర్ లీడర్‌గా తనపై ఉందన్నారు. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పదవుల్లో బిసిలు,ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, ముస్లింలకు చోటు కల్పించలేదన్నారు. రెండుమూడు నెలల కిందట పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ గురించి ఏం తెలుసని . అలాంటి వారికి పదవులు ఇచ్చి ..పార్టీకి ఎన్నోఏళ్లుగా సేవ చేస్తున్న విస్మరించడమేంటని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో కోవర్టులకే పదవులు కట్టి కావాలనే కోవర్టులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇతర జిల్లాల్లోనూ జిల్లా వారిగా పార్టీ నాయకుల పనితీరు అంచనా వేసిన దాఖలాలు కనిపించలేదన్నారు. అలాగే విభేదాలను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్టీలో కోవర్టులు ఎవరనే దానిపై తనదగ్గర ఆధారాలు ఉన్నాయని సమయం వచ్చినప్పుడు ఆ పేర్లు బయట పెడతానన్నారు. తాను ఎవరికి వ్యతిరేకం కాదని కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలను కార్యకర్తలు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. తాము హైకమాండ్‌ను గౌరవిస్తామని ..కానీ ఆత్మగౌరవాన్ని మించింది ప్రపంచలో ఏదీ లేదని వ్యాఖ్యానించారు.

# వచ్చేది పేదల ప్రభుత్వమే

### కెసిఆర్‌కు కొండగట్టు బాధితులు గుర్తుకు రారా?

### పేదోళ్ల ఉసురు తగలక తప్పదు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



మల్యాలలో మీడియాతో బండి సంజయ్

**మల్యాల, ప్రభాతవార్త:** నాలుగేళ్ళ క్రితం దేశంలోనే అత్యంత పెద్ద ప్రమాదం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్డుపై బస్సు బోల్తా పడ్డ సంఘటనలో 65 మంది అమాయక పేద ప్రజలు ప్రాణాలు పోతే సిఎం కేసీఆర్ మాత్రం కనీసం వారిని పరామర్శించకుండా, వారి కుటుంబాలను పట్టించుకోకపోవడం వారి ఉసురు పాపం తగలక మానదని, ఈ ఎఫెక్ట్ కేసీఆర్ కుటుంబానికి కౌంట్ డౌన్ మొదలైనట్టేనని రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ విమర్శించారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు దిగువ స్టేజీ వద్ద ఆంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ రోడ్డులో బస్సు దుర్ఘటన జరిగిన స్థలానికి వెళ్ళి ప్రమా దంలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వానికి పేద ప్రజలు ప్రాణాలు అంటే లెక్కలేవా...? పక్క రాష్ట్రం పంజాబ్‌కు వెళ్ళి చెక్కులు ఇవ్వడానికి సమయం తీరుతుంది. ఎవరైనా పోతే వారిని పరామర్శించడానికి టైం దొరుకుతుంది కానీ కొండగట్టు బాధితులు యాదికి రారా అని బండి ప్రశ్నించారు. ఘాట్ రోడ్ ప్రమాదంలో మృతి చెం దిన వారి కుటుంబాలు చిల్లిగవ్వలేక తల్లడిల్లుతున్నారని, ఇప్పటికి ప్రమాద బాధితులు అంగవైకల్యాలతో కుటుంబాలు రోడ్డున పడి అవస్థలు పడుతు న్నకూడా సిఎం కేసీఆర్ జగిత్యాల పర్యటన సందర్భంగా కనీసం వారి ఊసేత్తక పోవడం సిగ్గుచేటని బండి విమర్శించారు. బాధితులు ఇప్పటికి వైద్యానికి చేతిలో డబ్బు లేక పెన్షన్, ఉపాధీ లేక కుటుంబాలు కన్నీరు మున్నీరు అవుతు న్నారని, తమకు న్యాయం చేయాలని కోరితే పర్యటన అడ్డుకుంటారని ≫2

**రేపు కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ** 7లో

## ఫాం హౌస్ కుట్ర కేసు మనీలాల్‌కు సిట్ నోటీసులు

### ముందస్తు బెయిలుకు యత్నం

**హైదరాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో అనుమానితులకు సిట్ తాఖీదుల పరంపర కొనసాగు తూనే వుంది. ఇప్పటి వరకు బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి, అదే రాష్ట్రానికి చెందిన తుషార్ వెల్లపల్లితో పాటు న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, ఈ కేసులో అరెస్టయి జైల్లో వున్న నందకుమార్ సతీమణి చిత్రలేఖ, ఎన్‌జిఎ సంస్థ ప్రతినిధి విజయ్‌కుమార్, వైకాపా రేబల్ ఎంపి రఘురామ కృష్ణం రాజులకు సిట్ తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. ఇందులో న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, చిత్రలేఖలు విచారణకు హాజరయ్యారు. వీరిలో శ్రీనివాస్‌లు సిట్ అధికారులు పలుమార్లు విచారించగా, మిగతా ఇద్దరిని సాధారణ విచారణతో సరిపుచ్చారు. వైకాపా ఎంపి రఘురామ కృష్ణం రాజు విచారణకు వచ్చేందుకు సిద్దమవుతుండగా సిట్ అధికారులు చివరి నిమిషంలో వద్దని కబురు పంపడంతో పాటు ≫2




2001 పార్లమెంటుపై దాడి ఘటనలో అమరులకు మంగళవారం నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, సోనియాగాంధీ తదితరులు

# పార్లమెంటుపై దాడిఘటన అమరులకు మోడీ ప్రభృతుల ఘననివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటుపై ఉగ్రదాడి సమయంలో అసువులు బాసిన అమర వీరులకు ప్రధాని మోడీతో పాటు మొత్తం కేంద్ర మంత్రులు ప్రజాప్రతినిధులు ఘన నివాళి అర్పించారు. పార్లమెంటు శీతకాల సమావేశాల సందర్భంగా పార్లమెంటు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేకకార్యక్రమంలో ప్రధానిమోడీ, రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాప్రతిపక్ష నాయకులు, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తదితరులు మొత్తంగా హాజరయి ఘననివాళులర్పించారు.కేంద్ర మంత్రి రాజ్యసభాపక్షనేత పియూష్ గోయాల్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి తదితరులు సోనియా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేలతో చర్చలుజరిపారు.
లోక్‌సభ నేత ఆధీర్‌రంజన్ చౌదరి కూడా వీరితో కలిసారు. 21ఏళ్లక్రితం ఇదేరోజు అంటే డిసెంబరు 13వ తేదీ లష్కరేతాయిబాకు చెందిన ఉగ్రవాదులు,జైషేముహ్మద్ ఉగ్రవాదులు పార్లమెంట్ కాంప్లెక్స్‌పై దాడికి దిగి కాల్పులు జరిపారు. వారి ఘాతుకాన్ని పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, సిఆర్‌పిఎఫ్, ఢిల్లీపోలీసులు సమర్థవంతంగా తిప్పికొట్టారు. ఆనాటి దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీస్ సిబ్బంది, ఒక మహిళా సిఆర్‌పిఎఫ్ ట్రూపర్, ఇద్దరు పార్లమెంట్ వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది, ఒక గార్డనర్, ఒక జర్నలిస్టు మృతిచెందారు. దాడిలోపాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను కాల్చివేసారు.

# రైల్వేలో 3.15 లక్షల పోస్టులు ఖాళీ

## ఉత్తర రైల్వేలో అత్యధికంగా 38,974

### రాజ్యసభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** భారతదేశంలోనే అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఖ్యాతి గడిస్తున్న భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖలో 3.15 లక్షలకుపైగా ఖాళీ పోస్టులు ఉన్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడు మల్లికార్జున ఖర్గే రాత పూర్వకంగా అడిగిన ప్రశ్న (నెంబర్ 461)కు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యుత్తరం ఇచ్చారు. రైల్వే శాఖ అత్యున్నత పరిపాలన జాతీయ స్థాయి సెక్రెటేరియట్ అయిన రైల్వే బోర్డులో ఉన్నత స్థాయి పాలక వర్గానికి సంబంధించిన మూడు రైల్వే బోర్డు సభ్యుల పోస్టులతోపాటు, రెండు డైరెక్టర్ జనరల్ పోస్టులు, మూడు జనరల్ మేనేజర్ పోస్టులు, రైల్వే శాఖ ఇటీవల ప్రవేశ పెట్టిన భారతీయ రైల్వే మెనేజ్‌మెంట్ సర్వీసులకు (ఐఆర్‌ఎంఎస్) క్యాడర్‌కు సంబంధించి మరో రెండు (రైల్వే బోర్డు అదనపు సభ్యుడి హోదా సమానం గల ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15 నాటికి, గ్రూపు-ఎ క్యాడర్‌లో 2,021, గ్రూప్-బి క్యాడర్‌లో 858, గ్రూప్-సి క్యాడర్‌లో నవంబర్ 01 నాటికి (లెవెల్-1తో సహా) మూడు లక్షల, పన్నెండు వేల, తొమ్మిది వందల నలభై నాలుగు పోస్టులు వెరసి 03 లక్షల, 15వేల, 823 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. .రైల్వే జోన్ల వారిగా గ్రూపు ఎ,బి,సి క్యాడర్‌లో ఉన్న ఖాళీ వివరాలు.. సెంట్రల్ రైల్వే-28,824, తూర్పు రైల్వే-30,370, ఈస్ట్ సెంట్రల్ రైల్వే-14,995, తూర్పుతీర రైల్వే-10,139, మెట్రో రైల్వే-00,961, అత్యధికంగా ఉత్తర రైల్వేలో 38,974, నార్త్ సెంట్రల్ రైల్వే-18,651, ఈశాన్య రైల్వే-14,161, ఈశాన్య సరిహద్దు రైల్వే 15,831, వాయువ్య రైల్వే-15,318, దక్షిణ రైల్వేలో 22,679, దక్షిణ మధ్య రైల్వేలో 17,134, ఆగ్నేయ రైల్వేలో 17,721, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-08,198, నైరుతి రైల్వే-06,687, పశ్చిమ రైల్వే-30,698, వెస్ట్ సెంట్రల్ రైల్వే-11,621, ఇతర రైల్వే ఉత్పత్తి కర్మాగారాలలో 12,861 చొప్పున మొత్తం 03 లక్షల, 15వేల, 823 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.

# టిటిడి ఇఒ ధర్మారెడ్డికి జైలుశిక్ష, జరిమానా




## హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయనందుకు చర్య.. అప్పీలుకు టిటిడి

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలోని ధర్మప్రచారపరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించే విషయంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు అమలుచేయలేదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. అదే సమయంలో మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై మంగళవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో డివిజన్‌బెంచ్ స్టే విధించింది. దీంతో టిటిడి ఇఒపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై టిటిడి బుధవారం(నేడు) అప్పీలుకు వెళ్ళనుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలోని అనేక విభాగాల్లో పది, పదిహేను సంవత్సరాల క్రిందట వివిధ కేడర్‌లలోశాశ్వత ఉద్యోగులకు సహాయకులుగా కాంట్రాక్టు విధానంలో ఉద్యోగులను,సిబ్బందిని టిటిడి యాజమాన్యం నియమించుకుంది. ఇలా టిటిడిలో కీలకమైన ధర్మప్రచారపరిషత్తు విభాగంలో కూడా సుమారు 25మందిపైగా వివిధ కేడర్‌లలో కాంట్రాక్టు విధానంలో నియమించుకుంది. వీరిలో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు /ప్రోగ్రామ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ముగ్గురు విధుల్లో చేరే సమయంలో కాంట్రాక్టు నిబంధనలను కాదని , తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆ ముగ్గురి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని టిటిడి ఇఒకు ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వులు నేటికీ అమలుచేయలేదని ఆగ్రహంతో మంగళవారం ఇఒ ధర్మారెడ్డికి నెలరోజుల జైలు, 2వేల రూపాయలు జరిమానా విధించాలని వెల్లడించింది. అప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై టిటిడి అధికారులు డివిజన్ బెంచ్‌కు అప్పీలుకు వెళ్ళారు. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులు 27వతేదీ లోపు అమలుచేయకపోతే శిక్షా ఉత్తర్వులు అమలుచేయాలని ఆదేశాలు వెలువరించింది. ఈ నేపథ్యంలో టిటిడి ఇఒపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించిందని టిటిడి వర్గాలు పేర్కొన్నాయి. కాగా టిటిడిలో వేలాదిమంది ఉద్యోగులు కాంట్రాక్టు విధానంలో చేరడం, వారంతా చాలావరకు సొసైటీ క్రింద చేరి ఇప్పుడు సేవలందిస్తున్న విషయం తెలిసిందే.

```
SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/12/22

DAY - SINGAM SERIES  Dr No:165
1st Prize Rs.100000/- 328987
2nd Prize Rs.7000/- 32050
3rd Prize Rs.3500/-
11046 11983 15228 23318 24857
30873 36025 38244 54262 56011
4th Prize Rs.200/-
1038 1232 1846 5490 6794 7626 8037
8462 8985 9919
5th Prize Rs.100/-
0235 1685 1732 3821 4146 4326 5291
6616 8750 9378
6th Prize Rs.50/-
0100 1284 3155 4800 6548 8176 9004
0145 1378 3185 4926 6553 8177 9207
0179 1628 3278 5060 6631 8226 9233
0264 1915 3339 5273 6667 8230 9389
0408 2053 3349 5329 6696 8370 9444
0521 2093 3517 5434 6762 8396 9458
0675 2234 3597 5578 6778 8408 9726
0683 2442 3662 5675 6890 8632 9885
0757 2556 3850 6022 6997 8655 9891
0850 2677 3984 6079 7071 8682 9989
0863 2858 4003 6115 7648 8771
0932 2981 4541 6259 7692 8804
0940 3048 4629 6268 7819 8807
0944 3105 4638 6387 8061 8818
1015 3137 4672 6393 8152 8893

DAY - KUIL SERIES  Dr No:165
1st Prize Rs.100000/- 211643
2nd Prize Rs.7000/- 12466
3rd Prize Rs.3500/-
09771 19264 26281 30495 34319
35542 39598 46153 52252 95275
4th Prize Rs.200/-
0255 1419 2613 3294 3799 5003 6537
7094 7106 9774
5th Prize Rs.100/-
0088 0147 1049 1558 1654 3869 6562
7576 8051 9670
6th Prize Rs.50/-
0038 0873 2190 3925 5501 7708 9348
0067 0929 2215 4136 5507 7831 9435
0158 1040 2362 4246 5543 7919 9472
0168 1119 2497 4280 5879 8118 9480
0277 1196 2651 4424 5897 8151 9596
0291 1233 2846 4477 5998 8171 9603
0305 1315 2848 4701 6162 8411 9698
0363 1489 2910 4851 6197 8606 9754
0398 1589 2916 4855 6475 8734 9810
0455 1730 2987 4876 6552 8802 9877
0514 1763 3241 4970 6771 8891
0521 1805 3243 5023 7012 8978
0527 1828 3493 5035 7294 9003
0640 1911 3711 5259 7388 9117
0706 1969 3809 5305 7555 9150
```

```
ROSA DEER SUPER TUESDAY
DrawDate on:13/12/22

DAY - ROSA SERIES  Dr No:165
1st Prize Rs.100000/- 631412
2nd Prize Rs.7000/- 21446
3rd Prize Rs.3500/-
13217 13973 45816 65907 80901
88991 91667 92122 92337 97092
4th Prize Rs.200/-
0012 0331 0524 4250 4681 6043 6108
6742 7757 9355
5th Prize Rs.100/-
1031 2468 3309 3431 5750 5896 7160
7752 8262 9909
6th Prize Rs.50/-
0019 1784 3020 4425 5718 7099 9302
0027 1805 3089 4636 5746 7468 9484
0292 1841 3121 4699 5779 7485 9539
0294 1855 3125 4703 6127 7648 9545
0712 1858 3130 4717 6322 8041 9657
0771 2169 3251 4765 6440 8256 9752
0910 2389 3290 4780 6445 8333 9798
1132 2414 3504 5031 6452 8412 9806
1409 2569 3800 5042 6512 8635 9832
1474 2591 3836 5082 6631 8665 9987
1513 2609 4190 5118 6716 8781
1548 2657 4195 5289 6914 8915
1560 2738 4212 5346 6982 9093
1630 2822 4362 5433 7039 9218
1720 2993 4370 5661 7079 9297

DAY - DEER SERIES  Dr No:165
1st Prize Rs.100000/- 837898
2nd Prize Rs.7000/- 86602
3rd Prize Rs.3500/-
17547 25231 29936 30955 35985
56560 63809 67366 76719 80388
4th Prize Rs.200/-
1326 2003 4131 4625 5594 7277 8560
8669 9071 9344
5th Prize Rs.100/-
0089 0317 0589 4472 4814 4852 6158
6454 8253 9510
6th Prize Rs.50/-
0364 1746 3214 4756 6018 7540 9039
0484 1780 3308 4777 6307 7685 9056
0611 1882 3339 4861 6318 7746 9158
0618 1940 3466 5080 6452 7841 9231
0665 2075 3614 5083 6778 7844 9252
0700 2097 3730 5149 6792 7851 9333
0713 2113 3936 5169 6842 7886 9496
0987 2284 3937 5283 7069 7891 9634
1200 2598 3963 5433 7233 7909 9877
1293 2631 4158 5504 7272 7974 9993
1401 2657 4341 5522 7312 8084
1419 2875 4363 5654 7316 8449
1450 2890 4452 5755 7370 8557
1553 3005 4563 5808 7386 8632
1676 3103 4749 5833 7522 8822
```

```
THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/12/22

DAY - THANGAM SERIES  Dr No:165
1st Prize Rs.100000/- 589451
2nd Prize Rs.7000/- 54558
3rd Prize Rs.3500/-
09268 10786 16803 47760 57001
63276 74204 77559 94359 96849
4th Prize Rs.200/-
3415 4129 4372 4917 5413 7115 7505
8022 9520 9742
5th Prize Rs.100/-
0598 1373 2716 4574 5967 7777 8278
9416 9678 9810
6th Prize Rs.50/-
0004 1528 3549 5387 6373 7679 9385
0027 1843 3768 5479 6392 7999 9606
0101 1986 3779 5488 6430 8051 9624
0260 2125 4105 5490 6640 8246 9630
0470 2431 4230 5573 6708 8422 9757
0570 2486 4313 5633 6821 8427 9769
0660 2777 4332 5642 6884 8512 9782
0801 2835 4474 5658 6980 9015 9912
1032 3064 4613 5781 6983 9026 9938
1226 3099 4802 5845 6985 9049 9990
1263 3218 4927 6014 7100 9112
1320 3378 4968 6081 7222 9222
1416 3417 4989 6086 7256 9234
1456 3495 5242 6111 7402 9335
1480 3534 5352 6184 7601 9372

DAY - VAIRAM SERIES  Dr No:24
1st Prize Rs.50000/- 948549
2nd Prize Rs.7000/- 31554
3rd Prize Rs.3500/-
11824 19693 26466 31396 44356
45464 49900 69036 86577 90154
4th Prize Rs.200/-
0824 1492 2139 2498 2636 3526 5803
6538 7032 9160
5th Prize Rs.100/-
3034 4685 4841 5235 5727 5736 7720
8182 8871 9246
6th Prize Rs.50/-
0100 1311 2741 4269 6513 7484 8742
0130 1365 2743 4414 6516 7589 8919
0139 1387 2751 4436 6631 7643 9170
0140 1469 2887 4609 6649 7881 9484
0176 1480 2899 4707 6677 8083 9565
0180 1599 2954 4764 6767 8096 9673
0216 1858 3042 4802 6790 8160 9861
0245 1917 3116 5172 6980 8161 9885
0487 1978 3335 5369 7041 8330 9972
0531 2049 3349 5656 7087 8389 9981
0700 2138 3770 5713 7206 8490
0810 2272 3817 5726 7267 8566
0818 2463 3827 6040 7268 8584
0937 2532 3906 6096 7461 8628
1202 2593 4246 6371 7471 8733
```

```
NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/12/22

DAY - NALLANERAM SERIES  Dr No:165
1st Prize Rs.50000/- 564343
2nd Prize Rs.7000/- 14475
3rd Prize Rs.3500/-
28113 52314 60408 68719 76710
80151 84140 86272 95550 97251
4th Prize Rs.200/-
1110 1129 3721 4886 5356 6579 6598
6705 7471 8120
5th Prize Rs.100/-
0244 0800 2452 3175 3924 4235 6619
7421 7572 9972
6th Prize Rs.50/-
0110 1695 3421 4626 6446 7444 8887
0192 1868 3610 4718 6538 7560 9128
0478 1910 3710 4748 6565 8037 9291
0744 2036 3786 5298 6663 8060 9320
0794 2200 3791 5353 6732 8209 9427
0802 2296 3946 5438 7059 8316 9470
0857 2562 4085 5458 7061 8317 9597
0873 2647 4133 5480 7226 8336 9729
0893 2687 4149 5771 7248 8359 9785
1154 2711 4157 5776 7284 8362 9827
1246 2777 4284 5916 7314 8468
1427 2832 4332 5993 7318 8585
1433 2950 4424 6084 7376 8747
1508 3157 4527 6150 7393 8866
1592 3388 4569 6343 7441 8871

DAY - MANI SERIES  Dr No:24
1st Prize Rs.50000/- 924880
2nd Prize Rs.7000/- 52253
3rd Prize Rs.3500/-
04570 27687 36238 43384 46259
49570 69711 71137 91522 91731
4th Prize Rs.200/-
0589 1266 2009 4943 4957 6880 7047
7514 9153 9756
5th Prize Rs.100/-
0108 0440 1763 2993 3636 5801 8372
9166 9813 9903
6th Prize Rs.50/-
0008 1490 3090 4432 6191 7471 8707
0146 1561 3108 4626 6192 7606 8911
0323 1569 3167 4633 6301 7649 8976
0544 1632 3191 4750 6412 7656 9071
0546 1903 3209 4811 6600 7790 9080
0763 2163 3429 4936 6650 7973 9269
0888 2287 3481 5160 6664 8027 9273
0927 2312 3490 5404 6681 8090 9739
1039 2323 3640 5659 6705 8274 9741
1041 2408 3676 5927 6747 8338 9966
1133 2514 3784 5952 6789 8406
1201 2658 3876 5953 6878 8522
1246 2719 3973 5967 6928 8533
1290 2734 4224 6165 7155 8588
1357 2776 4255 6179 7368 8684
```

```
KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/12/22

DAY - KUMARAN SERIES  Dr No:165
1st Prize Rs.50000/- 639367
2nd Prize Rs.7000/- 29729
3rd Prize Rs.3500/-
08472 11203 12971 25737 27470
63267 74500 78262 93296 99422
4th Prize Rs.200/-
0077 0299 0462 1667 3073 3309 4029
4877 5385 8886
5th Prize Rs.100/-
0500 2381 3228 4870 5631 6637 6693
7391 8096 9566
6th Prize Rs.50/-
0161 1708 2859 5000 6037 7395 9216
0214 1723 2994 5056 6204 7516 9244
0514 1768 3151 5100 6318 7757 9330
0639 1793 3186 5159 6496 7762 9565
0848 1811 3229 5252 6557 8292 9610
0931 1940 3334 5270 6684 8297 9680
0939 2040 3362 5329 6715 8626 9771
0941 2051 3532 5358 6724 8661 9892
0958 2230 3694 5457 6745 8685 9894
1006 2287 3724 5640 7200 8752 9966
1014 2410 3730 5744 7260 8786
1030 2420 4090 5866 7303 8797
1048 2677 4195 5954 7314 9145
1473 2733 4283 6016 7352 9192
1692 2827 4744 6021 7392 9212

DAY - VISHNU SERIES  Dr No:165
1st Prize Rs.50000/- 235986
2nd Prize Rs.7000/- 45911
3rd Prize Rs.3500/-
07218 31678 31909 38912 52820
65156 67568 67920 83656 99874
4th Prize Rs.200/-
0099 1172 1653 2148 5524 5581 5873
7537 8019 9803
5th Prize Rs.100/-
2431 5367 5498 6113 6289 6564 6815
7665 7768 8826
6th Prize Rs.50/-
0066 1328 2692 4356 5688 7660 9127
0080 1429 2906 4405 5794 7793 9229
0181 1465 2987 4412 5933 7876 9262
0298 1470 2995 4623 6097 7886 9271
0327 1571 3056 4666 6120 7977 9552
0633 1607 3085 4731 6198 7983 9645
0716 1692 3137 4765 6205 8001 9665
0840 1732 3550 4801 6231 8277 9861
0865 1873 3680 4884 6352 8428 9899
1008 1941 3800 4909 6639 8555 9907
1089 2023 3868 4933 6712 8594
1163 2174 3882 5127 7024 8690
1297 2339 3964 5185 7177 8741
1305 2466 4343 5400 7312 9044
1309 2674 4344 5522 7576 9049
```

```
SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/12/22

SWARNALAXMI SERIES  Dr No:165
1st Prize Rs.50000/- 139145
2nd Prize Rs.7000/- 74331
3rd Prize Rs.3500/-
17603 28742 39545 41909 52427
63207 74101 85420 85802 96635
4th Prize Rs.200/-
0157 0366 0594 4978 5056 5318 6539
7895 8867 9993
5th Prize Rs.100/-
0619 0909 1760 3743 6153 6881 7678
9173 9316 9809
6th Prize Rs.50/-
0015 1729 3241 4799 5845 7127 8664
0170 1761 3461 4851 5902 7157 8934
0403 1852 3615 4934 5949 7396 8952
0517 2004 3619 5061 6084 7429 9007
0608 2005 3682 5067 6092 7556 9022
0661 2168 3710 5094 6176 7573 9460
0719 2465 3872 5149 6197 7578 9553
0740 2477 3908 5230 6318 7668 9576
0896 2572 4148 5233 6377 7753 9584
0897 2870 4247 5368 6383 7923 9924
1000 2917 4339 5428 6512 7938
1017 2947 4472 5429 6604 8098
1089 2961 4582 5492 6615 8371
1486 3012 4656 5668 6716 8521
1566 3064 4770 5836 7054 8560

DAY - LION SERIES  Dr No:24
1st Prize Rs.50000/- 638999
2nd Prize Rs.7000/- 51878
3rd Prize Rs.3500/-
16313 27236 38196 49422 49826
51312 62536 73943 84767 95130
4th Prize Rs.200/-
2201 3044 4475 5739 6104 7047 8261
9129 9471 9971
5th Prize Rs.100/-
1564 2246 2988 4181 4579 4587 5879
8365 8641 9903
6th Prize Rs.50/-
0009 1375 2659 4310 6307 8370 9427
0176 1457 2788 4380 6386 8486 9657
0255 1587 2845 4466 6396 8603 9666
0293 1628 3037 4565 6486 8617 9688
0441 1782 3058 4661 6562 8698 9761
0657 1784 3063 4686 6889 8746 9778
0773 1904 3354 4831 6977 8933 9785
0836 2054 3361 5184 7089 8987 9836
1044 2202 3529 5549 7090 9024 9973
1086 2206 3818 5566 7436 9068 9978
1090 2341 3972 5580 7627 9227
1180 2478 4002 5736 7809 9235
1299 2488 4040 5776 7931 9276
1300 2546 4076 5795 8112 9331
1321 2590 4103 5865 8345 9381
```

# వచ్చేది పేదల ప్రభుత్వమే

≫ బాధి తులు పోలీసులు ద్వారా నిర్భంధాలకు గురి చేయడం దుర్మార్గం, మానవత్వం లేని చర్య అని, పేదల ఉసురు తగిలి ప్రభుత్వం దిగిపోవడం ఖాయం అని ఆయన అన్నారు. కొండగట్టు అభివృద్ధికి వంద కోట్లు కేటాయిస్తా మన్నా సిఎం ప్రమాద ఘటనలో పేదలు ప్రాణాలు పోతే ఇప్పటికి 20 మంది ఆసుపత్రుల్లోనే వైద్యం పొందుతున్న వారిని పట్టించుకునే సోయిలేదని, కుటుంబాలు రోడ్డు పాలైనా వారి గురించే పట్టించుకోని సిఎం, ఐదేళ్ళ కింద 5 కోట్లతో మెట్ల దారి, మాల విరమణ పనులు ఇంత వరకు కొలిక్కి రాలేదని, దుర్ఘటన జరిగిన అనంతరం చేసింది ఏందయ్యా అంటే ప్రమాద స్థలం వద్ద గోడకట్టి విడిచిపెట్టారని ఆయన విమర్శించారు. సిఎం జగిత్యాల పర్యటనలో బాధిత కుటుంబాల గురించి ప్రస్తావన చేయకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు చర్చ మొదలైందన్నారు. కనీసం ఇప్పటికైనా బాధితులకు అండగా ఉండి వారిని ఆదుకుంటామని కేసీఆర్ హామీ నిలబడితే బాధితులతో వచ్చి సిఎం ఫోటోకు పాలాభిషేకం చేస్తామని కూడా బండి సవాల్ చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ మునిగిపోయినా పట్టించుకోరు, మద్దుట్లలో లిఫ్ట్ ఇరిగేషన్ కి 40 లక్షలతో అయ్యేదానికి ఇప్పటికి చేయకుండా ఎక్కడ ఇతరులకు పేరు వస్తుందేమోనని, దానికి 40 కోట్లు ఇస్తామని కేసీఆర్ జూటా మాటలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయేది పేద ప్రజల ప్రభుత్వమని, కొండగట్టు బాధితులకు తాము అండగా ఉంటామని, ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆయన హామీ ఇచ్చారు. తమ పాదయాత్ర ముగిసిన అనంతరం మళ్ళీ కొండగట్టుకు వస్తానని కూడా ఆయన తెలిపారు.

పిలవకున్నా వెళ్ళి ప్రచారం చేసేది కేసీఆర్...: టిఆర్ఎస్ ను బిఆర్ఎస్‌గా మార్చుకున్న కేసీఆర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు బండి మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ను ఎవరు పట్టించుకోరని, ఏ రాష్ట్రం నుండి కూడా ఆహ్వానం లేకున్నా కేసీఆర్ మాత్రం వెళ్ళి ప్రచారం చేసుకుని ఇక్కడ గొప్పలు చెప్పుకోవడం అలవాటేనని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అంతా ప్రిపేడ్, పోస్ట్ పెయిడ్ లీడర్ షిప్ నడుస్తుందని, ప్రజాస్వామ్యం పత్రిక స్వేచ్ఛను నోరు నొక్కింది ఎవరో అందరికి తెలిసిందని బండి విమర్శించారు. మహిళలు ఏడిస్తే కళ్ళ నుండి నీరు రాదని వచ్చేది నిప్పులేనని ఎమ్మెల్సీ కవిత పేర్కొనడం కూడా హాస్యాస్పదంగా ఉందని కొండగట్టులో బస్సు బాధితుల నుండి నీళ్ళు వస్తున్నాయా నిప్పులు వస్తున్నాయా తెలుసుకోవాలన్నారు.

15న ముగింపు కార్యక్రమానికి తరలిరావాలి...: ఈనెల 15న తన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు కార్యక్రమం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఉంటుందని కార్యక్రమానికి బిజెపి అధ్యక్షులు జేపి నడ్డతో పాటు ఇతర ముఖ్య నేతలు వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా బండి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు శ్రావణ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఢిల్లీలోని బిఆర్ఎస్ కార్యాలయం

# ఢిల్లీలో బిఆర్ఎస్ తొలి అడుగు

≫ సర్దార్‌పటేల్ మార్గ్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యాలయాన్ని మంగళవారంనాడు ముఖ్యమంత్రి కెసిఆర్ సందర్శించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు,సంతోష్‌తో పాటు పార్టీ నేతలతో కలిసి జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు యాగం కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై వారికి కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. భారత్ రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయాన్ని కెసిఆర్ బుధవారం మధ్యాహ్నం 12 గంటల 37 నిమిషాల నుంచి 12 గంటల 47 నిమిషాల మధ్య ప్రారంభించనున్నారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించనున్న ఆయన... ఆ తర్వాత కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా... భావసారూప్య పార్టీల నేతలు,రైతు సంఘాల ప్రతినిధులు హాజరవుతారని మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపాఉ. భారత్ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ఏర్పాటు పనుల్లో తాను నిమగ్నం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్,ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్,కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి,రైతు సంఘాల నాయకుడు రాకేశ్ టికాయత్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ,రైతు సంఘాల నేతలు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభం సందర్భంగా తెలంగాణకు చెందిన రాష్ట్ర మంత్రులు ఢిల్లీకి పయనమయ్యారు. ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ బుధవారం ఢిల్లీలో చేసే రాజశ్యామల యాగం,కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు బయలుదేరారు. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సివిల్ సప్లయిస్ మంత్రి గంగుల కమలాకర్,క్రీడల మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,పార్టీ నాయకులు మంగళవారం ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు. ఢిల్లీకి వెళ్తున్న బిఆర్ఎస్ నేతలతో శంషాబాద్ విమానాశ్రయం సందడిగా మారింది. ఉద్యమ పార్టీ నుంచి అధికార పార్టీగా మారి,ఇప్పుడు జాతీయ పార్టీగా అవతరించనున్న సందర్భంగా నాయకులు విజయ సంకేతం చూపుతూ ఉత్సాహంగా ఢిల్లీకి బయలు దేరారు.

టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన కెసిఆర్ ఈనెల 17 వరకు అక్కడే ఉంటారని తెలిసింది. ఈ సందర్భంగా జాతీయ నేతలు,రైతు సంఘాల లీడర్లు,రిటైర్డ్ బ్యూరోక్రాట్లతో సమావేశమవుతారని సమాచారం. బిఆర్ఎస్‌ను జాతీయ స్థాయిలో తీసుకెళ్లాలని అనుకుంటున్న కెసిఆర్... అందుకు పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. జాతీయ పార్టీలకు పేరొందిన ఉత్తరాది బెల్ట్‌లో భారీ ప్రచారానికి సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో ముందుకెళ్తున్న నేపథ్యంలో ఉత్తరాదికి చెందిన రైతు సంఘాల నేతలకు పెద్దపీట వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా అగ్రి చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన రైతుల సంఘాల నేతలను పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినట్లు తెలిసింది. కాగా,ఉత్తరాది రాష్ట్రాల్లోనూ పార్టీ ఆఫీసులు ప్రారంభించే అవకాశం ఉంది.

**బిఆర్ఎస్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు,హోర్డింగ్‌లు తొలగింపు**

మరోవైపు బిఆర్ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు,హోర్డింగ్‌లను న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించారు. బిఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం వేళ ఢిల్లీలోని సర్దార్‌పటేల్ మార్గంలో పార్టీ శ్రేణులు జెండాలు,ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అయితే విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో భద్రత దృష్ట్యా ఎన్‌డిఎంసీ అధికారులు హోర్డింగ్‌లు తొలగించారు. ప్రముఖులు వెళ్లే ప్రాంతం అయినందున వీటిని తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

14-12-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె జ్యేష్ఠ
షష్ఠి రా.07-22; మఖ రా.01-56
వర్జ్యం మ.12-47 ల 02-32
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** స్థిరాస్తులు లభిస్తాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మిథునం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** రుణాలు చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వృధా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** శుభ వార్తలు వింటారు. దైవ చింతన అలవడుతుంది. గృహ యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. పెట్టుబడులు లభిస్తాయి.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# సిట్ నోటీసులు

≫ అవసరం అయితే తరువాత మరోసారి విచారిస్తామని తెలిపారు. ఇక బిఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్ వెల్లపల్లిలు హైకోర్టులను ఆశ్రయించి స్టే పొందారు. ఈ స్టే ఇంకా కొనసాగుతోంది. మరోవైపు ఈ కేసులో సోమవారంనాడు జగ్గు స్వామి సోదరుడు కేరళకు చెందిన మనీలాల్‌కు సిట్ అధికారులు తాఖీదులు జారీ చేశారు. ఫాం హౌస్ కుట్ర కేసులో విచారణకు రావాలని నోటీసులు పంపగా ఆయన వెంటనే మనీలాల్ తనకు ముందస్తు బెయిలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగే వీలుంది.

## అడ్మిషన్లు లేని డిగ్రీకాలేజీలు

≫ ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గత మూడేళ్లుగా కొన్ని కోర్సుల్లో 15 శాతం కూడా సీట్లు భర్తీ కావడం లేదు. అటువంటి కోర్సులపై రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో చర్చించి.. వాటిపై నిర్ణయం తీసుకోవాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. 15 శాతం అడ్మిషన్లు పొందిన కోర్సులను రద్దు చేయకుండా అటువంటి కోర్సులపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 1098 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 4.10 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రతి ఏడాది 2 లక్షల నుంచి 2.10 లక్షల వరకు సీట్లు మాత్రమే భర్తీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో పేరుకు లక్షల్లో సీట్లు ఉండటం వలన ఉపయోగం లేదని.. అలాగే ఉపాధి ఇచ్చే కోర్సులతోపాటు.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను కొనసాగించాలనే ఆలోచనలో ఉన్నత విద్యా మండలి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విషయాన్ని ఉన్నత విద్యా మండలికి స్పష్టం చేసినట్టు తెలిసింది. లక్షల్లో సీట్లు ఉండటం కాకుండా.. ఉపాధి లభించేలా కోర్సులను.. ఉపాధి అవసరాలను కల్పించే సిలబస్‌ను రూపొందించి వాటిని ఎంకరేజ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కొన్ని సంస్కరణలను తీసుకొచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# రూ.450 కోట్ల పెట్టుబడులు

≫ సంస్థలన్నీ కూడా భారత దేశంలో యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అత్యంత ఆసక్తిని చూపుతున్నాయన్నారు. భారత దేశంలో తయారీ రంగానికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ ఉన్న విస్తృతమైన దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కి అవసరమైన ఉత్పత్తులను తయారు చేసే వీలుందన్నారు.

# జాతీయ విద్యావిధానంతో పేదలు విద్యకు దూరం



- దేశ రక్షణకు లౌకిక శక్తులు, విద్యార్థులు ముందుకు రావాలి
- ప్రజాస్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి
- ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో

త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన జాతీయ విద్యావిధానం-2020తో పేదలు విద్యకు దూరం కానున్నారని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి తిరోగమన విధానాలను అడ్డుకోవల్సిన అవసరం ఉందని.. అందుకోసం ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తోందని విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 17వ జాతీయ మహాసభల సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాణిక్‌సర్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బహిరంగ సభకు ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను, ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, నాయకులు తాటికొండ రవి, ఎండి జావీద్, మాజీ నాయకులు జెకె శ్రీనివాస్, ఎం.దశరథ్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నుంచి ఈ నెల 16 వరకు ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. మహాసభల సంద ర్భంగా ఉదయం ఐమ్యాక్స్ థియేటర్ నుంచి విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో బహిరంగ సభను నిర్వహించారు. సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రతినిధుల సభను తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయ మూర్తి చంద్రు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని మాణిక్ సర్కార్ విమర్శించారు. కేంద్రం రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020 పేదలకు విద్యను దూరంచేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని మండి పడ్డారు.

విశ్వవిద్యాలయాల్లోకి ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రవేశించి విద్యార్థి సంఘాల నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం స్వార్థం, విభజన తత్వాన్ని పెంచి పోషిస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రను కేంద్రంలోని బిజెపి సర్కార్ వక్రీకరిస్తోందని ఆరోపించారు. జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం నిర్మించాలని.. అందులో ఎస్ఎఫ్ఐ ముందుండాలని మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా స్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నదని విమ ర్శించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయోద్యమం తరహాలో ఉద్యమించి ఆ విధానా లను తిప్పికొట్టాలన్నారు.

కులం, మతం పేరుతో దేశాన్ని విభజించే కుట్ర చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యారంగ సమస్యలపై పోరాటడమే కాకుండా నిరుపేదల హక్కుల కోసం నిల బడాలని మాణిక్‌సర్కార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో బిజెపి సర్కార్ ముందుకు పోతుందన్నారు. కార్పొరేట్ల వర్గప్రయోజనాల కోసం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదని ఆయన విమర్శిం చారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులకు తూట్లు పొడుస్తోందన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోందని మాణిక్ సర్కార్ మండిపడ్డారు. 2014లో అధికారంలోకి వచ్చే ముందు నరేంద్రమోడీ ప్రతి యేడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. మోడీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఉద్యోగాలను భర్తీ చేయడం లేదన్నారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వడం సరే.. కనీసం దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న లక్షలాది ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేద న్నారు. దేశంలో నిరుద్యోగం ఎంత దారుణంగా ఉందంటే 100 పోస్టులకు దరఖాస్తులు తీసుకుంటే 5 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. అంత దారుణమైన పరిస్థితుల్లో నేడు నిరుద్యోగులు ఉన్నారని మాణిక్ సర్కార్ ఆందోళన వ్యక్తం చేశారు.

# మోడీని చంపాలని పిలుపునిచ్చిన మాజీమంత్రి అరెస్ట్



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీని టార్గెట్ చేసి మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి రాజా పటేరియా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకొని తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఆయన రాజ్యాంగాన్ని కాపాడాలంటే ప్రధాని మోడీని చంపేందుకు సిద్ధంగా ఉండాలంటూ కాంగ్రెస్ నేత షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. పన్నా జిల్లా పోవైలో తాజాగా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ దేశ ప్రజలను మతం, కులం, భాషా ప్రాతిపదికన విడదీస్తున్నారని ఆయన ఆరోపించార. దళితులు, గిరిజనులు, మైనారిటీల జీవితాలు ప్రధాని మోడీ కారణంగా ప్రమాదంలో పడ్డాయని రాజా పటేరియా పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రధాని మోడీ కారణంగా దేశంలో సరిగ్గా అమలు జరగటం లేదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలి అంటే మోడీని చంపడం కోసం కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యలు దుమారంగా మారగా, ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ప్రధానిని చంపాలని బాహాటంగా కార్యకర్తలను రచ్చగొడుతున్న కాంగ్రెస్ నాయకుడిపై కేసు పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలని బిజెపి నాయకులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్పందించిన ఆ రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా రాజా పటేరియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఆయనపై ఐపిసి 451, 504, 505(1)(బి), 505(1)(సి), 506, 153-బి(1)(సి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారు జామున దామో జిల్లా హట్టాలోని ఆయన నివాసం నుంచి, ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## 3,744 పిజిసీట్లు ఇప్పటికీ ఖాళీయే

### పార్లమెంటులో కేంద్రమంత్రి మాండవీయ



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** వైద్యవిద్యారంగంలో పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యవిద్యసీట్లు మిగిలిపోయాయయని కేంద్ర ఆరోగ్యమంత్రి మన్సుక్ మాండవీయ రాజ్యసభలో తెలిపారు. 2021:22 సంవత్సరంలో మొత్తం 60,202 మెడికల్ సీట్లను అందుబాటులోకి తీసుకురాగా 3744 సీట్లు ఇప్పటికీ ఖాళీగానే ఉండిపోయాయయని చెప్పారు. అదేవిధంగా 92,065 అండర్‌గ్రాడ్యుయేట్ వైద్యసీట్లను అందుబాటులోకి తెస్తే 197 సీట్లు ఇప్పటికీ భర్తీకాలేదని మంత్రి వివరించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరాలప్రకారం మొత్తం 15,44,273 మంది నీట్‌యుపి పరీక్షలకు హాజరయ్యారని, 17,64,571 మంది 2022లో హాజ రయినట్లు తేలిందన్నారు. మొత్తం 1425 పిజిసీట్లను ఇప్పటికీ 2020:21లో ఖాళీగా వదిలేసు కున్నారని, 2019:2020 సంవత్స రంలో 4614 సీట్లు ఖాళీగా మిగిలి పోయాయయన్నారు. ఎంబిబిఎస్ కోర్సులో 273 సీట్లు, 2018-19 సంవత్సరంలో 274 సీట్లు ఖాళీగా ఉండిపోయాయయని మంత్రి వివరించారు.

## డాక్టర్ వైశాలి కేసులో ఐదుగురిని కస్టడీకి కోరిన ఆదిభట్ల పోలీసులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెంటల్ డాక్టర్ వైశాలి కిడ్నాప్,దాడి కేసు రోజుకో మలుపు తిరుగుతుంది.ఈ కేసులో రెండు రోజుల క్రితం 32 మందిని రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.కాగా మళ్లి విచారణ చేపట్టడానికి ఐదు మందిని కస్టిడికి ఇవ్వాలని మంగళవారం ఇబ్రహీంపట్నం కోర్టులో ఆధిబట్ల పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు.ఈ నెల 9న ఆదిభట్ల పోలీస్ స్టెషన్ పరిధిలోని మన్నెగూడ సిరిటౌన్‌షిప్‌లో నివవాసం ఉంటున్న ముచ్చర్ల దామోధర్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన ప్రదాన నిందితుడు నవీన్ రెడ్డి ఇంకా పరారీలోనే ఉన్నాడు.కాగా డెంటల్ డాక్టర్ వైశాలిని కిడ్నాప్ చేసేందుకు నవీన్ రెడ్డి వాడిన కారు (టీఎస్ 07 హెచ్ఎక్స్ 2111) శంషాబాద్ సమీపంలో పోలీసులకు లభ్యమయ్యింది.పరారీలో ఉన్న నవీన్ రెడ్డిని పట్టుకోవడాని రాచకోండ పోలీసులు ఐదు రోజులుగా బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలిస్తున్నారు.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No.782 of 2022**
Between
HDFC BANK LIMITED ...Applicant
AND
M/S. VAINQUEUR CORPORATE SERVICES AND OTHERS ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. M/s. Vainqueur Corporate Services, Rep. by its Partners, Pasupula Udaybhanu & Pasupula Varalaxmi, 4th Floor, 6-3-249/3, Abhinandan Towers, Road No. 1, Banjara Hills Main Road, Hyderabad-500034, Telangana State. (Principle Borrower)
2. Mr. Pasupula Udaybhanu, S/o Pasupula Balaswamy, Age: 44 Years .Occ: Business, H No: 3-14-124/CP/504, Chaitanya Plaza, L.B. Nagar, Mansoorabad, Hayathnagar, K.V. Rangareddy Dist-500068, Telangana State. (Partner)
**Also at:** Mr. Pasupula Udaybhanu, S/o Pasupula Balaswamy, Age: 44 Years .Occ: Business, H No: 10-4-7, Flat No: 201, Park View Apartments, Humayun Nagar, Hyderabad, 500028, Telangana State.
3. Mrs. Pasupula Varalaxmi, W/o Pasupula Balaswamy, Age: 63 Years,Occ: Business, H No: 8-159, Marlu, Mahabubnagar, 509001, Telangana State. (Partner) ....Defendants
Please take the summons in the above **O.A.No.782 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 44,93,229.89PS** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Daily,** newspaper and posted the matter to **19.01.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19.01.2023 at 10.30a.m** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **02th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD**
**O.A. No. 768 of 2022**
**BETWEEN:**
**ICICI BANK LIMITED** ...Applicant
AND
**MR. JAYPAL SUDHARSSEN** ...Defendants
**Mr. Jayapal Sudharseen,**
**1. Mr. Jayapal Sudharseen,**
S/o. Sudharssen Mohanrangam, Aged about 41 years, Occ: Business, R/o. 6-3-662/1, Flat No. 102, 2nd Floor, Hari Nivas Bhasker, Enclave Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad-82, Email ID: jayapal.s@gmail.com, Ph. No. 9840812072
**Also At:**
**Mr. Jayapal Sudharseen,**
S/o Sudharssen Mohanrangam, Aged about 41 years, Occ: Business, R/o. H. No: 1-11-25/11/1, Ground Floor, Motilal Nehru, Nagar, Begumpet, Hyderabad-16. Email ID: jayapal.s@gmail.com, Ph. No. 9840812072
**Also At:**
Mr. Jayapal Sudharseen, S/o. Sudharssen Mohanrangam, Aged about 41 years, Occ: Bussiness, R/o. H. No: 11/2, New No. 29, Anderson Street Ayanavara, Chennai-600023 Email ID: jayapal.s@gmail.com, Ph. No. 9840812072..
...Borrowers Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
Please take the summons in the above O.A. filed by the Applicant for Recovery of money of Rs. 20,00,731.00/-(Rupees Twenty Lakhs and Seven Hundred and Thirty One Only) as on 25.04.2022, against the Defendants No. 1 to 4. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu edition daily newspaper in "HYDERABAD" edition and posted the matter 16.01.2023.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:
(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(II) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(III) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(IV) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 16.01.2023 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 30th of November, 2022.
**(By order of the Court)**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Hyderabad.**

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్, నార్సింగి కార్యాలయము, రంగారెడ్డి జిల్లా
E1/MCN/ENGG/436/2022 ఆసక్తి వ్యక్తీకరణ (EOI) తేది: 13.12.2022
నార్సింగి మునిసిపాలిటీ వారు వ్యక్తిగత కన్సల్టెంట్లు/ఏజెన్సీలు/సంస్థల నుండి 1) 15×15 ఫీట్ల పైకప్పుతో వేదిక 2) 0.45×0.40×0.10 మీ॥లతో CC బ్లాకుల (ప్రీకాస్ట్ కెర్బింగ్ 3) కాస్ట్ ఐరన్ వెయిటింగ్ బెంచి కనీస పొడవు 1750 మిమీ., ఎత్తు: 760 మి.మీ. మరియు వెనుకవైపు ఎత్తు: 460 మి.మీ. మొ॥వానితో కూడిన మూడు సీట్లతో కూడినది, 4) పూర్తిగా హార్డ్ గ్రానైట్‌తో తయారు చేయబడిన శంకరుడి విగ్రహం, 5) పూర్తిగా సిమెంట్ కాంక్రీట్‌తో తయారు చేయబడిన కాటికాపరి విగ్రహం, 6) సైజు 0.66×0.34×0.025 మీ. కొలతలుగల 18 నెం.ల కాస్ట్ ఐరన్ బర్నింగ్ ప్లాట్‌ఫాంలు, 7) అగ్ని ఇటుకలతో 20×10×7 సెం.మీ.ల సెం.మీ(1:6) గల ఇటుకల నిర్మాణం, 8) కొరియన్/మెక్సికన్ కార్పెట్ గ్రాస్, 9) వివిధ రకాల పూలమొక్కలు తదితరాల ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించుచున్నారు. ఇట్టి తయారీలో అనుభవం కలిగి ఆసక్తిగల పార్టీలు 1) కవరింగ్ లెటరు 2) కంపెనీ ప్రొఫైల్, 3) పూర్తి చేసిన ఒక పని ధృవపత్రము/ఏదేని మునిసిపాలిటీ యందు ఇదే తరహా పనిని పూర్తి చేసిన వర్క్ ఆర్డరు ధృవపత్రాలని టెండరు ప్రతిపాదన కోసం జత చేసి సమర్పించవలెను. కన్సల్టెంట్లు/సంస్థలు వారి ధృవపత్రాలను సంబంధిత అనుభవంతో కూడిన వాటిని మరియు ఇతర అన్ని పత్రాలను రూ.1,000/- (ఒక వెయ్యి రూపాయలు మాత్రమే)ల EMDని DD రూపంలో మునిసిపల్ కమిషనర్, నార్సింగి మునిసిపాలిటీ వారి పేరిట తీసి 19.12.2022న సా.4.00 గం.లకు ముందుగా సమర్పించవలెను. అవి అదే రోజున సా.4.30 గం.లకు తెరువబడతాయి. రెఫరెన్సుల సవివర నిబంధనలు మరియు ఆర్థిక బిడ్ నమూనా ఆసక్తిగల పార్టీలకు అభ్యర్థన మీదట ఇవ్వబడతాయి. తదుపరి వివరములకు మునిసిపల్ కమిషనరు వారిని కార్యాలయ వేళలందు సంప్రదించవచ్చును.
DIPR.No.10071-PP/CL/Advt/1/2022-23, తేది: 13.12.2022 సం/- కమిషనరు, నార్సింగి మునిసిపాలిటీ

**కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR)**
అనుసంధాన్ భవన్, 2, రఫీ మార్గ్, న్యూఢిల్లీ-110001
ప్రకటన నం.06/2022
CSIR వారు CSIR- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయో రిసోర్స్ టెక్నాలజీ (CSIR-IHBT) పాలంపూరు యందు డైరెక్టరు పదవి కోసం పే మ్యాట్రిక్స్ స్థాయి 15 (రూ.1,82,200-2,24,100) ప్లస్ CSIR లో అమలులో గల అలవెన్సులతో దరఖాస్తులు/నామినేషన్లను ఆహ్వానించుచున్నారు. అర్హతా నియమావళి మరియు ఇతర నిబంధనలకు, దయచేసి సవివరమైన/పూర్తి ప్రకటన నెం. 06/2022ను CSIR వెబ్‌సైట్ www.csir.res.in ను చూడగలరు. దరఖాస్తులు/నామినేషన్లను పూర్తి బయోడేటాతో కూడి అన్ని ప్రచురణలు/పేటెంట్లు మొ॥వానిని ఇ.మెయిల్ ID drc@csir.res.in కు డైరెక్టరు, రిక్రూట్‌మెంట్ సెల్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) అనుసంధాన్ భవన్, 2, రఫీమార్గ్, న్యూఢిల్లీ-110001 వారికి పంపవలెను. దిగువ ఇవ్వబడిన నమూనా యందు సమగ్ర బయోడేటాను కూడా పంపవలెను.దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 31.12.2022.
CBC 36202/12/0013/2223

isfc
**ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: యూనిట్ నం. 8-2-269/2/52, ప్లాట్ నం.52 సాగర్ సొసైటీ, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034
**స్వాధీనతా ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (అనుబంధం IV) యొక్క విభాగం 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క విభాగం 13 (4) క్రింద.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3తో చదువబడే విభాగం 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ది ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (ఇటు పై ISFCగా రిఫరు చేయబడును) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇటుపై దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారులకు డిమాండు నోటీసు జారీచేసినారు. డిమాండు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారులకు ఇందుమూలంగా సూచించునది ఏమనగా సదరు నిబంధనల యొక్క నిబంధన 8(1)తో చదువబడే సదరు చట్టం యొక్క విభాగం 13(4) క్రింద అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇటుపై దిగువ పేర్కొన్న ఆస్తులను ISFC తరఫున దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/సహరుణ గ్రహీతలు/హామీదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా ఆటుపై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న విధంగా మొత్తం కొరకు ISFC యొక్క ఫస్ట్ ఛార్జికిలోబడి ఉండును.

| క్ర సం. | రుణగ్రహీత/సహరుణగ్రహీతల చిరునామా మరియు రుణం నం. | సెక్యూర్డ్ ఆస్తి వివరాలు (స్థిరాస్తి) | 1. స్వాధీనం చేసుకున్న తేదీ 2. డిమాండ్ నోటీస్ తేదీ 3. బాకీ మొత్తం రూపాయలలో |
|---|---|---|---|
| 1. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల పేరు వారి చిరునామాలతో సహా:- తాజుద్దీన్ ఎమ్‌డి, షహనాజ్ జబీన్, తాజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ- 1-1/915 సూర్యనగర్, పాత మునిసిపల్ ఆఫీస్ కాప్రా Ecil పోస్ట్ దగ్గర రంగారెడ్డి హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ 500062 మరియు ప్లాట్ నం.9 సాయి [illegible] 244137000012, 244138000003 మరియు 244137000001. [illegible] | ఆస్తుల యొక్క వివరణ ఐటమ్ నం 2 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం నాగారం గ్రామ పంచాయత్ Ii/O దమ్మాయిగూడ వద్ద వున్న (682 చ.గజాలు మొత్తంలో 189 చ.గజాలు పడమర వైపు 30 అడుగుల వెడల్పు రోడ్ కొరకు వదలగా) 492 సర్వే నం.లోని 493 చ.గజాలు లేదా 412.14 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం.26 దాని మొత్తం అంతా. దిగువ సరిహద్దులు: తూర్పు : 30 వెడల్పు రోడ్. పడమర : 30 వెడల్పు రోడ్. ఉత్తరం : 525 మరియు 526 సర్వే నం.లోని భూమి. దక్షిణం: ప్లాట్ నం.25. ఐటమ్ నం.3 : రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా గ్రామం సర్వే నం. 704లోని ప్లాట్ నం. 10 మరియు 11 ప్లాట్ ఏరియా 473 చ.గజాల ఆస్తి. టైప్ : ఓపెన్ ప్లాట్. సరిహద్దులు ఈ విధంగా : తూర్పు: పొరుగువారి ప్లాట్. పడమర : 15 వెడల్పు రోడ్. ఉత్తరం : ప్లాట్ నం.9. దక్షిణం : 20 వెడల్పు రోడ్. ఐటమ్ నం.4. రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా గ్రామం సర్వే నం. 704లోని ప్లాట్ నం.8. ప్లాట్ ఏరియా 230 చ.గజాలు ఆస్తి టైప్: ఓపెన్ ప్లాట్. సరిహద్దులు : తూర్పు: పొరుగువారి భూమి, పడమర : 20 వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాట్ [illegible] | 1. 08.12.2022 2. 09.05.2022 3. రూ. 4,94,03,766/- (రూపాయలు నాలుగు కోట్ల తొంభై నాలుగు లక్షల మూడు వేల ఏడువందల అరవై ఆరు మాత్రమే) 10.05.2022 తేదీ నుండి పూర్తిగా చెల్లింపు వరకు వర్తించే వడ్డీతో సహా 09.05.2022 నాటికి చెల్లించవలసిన మొత్తం బాకీ. |

ప్రదేశం: కీసర, తెలంగాణ
తేది: 14.12.2022
సం/- అధీకృత అధికారి
ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

GALGOTIAS UNIVERSITY
NAAC GRADE A+
INVITES APPLICATIONS FOR THE FOLLOWING ACADEMIC AND ADMINISTRATIVE POSITIONS FOR GALGOTIAS UNIVERSITY CENTRE FOR ONLINE LEARNING
ACADEMIC POSITIONS
PROFESSOR/ ASSOCIATE PROFESSOR/ ASSISTANT PROFESSOR
- Management
- Economics
- Computer Applications
- English
- Data Science
- Applied Psychology
- Mathematics
- Political Science
- Finance & Commerce
- Sociology

ADMINISTRATIVE POSITIONS
- Director
- Assistant Registrar
- Deputy Director
- Section Officer
- Assistant Director
- Computer Operator
- Programme Coordinator
- Technical Assistants - Audio-Video recording & editing
- Course Coordinator
- Technical Manager - Admission, Examination& Result
- Course Mentor
- Technical Associate - Admission, Examination & Result
- Technical Manager - LMS & Data Management
- Technical Associate - LMS & Data Management
- Content Writer
- Examiners
- Deputy Registrar

Scan the QR code for Eligibility conditions
Please email your resume to
recruitments.col@galgotiasuniversity.edu.in
mentioning the post applied for in the subject line.
GALGOTIAS UNIVERSITY
Plot No-2, Sector 17 A, Yamuna Expressway, Greater Noida
Gautam Budh Nagar, Uttar Pradesh, 203201
Website : www.galgotiasuniversity.edu.in
Phone No. : 0120-4806860

CSB Bank
**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**
The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 21st December, 2022 at 12:00 p.m . The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 11-12-2022 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | HYDERABAD | CHUNDOORI UJWALA | 4382866 | 1 | 892645.11 | 265.5 |
| 2 | HYDERABAD | JAGADESH | 4471976 | 1 | 326179.72 | 100.2 |
| 3 | HYDERABAD | KIRAN KUMAR | 4461078 | 1 | 761463.24 | 205.7 |
| 4 | HYDERABAD | KRISHNA | 329682 | 1 | 251989.76 | 69 |
| 5 | HYDERABAD | MAHESH | 4159000 | 1 | 59619.31 | 17.8 |
| 6 | HYDERABAD | MOHD ABDUL GAFOOR | 7325305 | 1 | 153777.19 | 46.7 |
| 7 | HYDERABAD | NAFEES | 3489746 | 2 | 2153224.34 | 593.1 |
| 8 | HYDERABAD | OMKARI VIJAY KUMAR | 4433023 | 1 | 240813.54 | 70 |
| 9 | HYDERABAD | RAM | 4192709 | 1 | 35089.12 | 10.6 |
| 10 | HYDERABAD | SHIVAIAH | 4487557 | 1 | 112138.12 | 33.9 |
| 11 | HYDERABAD | SREE KARTHIK | 4448091 | 1 | 112693.37 | 31 |
| 12 | HYDERABAD | TATTIKOTA | 328122 | 1 | 64733.96 | 20.7 |
| 13 | HYDERABAD | UJWALA | 4382866 | 3 | 1396228.34 | 400.3 |
| 14 | HYDERABAD | VARKOLU | 4447788 | 1 | 127718.01 | 35.3 |
| 15 | HYDERABAD | VINOD | 4502476 | 1 | 199341.87 | 57.9 |
| 16 | KUKATPALLY | BENDRAM | 3760989 | 1 | 137998.01 | 44.5 |
| 17 | KUKATPALLY | BONDADA | 124162 | 2 | 181115.51 | 62.3 |
| 18 | KUKATPALLY | CHAVA | 7501293 | 1 | 497517.8 | 154.5 |
| 19 | KUKATPALLY | DOODI | 4185076 | 1 | 198450.02 | 56.7 |
| 20 | KUKATPALLY | GANGAPATRUNI | 3912936 | 1 | 351152.62 | 102.5 |
| 21 | KUKATPALLY | JAMPANI | 7166128 | 1 | 108129.16 | 31 |
| 22 | KUKATPALLY | JIMIDI CHANDRA | 4141122 | 1 | 11505.18 | 3.8 |
| 23 | KUKATPALLY | KALPALA | 4383395 | 1 | 336036.05 | 108.1 |
| 24 | KUKATPALLY | KESARI | 4541752 | 1 | 158747.76 | 46 |
| 25 | KUKATPALLY | KORVI | 4013141 | 1 | 757413.43 | 223 |
| 26 | KUKATPALLY | KURELLI | 4323110 | 1 | 126702 | 39 |
| 27 | KUKATPALLY | NAGA MALLI | 7135318 | 1 | 86676.32 | 25 |
| 28 | KUKATPALLY | NARESH | 4491777 | 1 | 140345.18 | 39 |
| 29 | KUKATPALLY | NAVEEN KUMAR REDDY | 4508100 | 1 | 419764.78 | 120 |
| 30 | KUKATPALLY | PESALA | 7244223 | 2 | 160727.04 | 46 |
| 31 | KUKATPALLY | PONNURU RAMESH | 3898076 | 1 | 406340.03 | 114 |
| 32 | KUKATPALLY | RAJESH | 4127350 | 1 | 162378.82 | 47 |
| 33 | KUKATPALLY | V PHANI KUMAR | 4494543 | 1 | 626774.24 | 175 |
| 34 | KUKATPALLY | VARANASI | 4432711 | 1 | 288442.91 | 84 |
| 35 | PRAGATHI NAGAR - HYDERABAD | ANAND PRANAY KUMAR | 4417702 | 1 | 390260.89 | 114.7 |
| 36 | PRAGATHI NAGAR - HYDERABAD | BHAGAVATULA | 4423284 | 2 | 191157.5 | 57.42 |
| 37 | PRAGATHI NAGAR - HYDERABAD | BOMMALA | 4455604 | 1 | 607739.45 | 170.69 |
| 38 | PRAGATHI NAGAR - HYDERABAD | CHAMARTHI | 4449646 | 1 | 357364.21 | 100.1 |
| 39 | PRAGATHI NAGAR - HYDERABAD | DUTTA HIMA | 4477009 | 1 | 262665.36 | 74.2 |
| 40 | PRAGATHI NAGAR - HYDERABAD | HARI BABU | 4464527 | 1 | 634055 | 173.2 |
| 41 | PRAGATHI NAGAR - HYDERABAD | JANNAPU | 4427812 | 1 | 1041925.08 | 302.86 |
| 42 | PRAGATHI NAGAR - HYDERABAD | KALLAKURI PHANI | 4428237 | 1 | 434390.35 | 117.9 |
| 43 | PRAGATHI NAGAR - HYDERABAD | KIRAN KUMAR | 4443628 | 1 | 1547980.13 | 446.12 |
| 44 | PRAGATHI NAGAR - HYDERABAD | KUNAPAREDDY | 4419961 | 1 | 1074075.12 | 321.38 |
| 45 | PRAGATHI NAGAR - HYDERABAD | MADALA RAMA SAI | 4460030 | 2 | 1137937.45 | 318.13 |
| 46 | PRAGATHI NAGAR - HYDERABAD | MEDIDI SHALEM | 4471682 | 1 | 164360.27 | 48.12 |
| 47 | PRAGATHI NAGAR - HYDERABAD | MOHANA | 7517496 | 1 | 521383.88 | 146 |
| 48 | PRAGATHI NAGAR - HYDERABAD | NAGA LAKSHMI | 4468462 | 3 | 2216059.51 | 652.94 |
| 49 | PRAGATHI NAGAR - HYDERABAD | NAGENDRA BABU | 4238222 | 3 | 566202.58 | 161.2 |
| 50 | PRAGATHI NAGAR - HYDERABAD | PRAMILA RANI | 4462948 | 1 | 246871.36 | 68.7 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net
**Authorised Officer**
**CSB Bank**
Hyderabad | 14th December 2022

వార్త


మనిషి మృగంలా ప్రవర్తిస్తే
మృగం కంటే హీనుడవుతాడు.
-జాన్ లాసెటర్

-రవీంద్రనాథ్ ఠాగూర్

# మళ్లీ చైనా ఆక్రమణ కుట్రలు!

సరిహద్దుల్లో మరోసారి చైనా కాలు దువ్వుతోంది. తరచూ అందివచ్చిన అవకాశాలను మారణాయుధాలు అంటే తుపాకులు తరహా ఆయుధాలు కాకపోయినా సాంప్రదాయ బద్ధమైన ప్రాచీన ఆయుధాలు అంటే కత్తి,ముళ్ల కర్రలతో దాడులకు దిగుతోంది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దక్షిణచైనాలో భాగం అని బుకాయిస్తూ అవకాశం చిక్కినపుడల్లా ఆక్రమణలకు పాల్పడుతున్న చైనా సైనికులకు భారత్ బలగాలు గట్టిగానే బుద్ధిచెపుతున్నాయి. అయినా వంకరబుద్ధిని మార్చుకోని చైనా సైన్యం మరోసారి భారత భూభాగంలోకి చొరబడింది. సుమారు 300కిపైగా చైనా సైనికులు ఈఘర్షణల్లో పాల్గొన్నారు.అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్‌జిల్లాలో ఆర్మీసెక్టార్ పరిధిలోనికి చొచ్చుకు వచ్చారని భారత సైన్యం ధీటుగా ప్రతిఘటించిందని, ఏ ఒక్కరూ భారత్ తరపున చనిపోలేదని రక్షణమంత్రి స్వయంగా పార్లమెంటు ఉభయసభల్లో ప్రకటించారు. భారత సైనికులకంటే రెట్టింపుసంఖ్యలో చైనా సైనికులు గాయపడినా ఆ సమాచారాన్ని ఎక్కడా వెల్లడించేందుకు చైనా సాహసించడంలేదు. ఇప్పటికే భూటాన్‌సరిహద్దుల్లో ఉన్న ట్రైజంక్షన్‌వద్ద 73రోజులపాటు ప్రతిష్టంభన ఒక పర్యాయం,తూర్పులడక్‌లోని గాల్వాన్ లోయవద్ద జరిగిన సైనికులు ఎదురెదురు బాహాబాహీ జరిగిన సంఘటనలు మరిచిపోకముందే చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దీనికితోడు అరుణాచల్‌ప్రదేశ్ వెంబడి చైనాకు ఎక్కువ సరిహద్దు కలిగిఉంది. సుమారు 1400 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ వెంట తరచూ ఇలాంటి చొరబాట్లకు చైనా పాల్పడుతోంది. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సే వద్దనే ఈ ఘర్షణలు జరిగాయి. ఈప్రాంతంలోనే ఇలాంటి సంఘటనలు గతంలో జరిగినా అక్కడి స్థానికుల సమాచారంతో సరిహద్దు భద్రతా దళాలు ఎప్పటికప్పుడు నిఘావేసి మరీ వాటిని తిప్పికొడుతున్నాయి. ఓవక్క దౌత్యపరమైన చర్చలతోనే పరిష్కారం అంటూ పైపైకి కపటప్రకటనలు జారీచేస్తున్న చైనా ఆచరణలో మాత్రం ఈ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దీనికితోడు జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తర్వాతనే ఈసరిహద్దు వెంబడి భారీగా సైన్యం మోహరించింది. వైమానిక స్థావరాలు, మిలిటరీ స్థావరాలను పెంచింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో వాస్తవానికి రెండుదశాబ్దాలుగా ఇరుదేశాల సైన్యం పెట్రోలింగ్ నిర్వహిస్తుంది. తవాంగ్‌సెక్టార్‌లో భారత్, చైనా సైన్యాలు ఎదురుపడటం ఇదేమీ కొత్తకాకపోయినా గతంలో జరిగిన ఘర్షణలు చిన్నవే. గల్వాన్‌లోయ ఘర్షణలో ఎప్పుడైతే 20 మంది సైనికులు వీరమరణం పొందారో అప్పటినుంచి భారత్ ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించింది. సరిహద్దుల్లో రోడ్లు నిర్మించి స్థావరాలను మౌలికవసరులను పెంచింది. అదే ఇపుడు చైనాకు కంటగింపుగా మారుతోంది. కొత్తగా ఈనెల 9వ తేదీ జరిగిన ఈ తవాంగ్‌ఘర్షణతో చైనా అప్రకటిత యుద్ధానికి కాలుదువ్వుతోందని, ముందు భారత సైన్యాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నట్లు స్పష్టంఅవుతోంది.గత ఏడాది ఆగస్టులో కూడా తూర్పులడక్‌లోని రించెన్‌లా ప్రాంతం వద్ద ఇరుదేశాల బలగాలు మరోసారి ఘర్షణకు దిగాయి. ఆ తర్వాత తొమ్మిదోతేదీ మళ్లీ మరోసారిచైనా సైనికులు కత్తులు, ముళ్లకర్రలతో దాడులకు దిగుతున్నారు. వాస్తవానికి 1972 వరకూ అరుణాచల్‌ప్రదేశ్‌ను ఈశాన్య ప్రాంతియర్ ఏజెన్సీగా పిలిచేవారు. ఈశాన్యంలోనే అతిపెద్ద రాష్ట్రంగా అరుణాచల్‌ప్రదేశ్‌ను పేర్కొంటారు. టిబెట్, భూటాన్, మైన్మార్‌లతో సరిహద్దులు ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌కు సరిహద్దు సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాయవ్య అరుణాచల్‌ప్రాంతంపై కన్నేసిన చైనా ఈసారి తవాంగ్‌నుంచి చొరబాట్లకు దిగుతోంది. భారత్‌లోకి చొరబడేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదిగా గుర్తించిన చైనా పదేపదే చొరబాట్లకు ప్రయత్నించినా భారత్ సైన్యం ధీటుగా ఎదుర్కొంటూ వస్తోంది. టిబెట్, బ్రహ్మపుత్రలోయ మధ్య ఉన్న కారిడార్‌లో తవాంగ్ భౌగోళికంగా కీలకమైన ప్రదేశం. ఈశాన్యభారత్‌లో భారత్ సుమారు 1.60లక్షలకోట్లతో అభివృద్ధిపనులు చేపట్టింది. అందులో కేవలం అరుణాచల్‌ప్రదేశ్‌లోనే 50 వేల కోట్లను ఖర్చుచేస్తున్నట్లు గుర్తించిన చైనాకు ఇది ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. ఇప్పటికీ టిబెట్, భూటాన్‌ప్రాంతాలు తమ దక్షిణచైనాలోని భాగమని అరుణాచల్‌ప్రదేశ్‌ను ఎంతమాత్రం భారత్ ప్రాంతమని అంగీకరించబోమని చెపుతున్న చైనా వాదనకు ప్రధాన కారణం ఖచ్చితమైన సరిహద్దులు తేలకపోవడమే. ఇదే సాకుగా తీసుకుని చైనా ఎప్పటికప్పుడు తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ చొరబాట్లు, రెచ్చగొట్టేచర్యలకు పాల్పడుతోంది. ఈనెలలో జరిగిన తవాంగ్ ఘర్షణ కూడా ఈకోవలోనికి చెందినదే. సరిహద్దులోకి యుద్ధవిమానాలు, ప్రత్యేక ఆధునిక డ్రోన్లను పంపించి కొంతమేర భారత్ వణికించేందుకు ప్రయత్నించినా సరిహద్దు పూర్తిమొత్తం అప్రమత్తం కాకపోతే చైనా తరచూ ఇలాంటి కుట్రలు చేస్తుంది. దౌత్యపరమైన విధానాలతోపాటు అంతర్జాతీయ వేదికలపై భారత్ స్వరం మరింతపెంచాల్సిన అవసరం ఎంతో ఉంది. ఘర్షణ సంఘటన వెంటనే ఆప్రాంతంలో చక్కర్లు కొట్టిన యుద్ధవిమానం సరిహద్దుల్లో చైనా లెక్కకుమించిన స్థావరాలు, సిబ్బందిని మోహరించిందని కూడా గుర్తించి నివేదికను పంపించింది. ఈఘటనతో ఇపుడు ఈశాన్య ప్రాంతంలో భారత్ మరింతగా అప్రమత్తం కావాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికీఎప్పటికీ భారత్‌ను పూర్తిగా తన అదుపులోనే ఉంచుకోవాలన్న కుయుక్తులతో వ్యవహరిస్తున్న చైనాకు సమయాను సందర్భంగా గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్తులో మన సరిహద్దులకు భద్రత ముప్పు మరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం,
చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు
కానీ మనిషిగా భూమి మీద బతకడం
నేర్చుకోలేదు.




బెర్ట్రాండ్ రస్సెల్

గతాన్ని సమీక్షించుకొనని వాడు,
వర్తమానాన్ని ఆలోచించని వాడు,
భవిష్యత్తుపై ఆశ లేనివాడు
మనిషిగా మనలేడు.



పింట్రో

# ప్రజావాక్కు



## నిర్బంధాలు ఎందుకు?

చంద్రబాబు పని అయిపోయింది. ఆయనను ప్రజలు నమ్మరని మంత్రులు,రాజకీయ సలహాదారు సజ్జల, అధికార పార్టీ ఎమ్మెల్యేలునిత్యంవ్యర్థప్రేలాపనలు చేస్తున్నారు.నిజానికి చంద్రబాబు సభలకు వస్తున్న ఆదరణ చూసి ఆందోళనతోనే ఇలా మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.చంద్రబాబు పని అయిపోతే ఆయన సభలకు వెళ్లవద్దని డ్వాక్రా మహిళలను, సంక్షేమ పథకాలు పొందుతున్న వారిని ఎందుకు కట్టడి చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి సభలే వెలవెలపోతున్నాయి. బలవంతంగా ప్రజలను తరలించినా వారు సభా కార్యక్రమం మధ్యలో వెనుదిరుగుతున్నారు. ఇదే నిజం! మరి ఎవరి పని అయిపోయినట్లు ప్రజలు నిర్ధారించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఆరోపణలపై స్పందించరే?

టిటిడి గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు తిరుమలలో అవినీతి మాత్రమే మిగిలిందని దేవస్థానం పాలకమండలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. అయినా అటు దేవస్థానం పాలకులు కానీ ప్రభుత్వంకానీ ఇంతవరకు ఆ ఆరోపణలను ఖండించ లేదు. నిజానికి దేవస్థానం పాలన వ్యవహారశైలిపై నిత్యం పత్రికల్లో పలు విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. అర్చకులే అవినీతి జరుగుతుందని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నా ప్రభుత్వంమౌనం వహించడంతో ప్రజల్లోకితప్పుడు సంకేతాలు వెళతాయి.గతంలో పింక్‌డైమండ్‌పై అసత్యఆరోపణలతో ప్రభుత్వ ప్రతిష్టకు భంగంవాటిల్లిన వైనంప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని రమణ దీక్షితులు ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలి.ఆరోపణలు నిజం కాకుంటే వారిపై చర్యలు తీసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

తెలంగాణలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లో సౌరవిద్యుత్ సౌకర్యంకల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలో వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది. పాఠశాలల నిర్వహణకు విడుదలవుతున్న నిధుల్లో అధికభాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే సరిపోతున్నాయి.ఈవిధానంలో పాఠశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందనుంది. విద్యుత్ కోతల భయం ఉండదు. నెట్ మీటరింగ్ విధానం ద్వారా మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌ద్వారా విక్రయించుకునే అవకాశం కూడాఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## గవర్నర్ నియంత్రించాలి!

రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిత్యం మీడియా ముందుకు వచ్చి తన పరిధి దాటి మరీ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూరాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తిగా పాలనలో జోక్యం చేసుకుంటున్నారు. మరోవైపు రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర పాలనఅస్తవ్యస్తంగా సాగుతున్నాపట్టించుకోవడం లేదు. న్యాయస్థానం తీర్పులను, ఆదేశాలను గౌరవించడంలేదు.అమలు చేయడం లేదు. పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులు కోర్టు ధిక్కరణకుపాల్పడి న్యాయస్థానం ముందు తలలు వంచుతున్న దుస్థితి నెలకొంది. తప్పుడు సలహాలిస్తున్న సలహాదారులు మాత్రం బాధ్యత తీసుకోరు? ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు! రాజ్యాంగ విలువలు కాపాడలేని గవర్నర్ తన విధి నిర్వహణపై ఓసారి సమీక్షించుకోవాలి!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గ్రూప్ 1 ఫలితాలెప్పుడు?

గ్రూప్1పరీక్ష నిర్వహించి దాదాపు రెండు నెలలు పూర్తవుతున్నా మెయిన్స్ లిస్ట్ ఇంకా ప్రకటించకపోవడం టిఎస్ పిఎస్సీ నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. తాజాగా గ్రూప్ 4,జేయల్ నోటిఫికేషన్లు కూడా రావడం వల్ల నిరుద్యోగులు ఏ గ్రూపుకి ప్రిపేర్ కావాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. గత పదేళ్లుగా వివిధ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు ఒకపక్క వరుస నోటిఫికేషన్లు రావడం,మరోపక్క కోర్టు కేసులతో ఫలితాలు ఆగడం తీవ్ర గందర గోళానికి గురి చేస్తున్నాయి. గ్రూప్1 ఫలితాలపై దాదాపు 20 కేసులు హైకోర్టులో పెండింగులో ఉండగా, వాటికి కౌంటర్ దాఖలు చేయాల్సిన టిఎస్‌పియస్సీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది. మరోపక్క రాష్ట్ర సర్కారు సైతం కొత్తగా ఎస్టీ రిజర్వేషన్లను సైతం ప్రకటించి గ్రూపు 1ఫలితాల ప్రకటనకు మోకాలడ్డుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇప్పటికైనాటిఎస్‌పియస్సీ గోవా యూపీఎస్సీ తీర్మానాన్ని స్ఫూర్తిగా తీసుకుని గ్రూప్1 మెరిట్ లిస్ట్‌ని వెంటనే ప్రకటించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## వికలాంగులకు కోఆర్డినేటర్లు అవసరం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామంలోని ప్రతి వికలాంగుల సంక్షేమం, విద్య,వైద్యం, ఆశ్రయం,ఆర్థిక,సామాజిక అంశాలను పరిశీలించడానికి గ్రామ ప్రతిమండల,జిల్లాస్థాయిలో వికలాంగుల కో ఆర్డినేటర్‌లను ప్రభుత్వం నియమించాలి. వికలాంగుల పొదుపు సంఘాలఏర్పాటు,2016వికలాంగుల చట్టంపై చైతన్య సదస్సులు నిర్వహించడం, అందరి మధ్య సహాయకారిగా వికలాంగులకో ఆర్డినేటర్‌లను ప్రభుత్వం నియమించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంధనరంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

**ఈ ప్రపంచాన్ని నడిపించేది ధనంకాదు ఇంధనం.ఇంధనం లేనిదే ప్రపంచం లేదు.ఏదేశమైతే అధిక ఇంధన సామర్థ్యం కలిగిఉంటుందో ఆ దేశం అభివృద్ధిలో అగ్రగామిదేశంగా ముందుకు దూసుకుపోగలదు.ఇంధనకొరతను ఎదుర్కొనే దేశాలు అభివృద్ధిని సాధించలేవు.ఇంధన సామర్థ్యంగల దేశాలు ఇతర రంగాల్లో వెనుకబడి ఉన్నప్పటికీ తమకున్న ఇంధన సంపదతో సంపద సృష్టించుకుంటున్నాయి. చమురు ద్వారా లభించిన సంపదతో ప్రజల అవసరాలు తీర్చడం, ఇతర రంగాలపై దృష్టిసారించి అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. భారతదేశంలో చమురు నిక్షేపాలున్నప్పటికీ అవి పెరిగిన జనాభా అవసరాలను తీర్చలేవు.కాబట్టి ఇతరదేశాలనుండి చమురు దిగుమతి చేసుకోవడం వలన అంతిమంగా ప్రజలపై భారంపడుతున్నది. ఇంధనరంగంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న తపనఉండడం సహజం. కాని సహజ ఇంధన వనరులు మనం సృష్టించుకోలేం.సహజ ఇంధనవనరుల వాడకాన్ని తగ్గించుకోవాలి. సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధనవనరుల వినియోగంపై దృష్టి సారించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రకృతి మనకు ఎంతో అమూల్యమైన సంపదను వరంగా ప్రసాదించింది. అందులో భూగర్భ సంపద కూడాఒక ప్రధానమైన సహజ సంపద. భూగర్భంలో అనేక విలువైన సహజ నిక్షేపాలున్నాయి. ఈ సహజ సంపదను వెలికితీసి ప్రజల అవసరాలకు పొదుపుగా వినియోగించడంలోనే మానవ విజ్ఞత ప్రస్ఫుటమవుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన సహజ ఇంధన వనరులను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్య అవసరాలదృష్ట్యా ఇంధన వనరుల సక్రమ నిర్వహణ ఎంతో అవసరం. భారతదేశ ఇంధన సామర్థ్యాన్ని, వినియోగాన్ని, ఇంధన రంగంలో సాధించిన విజయాలను, భవిష్యత్తులో ఎదురయ్యే ఇంధన సమస్యలను ఎలా అధిగమించాలో వివరించడానికి బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బి.ఇ.ఇ) ప్రతీ యేటా డిసెంబర్ 14వ తేదీన జాతీయ ఇంధన వనరుల పరిరక్షణ దినోత్సవం జరుపుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఇంధన వినియోగదారులు కూడా ఇంధన వనరులను పొదుపుగా వాడుకుని, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై దృష్టి సారించడానికి ప్రయత్నించాలి. ఈ ప్రపంచాన్ని నడిపించేది ధనంకాదు ఇంధనం.ఇంధనం లేనిదే ప్రపంచం లేదు. ఏ దేశమైతే అధిక ఇంధన సామర్థ్యం కలిగిఉంటుందో ఆ దేశం అభివృద్ధిలో అగ్రగామి దేశంగా ముందుకు దూసుకుపోగలదు. ఇంధన కొరతను ఎదుర్కొనే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. ఇంధన సామర్థ్యం గల దేశాలు ఇతర రంగాల్లో వెనుకబడి ఉన్నప్పటికీ తమకున్న ఇంధన సంపదతో సంపద సృష్టించుకుంటున్నాయి. చమురు ద్వారా లభించిన సంపదతో ప్రజల అవసరాలు తీర్చడం, ఇతర రంగాలపై దృష్టి సారించి అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. భారతదేశంలో చమురు నిక్షేపాలున్నప్పటికీ అవి పెరిగిన జనాభా అవసరాలను తీర్చలేవు. కాబట్టి ఇతర దేశాల నుండి చమురు దిగుమతి చేసుకోవడం వలన అంతిమంగా ప్రజలపై భారం పడుతున్నది. ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలన్న తపన ఉండడం సహజం. కాని సహజ ఇంధన వనరులు మనం సృష్టించుకోలేం.సహజ ఇంధనవనరుల వాడకాన్ని తగ్గించుకోవాలి. సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై దృష్టి సారించాలి. మండించడం వలన శక్తిని విడుదల చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. శక్తి విడుదల ఆయా పదార్థాల స్వభావంపై ఆధారపడి ఉంటుంది.పునరుత్పాదకేతర శక్తి వనరులను ఒకసారి వినియోగించిన తర్వాత పునర్వినియోగానికి పనికిరావు. వీటిని సహజ ఇంధన వనరులు అంటారు. శిలాజ ఇంధనాలు ఈ కోవలోకి వస్తాయి.ఇవి భూగర్భంనుంచి లభిస్తాయి. బొగ్గు, ఆయిల్ నిక్షేపాలు భూగర్భం నుండి లభిస్తాయి. పెట్రోలు, డీజిల్, సహజ వాయువు,బొగ్గు తదితర సహజ ఇంధన వనరులను భూగర్భంనుండి వెలికితీసి వాటిని ఇంధనంగా వినియోగంలోకి తీసుకురావడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది.వంద సంవత్సరాలక్రితం ప్రపంచ జనాభా సుమారు 200కోట్లు కాగా భారతదేశ జనాభా సుమారు 25కోట్లు. ప్రస్తుత ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరువలో ఉంది. భారత జనాభా కూడా క్రమేపీ పెరుగుతూ 140 కోట్లకు చేరింది. జనాభా పెరిగినంత మాత్రాన భూగర్భ ఇంధన వనరులు పెరగవు.పెరిగినా జనాభా అవసరాలను తీర్చడానికి ఇప్పటికే సహజ ఇంధన వనరులను విరివిగా ఉపయోగించడం జరిగింది. పారిశ్రామీకరణ, సాంకేతిక విప్లవంవలన అనేక రంగాలు ముందుకు దూసుకుపోతున్నాయి. రవాణా సౌకర్యాలు ఆధునిక రూపం సంతరించుకున్నాయి. రోడ్డు, రైల్వే, వాయు ప్రయాణాలు పెరిగాయి. వ్యవసాయం, పరిశ్రమలు,సర్వీసురంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రవాణా వ్యవస్థ ఊపందుకుంది. వాహనాల సంఖ్య పెరిగింది.ఇంధన వనరుల వాడకం విపరీతంగా పెరిగింది. సహజ




ఇంధన వనరులు తరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఇంధన అవసరం లేని రంగమంటూ ఏదీ ఉండదు. అధికంగా వినియోగంలో ఉండి,వేగంగా హరించుకుపోయేవి సంప్రదాయశక్తివనరులు.బొగ్గు, సహజ వాయువు, చమురు, జలవిద్యుత్ వంటివి సమీప భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.అణువిద్యుత్ ప్రజల అవసరాలను తీర్చగలిగినా, అణురియాక్టర్ల వలన జరగబోయే ప్రమాదాలు ఎంత భయంకరంగా ఉంటాయో గతాన్ని విశ్లేషిస్తే అవగతమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన అవసరాలు పెరిగాయి. ప్రస్తుతం లభ్యమయ్యే శిలాజ ఇంధనాలు తరిగిపోతున్నాయి. కాబట్టి అంతా సౌరశక్తి వైపు మారాలి. సౌరశక్తి మూడవ అతిపెద్ద పునరుత్పాదకశక్తివనరు. ప్రపంచంలో ప్రతీఒక్కరు ఒక సంవత్సరంలో ఉపయోగించే ఇంధన శక్తిని కేవలం ఒక గంట వ్యవధిలో సూర్యరశ్మి నుండి పొందవచ్చు. పైగా సూర్యరశ్మి ఉచితంగా సమకూరుతుంది. పవనశక్తి వలన వేలాది మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. భూగర్భంలో ఏర్పడిన ఇంధనాలు తరిగిపోతున్నాయి. భూగర్భ ఇంధనాల వలన కర్బన ఉద్గారాలు వెలువడి వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, పర్యావరణం దెబ్బతినడం వంటి సమస్యలవలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పైగా ప్రస్తుతం లభిస్తున్న ఇంధన వనరులు భవిష్య అవసరాలకు సరిపోవు. తరిగిపోతున్న సహజ ఇంధనవనరుల వినియోగాన్ని కనీస స్థాయికి తగ్గించాలి. భవిష్య అవసరాల నేపథ్యంలో మనదేశం కూడా సాంప్రదాయేతర ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై మరింతగా దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడింది. ఇంధన దుబారా తగ్గించడానికి కేంద్రం 2002వ సంవత్సరం నుండి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.ఇంధన కొరతను అధిగమించడానికి ఇంధనాన్నిపొదుపుగా వాడాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం గల, తక్కువ కాలుష్య ప్రభావం ఇంధనాలను వినియోగించాలి. పెట్రోల్, డీజిల్ బదులుగా సౌరశక్తిని వినియోగించడం వలన సాంప్రదాయ ఇంధన వనరులను పరిరక్షించవచ్చు. ఇంధన పొదుపును పాటించాలి. మనదేశంలో నేటికీ బొగ్గువలనే అధికశాతం ఇంధనఅవసరాలు తీరుతున్నాయి.చమురు కోసం ఇతర దేశాల మీద ఆధారపడవలసిన అవసరం ఏర్పడింది. ఇతర దేశాల మీద చమురు దిగుమతుల కోసం ఆధారపడడం వలన ఆర్థికస్వావలంబన సాధ్యంకాదు.హాంకాంగ్,నార్వే, డెన్మార్క్, ఫిన్లాండ్, నెదర్లాండ్, గ్రీసు, స్వీడన్ లాంటి దేశాల్లో పెట్రోలు ధరలు అధికంగా ఉన్నాయి. మనదేశంలో కూడా గ్యాస్, పెట్రోల్, ధరలు పట్టపగలే చుక్కలను చూపిస్తున్నాయి. క్రూడాయిల్ కోసం మనదేశం ఇతర దేశాలపై ఆధారపడడం వలన, దేశంలో ఇంధన అవసరాలు పెరగడంవంటి పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. చైనా తర్వాత క్రూడాయిల్ దిగుమతిలో ఇండియాదే అగ్రస్థానం. భారతదేశం 85 శాతంపైగా ఇంధన అవసరాలకు ఇతర దేశాలపై ఆధారపడి ఉంది. ఇరాక్, సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ల నుండి భారతదేశం ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నది.రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన భారతదేశం వ్యూహాత్మక వైఖరి అవలంబించడం వలన తక్కువ ధరకు చమురు దిగుమతి చేసుకుంటున్నది. ఇది ఇతర దేశాలకు కంటగింపుగా మారింది.ప్రస్తుతం మనం వినియోగిస్తున్న చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అగ్రదేశాలు ఇతర దేశాలు బలహీనతలను ఆసరాగా తీసుకుని,ఆయా దేశాల చమురు నిక్షేపాలపై కన్నేశాయి. ఆయా దేశాల ఆర్థిక అవసరాలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆర్థికసహాయం పేరుతో వాటిని గుప్పెట్లో పెట్టుకుంటున్నాయి. వర్ధమాన దేశాలు, పేద దేశాలు చమురును అధిక ధరలకు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.రష్యా,ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో పలు ప్రపంచ దేశాలు ముఖ్యంగా యూరోపియన్ దేశాలు తీవ్రమైన చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి.జర్మనీ కూడా రెన్యూవబుల్ ఎనర్జీ సామర్థ్యం పెంపు కోసం ప్రయత్నిస్తున్నది.ఇకనైనా భారత దేశంతోసహాప్రపంచమంతా శిలాజ ఇంధనాలవాడకాన్ని తగ్గించి కాలుష్య రహితమైన ఇంధనాల వైపుదృష్టి సారించాలి. ఉచితంగా లభించే కాలుష్యరహితమైన సౌరశక్తి మాత్రమే భవిష్య అవసరాలను తీర్చగలదు. చైనా 340గిగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలో అత్యధిక సౌరశక్తి ఉత్పాదక దేశంగా అవతరించింది. చైనా సోలార్ పరికరాల మీద అధిక మొత్తం ఖర్చుచేస్తున్నది. 2025నాటికి చైనాలో 33శాతం విద్యుత్‌ను పునరుత్పాదక శక్తివనరుల నుండే వినియోగించాలనే ఆలోచన చేస్తున్నది. భారతీయ సౌరశక్తి వినియోగం 57గిగావాట్లు. భూగర్భ ఇంధన సంపద అడుగంటుతున్న నేపథ్యంలో భారత దేశం ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాలి. ●

# పేద విద్యార్థుల విద్యకు పెద్దపీట

వి.వి.రమణ

ఒక దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో విద్యావిధానంలో అమలుపరిచే నవీకరణ విధి విధానాలు ఎంతో ముఖ్యమైనవి. వాటిని ఎంతో పటిష్టంగా అమలు పరచాలి. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే ఆ దేశంలోని విద్యావిధానాన్ని నాశనం చేస్తేచాలు. తరువాత ఆ దేశం అభివృద్ధి చెందాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఎవరూ చెప్పలేరు. రాబోయే రోజులలో రాష్ట్రం గొప్ప అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో ఎన్నోరకాల సంస్కరణలు చేసింది. ఈ సంస్కరణలోని విధి విధానాలను ఎంతో పటిష్టంగా అమలుపరుస్తున్నది. నాడునేడు తొలి దశ కింద 15715 స్కూళ్లలో సదుపాయాలను కల్పించగా గతేడాది ఆగస్టు 16న సిఎం జగన్ వీటిని జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం రెండో విడత నాడు-నేడు పనులు జరుగుతున్నాయి. రెండవ భాగంలో స్కూళ్లతో పాటుగా కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, డైట్‌తోపాటు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు కూడా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి తొలివిడతతో కలుపుకొని 61,661 విద్యాసంస్థలు అభివృద్ధివైపు పయనిస్తుంది. అంతేకాకుండా ప్రాథమిక తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులను పాఠశాలకు రప్పించి వారికి మంచిక్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. మరో విషయాన్ని గమనించినట్లయితే ఉన్నత విద్య చదవాలన్న ఆసక్తి కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. ఈ పథకాలు పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు అన్ని కోర్సులకు చెల్లించే ఫీజును తిరిగి విద్యార్థులకే చెల్లించాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. అంతేకాకుండా మొన్నటివరకు చాలా పాఠశాలల్లో



ఒక్కొక్క ఉపాధ్యాయుడు 18 రకాలు లేదా పదిరకాల సబ్జెక్టులను బోధించే పరిస్థితి ఉండేది. దీనివలన ఆ ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో ఏ సబ్జెక్టుపై కూడా పట్టు ఉండని పరిస్థితి ఉన్నది. అందువలన విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందివ్వలేని సమస్యలు ఎదురయ్యాయి. అలాంటి పరిస్థితి రూపుమాపడానికి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చింది. దీంతో ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న హైస్కూల్లో విలీనం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో చేస్తున్న అనేక రకాల సంస్కరణలో మరొకటి ఇంటర్ విద్యను పాఠశాల విద్యను కలిపి ప్లస్2 చేయడం. ఇది కూడా ఈ విద్యాసంవత్సరం నుండి అమలులోకి వచ్చింది. వచ్చే విద్యాసంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. దీని వలన మూడవ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు విద్య ఒకే చోట దొరుకుతుంది. విద్యావిధానంలో మరోసంస్కరణను పరిశీలించినట్లయితే పేద విద్యార్థులకు విద్యను అందించే క్రమంలో ప్రభుత్వం విద్యాకానుకలో భాగంగా ఈ ఏడాది 4.70 లక్షల మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు, దాదాపు 50వేల మంది టీచర్స్‌కు 665కోట్లతో 5.18 లక్షల ట్యాబ్‌లను ప్రభుత్వం పేద విద్యార్థులకు అందించనున్నది. ప్రస్తుతం చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులు 2025నాటికి పదవ తరగతి సిబిఎస్సీ బోర్డుద్వారా పరీక్షలు రాయడానికి సిద్ధం అయ్యేటట్లు ఈ ట్యాబ్‌లో బైజోస్ ఆన్‌లైన్ కంటెంట్ అప్లోడ్ చేసి ఉంటుంది.ఇది విద్యార్థులకు ప్రభుత్వంద్వారా ఉచితంగా అందుతుంది.పాఠశాల సెలవు దినాలలో సైతం ఈ కంటెంట్‌ను విద్యార్థులు రిపీట్ చేసుకొని వినవచ్చు.దీనిద్వారా పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది.ఏదేశమైనా ఏప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం.ఈ మార్పులద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారాగొప్ప మార్గాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ●

# గల్ఫ్ దేశాలతో చైనా మైత్రి

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల కాలంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అనేక దేశాలను చుట్టిరావడం తెలిసిందే. మొన్నటికి మొన్న మంగోలియాతో సయోధ్య కొన్ని ఒప్పందాలు చేసుకుంది. ఈ మధ్యనే సౌదీకి వెళ్లి సహకారాత్మక ధోరణి ఉండాలి అని చైనా చెప్పడం, సౌదీని ఎక్కడా లేని ప్రేమతో ఆ దేశాన్ని పొగడటం జిన్‌పింగ్‌కే దక్కింది. వాస్తవానికి గల్ఫ్ సహకార మండలి లేక సమాఖ్య దేశాలతో ఎంతో మిత్రభావంతో ఉంటే అంత మేలు. అది గ్రహించే అతను ఆ దేశంలో పర్యటించారు. ముఖ్యంగా పెట్రోలు, అక్కడ విపరీతంగా పండే ఖర్జూరాలు ఆ సమాఖ్యలో ఎక్కువగా ఉన్నాయి. మొత్తం గల్ఫ్ సహకార మండలి అంతా అత్యంత ధనవంతమైన సమాఖ్య. అందుకే అని సహజ భాగస్వాములని ఉటంకించారు. ఆయన మాటలలో ఎక్కువగా ఐక్యత అనేది స్పష్టంగా గోచరిస్తోంది. ఇదే ఐక్యత భారత్ పట్ల ఎందుకు చూపడం లేదో అర్థం కాని ప్రశ్న. అభివృద్ధి, భద్రత వీటిలో గల్ఫ్ సహకార సమాఖ్యలో చైనా భాగస్వామి కావాలని కోరారు. ముఖ్యంగా ఇంధన కొరకు చైనా గల్ఫ్‌తో సహకరించుకునే ధోరణిలో మాట్లాడుతోందనిపిస్తోంది. దేశాలను నడిపేది ఇంధనం కనుక వాటిపైనే ఎక్కువ దృష్టిని పెట్టింది. అభివృద్ధికి చైనా ఆయా దేశాలతో చెప్పాలని పనిలేదు. అవి అన్నీ విశేషమైన ఆర్థిక ప్రగతిలో సుస్థిరతతో ఉన్నాయి. కొవిడ్ సమయంలో కూడా వాటి ఆర్థిక స్థిరత్వానికి ముప్పు ఏర్పడలేదు. గల్ఫ్ సహకారం అంటేనే దేశాలు కొత్త పుంతలు తొక్కుతాయి. చైనా అధ్యక్షునికి ఈ గల్ఫ్ సమాఖ్య పూర్తి చేయూత నిచ్చింది. గగన విహారంలో, భాష సంస్కృత రంగాలలో చైనా వీటి సహకారం కోరింది. సహజ భాగస్వాములు అని చైనా చెప్పడం వెనుక దాని అంతర్యం బోధపడుతోంది. ఆసియాకు అది దక్షిణ ఆసియాకు సమీపంలో ఈ గల్ఫ్ దేశాలు ఉన్నాయి. ఈ దేశాలు ఎక్కువగా స్నేహాన్ని, సఖ్యతను కోరుకుంటాయి. వీటికి చైనా కంటే అగ్రదేశం అమెరికాతోనే కాస్త సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాల కంటే మిన్నగా మెరుగు పరచుకోవడానికి జిన్‌పింగ్ ఇటీవల దేశాల పర్యటన మొదలైన అన్ని దేశాలతో సఖ్యత, సుస్థిర అభివృద్ధి అనే బోధచేస్తున్నారు. జిన్‌పింగ్ పర్యటనను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. అమెరికా నుంచి గల్ఫ్ సహకార సమాఖ్యకు సాంకేతిక సౌలభ్యం ఉంది. అది చూసే చైనా సాంకేతికతపై దృష్టి పెట్టింది. గల్ఫ్ దేశాలలో



ఎక్కువగా వాణిజ్య లాభాలు ఉంటాయి. ఆ దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం తక్కువ. ఇప్పటికే గల్ఫ్ దేశాలలో భారతీయులు గణనీయంగా పనిచేస్తున్నారు. అందుకు గల్ఫ్ సహకారం ఉంది. అక్కడి భారతీయులకు ఏ ఇబ్బంది లేదు.వారు ఆ దేశ వాసులతో ఇమిడిపోయారు. వారి సంస్కృతిలో భాగస్వామ్యం కూడా అయినారు. అన్ని సంస్కృతులను గౌరవించేది భారత్ ఒక్కటే. అందుకే భాష, సంస్కృతిపై కూడా మేము స్పందిస్తాం అని జిన్‌పింగ్ చెప్పడం గమనార్హం. మొత్తానికి గల్ఫ్ సహకార మండలిలో ఒక కొత్త ఒరవడిని సృష్టించామని, గల్ఫ్ మండలికి మా చేయూత ఎప్పుడూ ఉంటుందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. జిన్‌పింగ్ తన సౌదీ అరేబియా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. అంతకుముందు కూడా జిన్‌పింగ్ చైనా-అరబ్బు దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఇక్కడ చైనా ఒక్కటే ఆలోచిస్తోంది. ఆసియా ఖండంలో స్పష్టమైన, దృఢమైన రాజ్యంగా ఉండాలని అభిలాషిస్తోంది. అందుకు అనుగుణంగానే రాజ్యాల సఖ్యత, రాజ్యాల పర్యటన చేస్తోంది. క్యూబా, మంగోలియా దేశాల పర్యటనలో ఉన్న ఉద్దేశం ఇదే. ఇంధనానికి తమ ప్రజలు ఇక్కట్లకు గురికాకుండా చైనా వీటితో సహకారాత్మక విధానాన్ని అవలంభించింది. అలానే అభివృద్ధి అనే నినాదం కూడా చైనా చెప్పడం ఆశ్చర్యం. అభివృద్ధి అనేది దేశంలో ఉండే వనరులను అనుసరించి ఉంటుంది. గల్ఫ్‌లో మిక్కుటంగా వనరులు ఉన్నాయి. అక్కడ అంతా అభివృద్ధే. గల్ఫ్ సహకారానికి డబ్బు ప్రధానం కాదు. స్నేహం ముఖ్యం. ఒప్పందాలు ముఖ్యం. ఒకపక్క ఒప్పందాలు చేసుకొని వాటికి తిలోదకాలు ఇవ్వడం సరికాదు. గతంలో భారత్‌తో పంచశీల ఒప్పందం చేసుకొని, ఒప్పందంలోని మాటలకు, అంశాలకు తూట్లు పొడిచి దాడి చేయడం చైనాకే దక్కింది. అందుకే గల్ఫ్ సహకార సమాఖ్య చైనా విషయంలో సహకారాత్మక ధోరణి అనుసరించినా నిశితంగా చైనాపై ఓ కన్నువేసి ఉంటుంది. గల్ఫ్‌దేశాలలో ఎక్కువగా భారతీయులు ఉండటం చైనా సహించలేక మా సంస్కృతి, భాష కూడా గొప్పవి అనే విధంగా ఒప్పందంలో వీటిని చేర్చింది. దేశాల మైత్రి అనేది ఒప్పందాలకు అనుగుణంగా, పారదర్శకంగా ఉండాలి. ఒప్పందాలకు కట్టుబడాలి. అప్పుడే దేశాల మధ్యమైత్రి చిగురిస్తుంది. దేశాల మధ్య దీర్ఘకాలం మైత్రి అంటే ఇండియా, రష్యాలదే. ఇప్పటికి ఈ రెండు దేశాలు తమ మైత్రిని కాపాడుకుంటున్నాయి. అలాగే చైనా చేసే ఈ పర్యటన సత్ఫలితాలు ఇస్తే మంచిదే బెడిసి కొడితే చైనాను విశ్వంలో ఏ దేశం నమ్మదు, చైనా ప్రకటనలకు విలువ ఉండదు. ●

# తేజస్వి సారధ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలు

## రాజకీయ వారసుడిగా సంకేతాలిచ్చిన సిఎం నితీష్



**పాట్నా,డిసెంబరు 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సంకీర్ణ కూటమిని డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌నడిపిస్తారని, ఆయనే 2025 ఎన్నికలకు సారథిగా వ్యవహరిస్తారని రాష్ట్రసిఎం నితీష్‌కుమార్‌ప్రకటించారు. ముఖ్యమంత్రిగాఇదే తనకు చివరి పదవీకాలమనే సంకేతాలిచ్చారు. తాను ప్రధానమంత్రి అభ్యర్థిని కానని పునరుద్ఘాటించారు. బిజెపిని ఓడించడమే నా లక్ష్యమని బీహార్‌సిఎం తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలను తేజస్వి సారథ్యంలో ఎదుర్కొం టామని ఆయన అన్నారు. నేను ప్రధాని అభ్యర్థిని కాను, ముఖ్యమంత్రి అభ్యర్థిని కాను, బిజెపిని ఓడించడమే నా లక్ష్యం, తేజస్విని ప్రోత్సహించాలి అని మహా కూటమి ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో నితీష్‌కుమార్ ప్రకటించారు. నలందలో దంతవైద్యకళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా కూడా నితీస్ ఇవే వ్యాఖ్యలుచేసారు. మేం చాలా చేస్తున్నా ఒకవేళ భవిష్యత్తులో ఏదైనా చేయాల్సివస్తే తేజస్వి చేస్తూనే ఉంటారు. అన్ని పనులు పూర్తిచేస్తారు. మమ్మల్ని విభజించాలనుకునేవారు ప్రయత్నాలు మానుకోవాలి. ఇబ్బందులు సృష్టించే ప్రయత్నాలు చేయవద్దు. మనంఐక్యంగా ఉండి కలిసి పనిచేయాలి. ఘర్షణపడకూడదు. అని వేదికపై తేజస్విని చూస్తూ తేజస్వి ఇక్కడే ఉన్నాడు. ఆతడిని ముందుకు తీసుకెళ్లడానికి నేను చేయగలిగినదంతా చేసాను. మరింత ముందుకు తీసుకెళతాను. మీరందరూ ప్రతిదీ అర్థంచేసుకోవాలి. అధికారులంతా బాగాపనిచేస్తున్నారు. నేను చెప్పేది వినండి ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు ఏంచేసినా గాంధీ బాటలోనే పయనిస్తున్నాం అని వ్యాఖ్యానించారు. దీనితో పరోక్షంగా నితీస్ తన వారసుడిగా తేజస్వియాదవ్‌ను ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. నితీష్ వ్యాఖ్యలపై తేజస్వి స్పందిస్తూ ప్రస్తుతం మాలక్ష్యం 2024 సాధారణ ఎన్నికలు. ఆ తర్వాత మిగిలినవన్నీ అన్నారు. ఆగస్టుకుముందు ప్రతిపక్షంలో ఉన్నపుడు తరచూ నితీష్‌పై తేజస్వి విమర్శలు గుప్పించారు. నితీష్ వయసు పైబడిందని, అలసిపోయిన ఆయన రాజకీయాలనుంచి తప్పుకోవాలని చెప్పేవారు. అదే తేజస్వి ఈ ఏడాది ఆగస్టులో నాకంటే అదృష్టవంతుడు ఎవరూ ఉండరని, మా అమ్మ, నాన్న ముఖ్యమంత్రులని, ప్రతిపక్ష నేతలని, రెండుసార్లు డిప్యూటి సిఎంగాను, ప్రతి పక్షనేతగా ఉన్నానని, సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది ఇంతకంటే అదృష్టం ఏముంటుందని ప్రకటించారు. నితీష్‌కు సంపూర్ణ మద్దతునుప్రకటించారు.

# అరుణాచల్‌లోకి చైనా మళ్లీ చొరబాట్లు



**చైనా, డిసెంబరు 13:** భారత్, చైనాల మధ్య సరిహద్దుల్లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేక (ఎల్‌ఎసి) వెంబడి ఈ నెల 9న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా, ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో భారత్, చైనాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. భారత్‌కు చెందిన ఆరుగురు సైనికులు గాయపడ్డారని, వారిని చికిత్స కోసం గువహాటిలోని సైనిక ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సె ప్రాంతం వద్ద జరిగిన ఈ ఘర్షణలో భారత్‌తో పోలిస్తే చైనా సైనికులు చాలా ఎక్కువ మంది గాయపడినట్లు తెలుస్తోంది. తవాంగ్ ఘటనపై భారత్ సైన్యం ఓ సంక్షిప్త ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 9న చైనా సైనికులు తవాంగ్ సెక్టార్‌లో ఎల్‌ఎసి వెంబడి సున్నితమైన ప్రాంతంలోకి చొచ్చుకొచ్చారు. అక్కడ పహారా కాస్తున్న భారత్ బలగాలు వారిని అడ్డుకున్నాయి. దీంతో ఘర్షణ తలెత్తింది. రెండు వైపులా కొంతమంది సైనికులు గాయపడ్డారు అని ఆ ప్రకటనలో వెల్లడించింది. ఘర్షణ అనంతరం ఇరు సైన్యాలు ఆ ప్రాంతం నుంచి వెనక్కి మళ్లాయని సైన్యం తెలిపింది. అలాగే అక్కడి భారత, చైనా కమాండర్లు సమావేశమై చర్చలు జరిపారని పేర్కొంది. సరిహద్దుల్లో తిరిగి శాంతియుత పరిస్థితులను నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టారని వివరించింది. అయితే ఈ ఘర్షణ సమయంలో అక్కడ ఎంత మంది ఉన్నారు, ఎంతమంది గాయపడ్డారు వంటి వివరాలను ఆర్మీ మాత్రం వెల్లడించలేదు. అయితే 300-400 మంది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనికులు ఆ ప్రాంతంలోకి చొరబడినట్లు తెలుస్తోంది. తవాంగ్ సెక్టార్‌లో ఎల్‌ఎసి వెంబడి భూభాగం విషయంలో భారత్, చైనాల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. ఇరు దేశాలూ తమ సరిహద్దుగా వేర్వేరు రేఖలను చూపించుకుంటూ, అక్కడి వరకు సైన్యంతో గస్తీ నిర్వహిస్తున్నాయి. 2006 నుంచీ ఇదే కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. యాంగ్‌త్సె సమీపంలో ఇరు దేశాల బలగాల మధ్య గత యేడాది అక్టోబరులో ప్రతిష్టంభన తలెత్తగా, స్థానిక కమాండర్ల స్థాయి చర్చల అనంతరం పరిస్థితులు సద్దుమణిగాయి. 2020 జూన్‌లో భారత్, చైనా బలగాల మధ్య గల్వాన్ లోయలో చోటు చేసుకున్న ఘర్షణల్లో కల్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. అదే యేడాది ఆగస్టులో తూర్పు లడఖ్‌లోనే రించెన్ లా ప్రాంతం వద్ద ఇరు దేశాల బలగాలు మరోసారి ఘర్షణకు దిగాయి. ఆ తర్వాత మళ్లీ ఘర్షణ చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం 300-400 మంది వరకూ చైనా సైనికులు కర్రలు, ఇనుప ముళ్లతో కూడిన రాడ్లు పట్టుకొని యాంగ్‌త్సె లోని సున్నితమైన ప్రాంతంలోకి చొచ్చుకొచ్చాయి. వారిని అడ్డుకున్న భారత బలగాలు దీటుగా బదులిచ్చాయి. ఇరు దేశాల సైనికులకు స్వల్ప గాయాలయ్యాయని చెబుతున్నప్పటికీ, కొందరి కాళ్లు, చేతులు విరిగాయని కూడా తెలిసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చైనా దుస్సాహసానికి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధే కారణం. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చైనా దుస్సాహసానికి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధే కారణం. అరుణాచల్ తమ భూభాగమని, దక్షిణ టిబెట్‌లో భాగమని వాదిస్తోంది. ప్రధానంగా తవాంగ్ జిల్లాను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. 1972 వరకూ అరుణాచల్ ప్రదేశ్‌ను నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీగా పిలిచే వారు. ఈశాన్య భారత్‌లో అతిపెద్ద రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ టిబెట్, భూటాన్, మయన్మార్‌లతో సరిహద్దులను పంచుకుంటోంది. ఒక విధంగా భారత ఈశాన్య ప్రాంతానికి ఇది రక్షణ కవచం. అరుణాచల్‌లోని వాయవ్య ప్రాంతంలో తవాంగ్ ఉంది. ఈ జిల్లాకు భూటాన్, టిబెట్‌లతో సరిహద్దులు ఉన్నాయి. తవాంగ్‌పై పట్టు సాధిస్తే వ్యూహాత్మక ప్రయోజనాలు పొందొచ్చని చైనా భావిస్తోంది. భారత ఈశాన్య ప్రాంతంలోకి చొరబడటానికి ఇది తనకు ఉపయోగపడుతుందని అంచనా వేస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 114

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,095

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,095కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,592 మంది కోలుకోగా 3845 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,203కి చేరగా,79,87,595 మంది వరకు కోలుకున్నారు. 1,48,408 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,228కి చేరింది.అందులో 67,54,301 మంది కోలుకున్నారు. 71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,558కి చేరింది.అందులో 40,29,864 మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,269కి చేరింది. అందులో 35,56.158 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# 15 యేళ్లలో దేశంలో పేదరికం నుంచి 41 కోట్ల మందికి విముక్తి

## ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నివేదికలో వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలో గత పదిహేనేళ్లలో సుమారు 41 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2022, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమంలో నివేదికల్లో ఈ వివరాలు వెల్లడయినట్లు కేంద్రమంత్రి ఇంద్రజిత్ సింగ్ రాజ్యసభలో వెల్లడించారు. నీతి ఆయోగ్ విడుదల చేసిన ఎంపిఐ2021 నివేదిక ప్రకారం, దేశ జనాభాలో 25 శాతం మంది పలు విధాల్లో పేదరికాన్ని ఎదుర్కొంటున్నారు. ఇక ఇటీవల ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం విడుదల చేసిన నివేదికలో2005,06 నుంచి 2019,2021 మధ్య కాలంలో భారత్‌లో 41.5 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడినట్లు పేర్కొంది అని కేంద్రమంత్రి వెల్లడించారు. 2019, 2021 రెండేళ్ల మధ్యకాలంలో జరిపిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 5 ఆధారంగా ఎంపిఐ ఈ నివేదికను రూపొందించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా పేదరికం 32.75 శాతంగా ఉండగా పట్టణ ప్రాంతాల్లో 8.81 శాతంగా ఉంది.

# కర్ణాటకలో తొలి కేసు నమోదు

**బెంగళూరు, డిసెంబరు 13:** కర్ణాటకలో జికా వైరస్ కలకలం రేపింది. రాష్ట్రంలో తొలి కేసు నమోదైంది. రాయచూర్ జిల్లాలోని అయిదేళ్ల బాలికకు జికా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి కె సుధాకర్ తెలిపారు. కొన్ని రోజులుగా చిన్నారి అనారోగ్యానికి గురైందని, డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు ఉన్నాయనే అనుమానంతో బెస్టులు చేయించినట్లు తెలిపారు. టెస్టుల్లో పాజిటివ్‌గా రావడంతో చిన్నారికి అన్ని జాగ్రత్త చర్యలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సుధాకరణ మాట్లాడుతూ, పుణె నుంచి వచ్చిన ల్యాబ్ నివేదిక ద్వారా జికా వైరస్ నిర్ధారణ జరిగిం దన్నారు. ఈ నెల 5న ముగ్గురి నమూనాలను ల్యాబ్‌కు పంపించగా, ఇద్దరికి నెగిటీవ్ వచ్చిందని అయిందేళ్ల చిన్నారికి పాజిటివ్‌గా తేలిందని తెలిపారు. రాష్ట్రంలో ఇదే మొదటి కేసని వెల్లడించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో పరిస్థితిని ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.

# వేగంగా వ్యాపిస్తున్న వైరస్‌లతో జాగ్రత్త!

## ప్రపంచ ఆరోగ్య సంస్థ విభాగాధిపతి మారియా వాన్ కేర్ఖోవ్

**వాషింగ్టన్, డిసెంబరు 13:** కొవిడ్ 19 మహమ్మారితో వణికిపోయిన ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే దాని ప్రభావం నుంచి బయటపడుతున్నాయి. ఇదే సమయంలో వైరస్‌ల వ్యాప్తి కట్టడిపై పలు దేశాలు అలసత్వం వహిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రకాల వైరస్‌లు, వ్యాధికారకాలు ప్రస్తుతం అత్యధిక వేగంతో వ్యాపిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా కొవిడ్ 19, ఫ్లూతోపాటు ఇతర వ్యాధి కారకాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, పౌరులు ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించింది. జాగ్రత్తగా ఉండండి. కొవిడ్ 19, ఫ్లూ, శ్వాసకోశవ్యాధి వైరస్‌లతో పాటు ఇతర వ్యాధికారకాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మీరు, మీ సన్నిహితులు సురక్షితంగా ఉండేందుకు ఉన్న అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవడం, మాస్కులు, భౌతికదూరం, వెంటిలేషన్, స్వీయపరీక్షలు, అనారోగ్యం బారిన పడితే ఇంటిదగ్గరే ఉండటం, చేతులు శుభ్ర పరచుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.



ముప్పును ముందే తెలుసుకోవడం ద్వారా వాటి తీవ్రతను తగ్గించవచ్చు అని ప్రపంచ ఆరోగ్య సంస్థలోని కొవిడ్ 19 సాంకేతిక విభాగాధిపతి మాయిరా వాన్ కేర్ఖోవ్ స్పష్టం చేశారు. ఇక కొవిడ్ ఒమిక్రాన్ వేరియంట్‌పై మాట్లాడిన ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం 500లకు పైగా ఒమిక్రాన్ ఉపరకాలు వ్యాప్తిఓ ఉన్నాయని చెప్పారు. ఈ వేరియంట్ల వ్యాప్తి, రోగనిరోధకత నుంచి అవి ఏ విధంగా తప్పించుకుంటున్నాయి. వాటి తీవ్ర వంటి అంశాలు పరిశీలించాల్సి ఉందన్నారు. అమెరికాలో ఇటీవల పెరుగుతోన్న శ్వాసకోశ సంబంధ కేసులను డబ్ల్యుహెచ్ఓ నిపుణులు ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సీజన్‌లో 1.3 కోట్ల శ్వాసకోశ సంబంధ కేసులు నమోదు కాగా లక్షా 20 వేల మంది ఆసుపత్రిలో చేరారు. 7300 ఫ్లూ మరణాలు సంభవించినట్లు సిడిసి నివేదిక వెల్లడించింది. దీంతో న్యూయార్క్, కాలిఫోర్నియా, మైనీ, లుసియానా రాష్ట్రాల్లో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలను ఫ్లూ, కొవిడ్ టీకాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఫిఫా అభిమానులకు పొంచి ఉన్న కేమెల్ ఫ్లూ, ఒంటెలకు దూరంగా ఉండాలని ఆస్ట్రేలియా హెచ్చరికలు

**న్యూఢిల్లీ, డిసెంబరు13:** ఫిఫా వరల్డ్ అభిమానులకు మరో కొత్త వైరస్ ముప్పు పొంచి ఉందని ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖతార్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూసి స్వదేశాలకు వస్తోన్న అభిమానులు ద్వారా ఈ ఫ్లూ ఆయా దేశాల్లో వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కెమెల్ ఫ్లూ లేదా మిడిల్ ఈస్ట్ రెస్పిరేట్రీ సిండ్రోమ్‌గా పిలిచే ఈ వైరస్ ఒంటెల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆస్ట్రేలియన్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తమ దేశ ప్రజలకు కొన్ని సూచలు చేసింది. ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూసేందుకు వెళ్లినవారు ఒంటెలకు దూరంగా ఉండాలని, వండని మాంసాన్ని తినడం, పాశ్చరైజ్ చేయని పాలు తాగడం చేయవద్దని సూచించింది. బ్రిటన్ ఆరోగ్యభద్రత సంస్థ సైతం జ్వరం, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లను ఆదేశించింది. మెర్స్ కొవ్ లేదా కేమెల్ ఫ్లూ, యూకేహెచ్‌ఎస్‌ఎ నివేదిక ప్రకారం 2,600 లెబొరేటరీలు ఈ వైరస్‌ను నిర్ధారించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2012 ఏప్రిల్ నుంచి 2022 అక్టోబరు వరకు ఈ వైరస్ సోకినవారిలో 35 శాతం మంది మృత్యువాతపడ్డారు. తొలిసారిగా ఈ వైరస్‌ను 2012లో సౌదీ అరేబియాలో గుర్తించారు. ఇప్పటిదాకా ఈ వైరస్ మిడిల్‌ఈస్ట్ దేశాలతోపాటు దక్షిణాసియా, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా వ్యాప్తి చెందుతోంది. 2012 నుంచి ఇప్పటిదాకా సుమారు 27 దేశాల్లో ఈ వైరస్ వెలుగుచూసింది. ఈ వైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, దగ్గు, డయేరియా, వంటి లక్షణాలతోపాటు శ్వాస సంబంధ సమస్యలు తలెత్తుతాయి.

# క్రిప్టో కింగ్ బ్యాంక్‌మాన్ ఫ్రీడ్ అరెస్ట్



**న్యూయార్క్, డిసెంబరు 13:** దివాలా తీసిన క్రిప్టో సంస్థ ఎఫ్‌టిఎక్స్ మాజీ సిఇఒ శామ్ బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను బహమాస్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అమెరికా ప్రభుత్వం, బహమాస్ దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసు అధికారులు తెలిపారు. ఎఫ్‌టిఎక్స్ పతనం తర్వాత ఆయనపై ఇరుదేశాల్లో పలు ఆర్థిక నేరాల కింద అభియోగాలు ఉన్న విషయం తెలిసిందే. హౌస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిటీ ముందు హాజరుకావాల్సిన ఒకరోజు ముందే ఫ్రీడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఆయన్ని వెంటనే అమెరికాకు అప్పగిస్తామని బహమాస్ అటార్నీ జనరల్ ర్యాన్ పిండర్ తెలిపారు. అలాగే తాము కూడా ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగిస్తామని పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించి, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేస్తూ ఎఫ్‌టిఎక్స్ పతనానికి కారణమైన వారందరినీ చట్టం ముందు నిలబెట్టడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తామని బహమాస్ ప్రధాని ఫిలిప్ డేవిస్ తెలిపారు. మరోవైపు అమెరికా సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సైతం ఆయనపై కేసు నమోదు చేస్తామని తెలిపింది. అమెరికా సెక్యూరిటీ నిబంధనల్ని ఫ్రీడ్ ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఎఫ్‌టిఎక్స్ బహమాస్ కేంద్రంగా పనిచేస్తోంది. సంస్థ పతనం తర్వాత ఫ్రీడ్ ఆ దేశ రాధాని నాసావులోని తన విలాసవంతమైన భవింతిలోనే నివసిస్తున్నారు. ఎఫ్‌టిఎక్స్ నవంబరు 11న దివాలా ప్రక్రియకు దరఖాస్తు చేసుకుంది. అప్పటి వరకు ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజి. కస్టమర్ల డిపాజిట్లను ఈ సంస్థ తమ పెట్టుబడి కంపెనీ అలమెడా రీసెర్చ్‌తో కలపడంతో వివాదం మొదలైంది. బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను ఓ దశలో కింగ్ ఆఫ్ క్రిప్టోగా అభివర్ణించారు. ఎఫ్‌టిఎక్స్ పతనానికి ముందు వాషింగ్టన్‌లోని ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా పేరుగాంచారు. వామపక్ష, ప్రజాస్వామ్య భావజాం ఉన్న రాజకీయపరమైన కార్యక్రమాలను ఆయన మిలియన్ల డాలర్లు విరాళంగా ఇచ్చి వార్తల్లో నిలిచారు. ఒక్క నెల వ్యవధిలోనే కథ పూర్తిగా అడ్డం తిరిగింది. సరికొత్త డిజిటల్ ఫైనాన్స్ యుగ వైతాళికుడిగా పేరుగాంచిన ఫ్రీడ్ ఇప్పుడు ఊచలు లెక్కట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎఫ్‌టిఎక్స్ దివాలా వల్ల ప్రపంచమంతటా 10 లక్షల మందికిపైగా క్రిప్టో మదుపరులు తీవ్రంగా నష్టపోయారు. దివాలా తీయకుండా ఆపడానికి కావాల్సిన 800 కోట్ల డాలర్లను బ్యాంక్‌మన్ ఫ్రీడ్ సేకరించలేకపోయారు. ఈ యేడాది జనవరిలో ఎఫ్‌టిఎక్స్ మార్కెట్ విలువను 3,200 కోట్ల డాలర్లుగా లెక్కగట్టారు. నేడు ప్రపంచమంతటా విస్తరించిన 134 ఎఫ్‌టిఎక్స్ అనుబంధ సంస్థల నెత్తిపై 5,000 కోట్ల డాలర్ల అప్పులు ఉన్నాయి. 2019లో స్థాపితమైన ఎఫ్‌టిఎక్స్ లో వెంచర్ పెట్టుబడిదారులు, పింఛన్ నిధులు, కంపెనీలు, ఇతర భారీ మదుపరులు వందల కోట్ల డాలర్లు గుమ్మరించారు. చివరకు ఎఫ్‌టిఎక్స్ ఉద్యోగులు సైతం మదుపు చేశారు. చేతిలో డబ్బు తిరగక ఇబ్బంది పడుతున్న ఇతర క్రిప్టో ఎక్స్ఛేంజిలకు ఎఫ్‌టిఎక్స్ 740 కోట్ల డాలర్లను రుణంగా ఇచ్చింది. ఇప్పుడు తానే బోల్తా పడింది.

# చివరిమన్‌కీబాత్‌కు సలహాలు కోరిన మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ఈ సంవత్సరంలో చివరిసారిగా నిర్వహిస్తున్న మన్‌కీబాత్‌గురించి మీ సలహాలు సూచనలు కావాలని ప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం ఇందుకు సంబంధించి మోడీ విజ్ఞప్తిని ప్రకటనగా విడుదలచేసింది. చివరి మన్‌కీబాత్ ఈనెల 25వ తేదీ నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ మన్‌కీబాత్ కార్యక్రమం జరుగుతుంది. ప్రధానిమోడీ ఇందుకు సంబంధించి నమోయాప్‌లోను, మైగౌవ్‌యాప్‌లోను తమతమ సందేశాలను రికార్డుచేయాలని, లేదా 1800117800లో కూడా సందేశాలు పంపించవచ్చని అన్నారు. మైగౌవ్ యాప్‌లో కూడా ఇందుకు సంబంధించిన విజ్ఞప్తి పోస్టుచేసారు. అంతకుముందు నవంబరు 30వ తేదీ ప్రధాని మోడీ 95వ మన్‌కీబాత్‌లో మనదేశం పురాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లు వంటిదని ప్రపంచంలోనే అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. అందువల్లనే మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని మరింతగా విస్తృతపరచాలని ఆయన కోరారు. భారతీయ సంగీతం కేవలం భారతీయుల్లోనే కాకుండా పాశ్చాత్యదేశాల్లోని ప్రజలను కూడా కలుపుతున్నదని అన్నారు. సంగీతం కేవలం శరీరాన్నేకాకుండామనస్సును కూడా ప్రశాంతంగా ఉంచుతుందని ఆహ్లాదం కలిగిస్తుందని అన్నారు. సమాజాన్ని సంగీతం మనతో అనుసంధానంచేస్తుందన్నారు. ఈశాన్య భారత్‌లోని నాగా సంస్కృతి ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. గతమన్‌కీబాత్‌లో సంగతానికే ప్రాధాన్యమిచ్చిన గ్రీస్ గాయని కాన్‌స్టాంటినోస్ కలైట్జిస్‌ను ఉదహరించారు. మహాత్మాగాంధీకి ఇష్టమైన గీతాన్ని 150వ జయంతి సందర్భంగా ఆయన పేర్కొన్న సంగతి తెలిసిందే. గడచిన ఎనిమిదేళ్లలో సంగీతపరికరాలు గణనీయంగా భారత్‌నుంచి ఎగుమతి అయ్యాయని మూడు న్నర రెట్లు పెరిగాయన్నారు. విద్యుత్ సాయంతో నడిచే సంగీతపరికరాల ఎగుమతులు 60 రెట్లుపెరిగాయని చెప్పారు.

# ఛాన్సలర్‌గా గవర్నర్ తొలగింపునకు బిల్లు ఆమోదం

**తిరువనంతపురం, డిసెంబరు 13:** కేరళలో యూనివర్సిటీల ఛాన్సలర్‌గా గవర్నర్‌స్థానంలో ముఖ్యమంత్రిని నియమించేందుకు అనువైన బిల్లును కేరళ అసెంబ్లీ ఆమోదించింది. యూనివర్సిటీ చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో నిపుణులైన విద్యావేత్తలను ఈ పోస్టులో నియమించాలని రాష్ట్రం నిర్ణయించింది. యుడిఎఫ్ ఈ బిల్లు ఆమోదం సందర్భంగా అసెంబ్లీనుంచి బాయ్‌కాట్‌చేసింది. అంతేకాకుండా ఈ బిల్లుకు సంబంధించి సూచనలు కూడా తిరస్కరించింది. అసెంబ్లీలో స్పీకర్ ఎఎన్ షమ్‌సీర్ ఈ బిల్లు ఆమోదం పొందిందని తెలిపారు. కొన్ని గంటలపాటు చర్చలుజరిగిన తర్వాత కాంగ్రెస్ ఆద్వర్యంలోని యుడిఎఫ్ ఛాన్సలర్‌గా గవర్నర్‌ను బదలాయించడానికి తాము వ్యతిరేకం కాదని అయితే ఆపోస్టుకు కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసినవారుకానీ, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు కానీ ఉండాలని సూచించారు.



# చైనా కుతంత్రానికి దీటుగా బదులిచ్చిన భారత్ బలగాలు: రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** తవాంగ్ సెక్టార్ ఘటనపై లోక్‌సభలో రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన చేశారు. చైనా ఆర్మీ మన భూభాగంలోకి వచ్చేందుకు యత్నించిందని, చైనా కుతంత్రానికి భారత బలగాలు దీటుగా బదులిచ్చాయని స్పష్టం చేశారు. భారత పోస్టును ఆక్రమించేందుకు చైనా జవాన్లు యత్నించినట్లు పేర్కొన్నారు. సరైన సమయంలో భారత బలగాలు స్పందించడంతో పిఎల్ఎ సైన్యం తోకముడుచుకుని తిరిగి వారి పోస్టులోకి వెళ్లి పోయినట్లు వెల్లడించారు. భారత సైనికుల్లో ఎవరూ తీవ్రంగా గాయ పడలేదన్నారు. ఈ నెల 9న తవాంగ్ సెక్టార్‌లో పిఎల్ఎ బలగాలు భారత భూభాగాన్ని ఆక్రమించుకునేందుకు యత్నించారు. చైనా కుతంత్రాన్ని భారత బలగాలు దీటుగా తిప్పికొట్టాయి. వారిని వెనక్కి వెళ్లేలా చేశాయి. ఈ అంశాన్ని దౌత్యపరమైన విధానంలో చైనా ముందుకు తీసుకెళ్తాం. మన సరిహద్దులను కాపాడేందుకు, ఎలాంటి సంఘటనలు ఎదురైనా తిప్పికొట్టేందుకు మన బలగాలు సిద్ధంగా ఉన్నాయని భరోసా ఇస్తున్నామన్నారు.


CSB Bank

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 21st December, 2022 at 12:00 p.m . The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 11-12-2022 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 51 | PRAGATHI NAGAR - HYDERABAD | RABBANI | 4458245 | 1 | 834940.85 | 233.89 |
| 52 | PRAGATHI NAGAR - HYDERABAD | RUSTUMPETA | 4434687 | 1 | 117093.6 | 32.5 |
| 53 | PRAGATHI NAGAR - HYDERABAD | SATISH KUMAR | 4468479 | 1 | 1091120.41 | 311.18 |
| 54 | PRAGATHI NAGAR - HYDERABAD | SHRUTHI | 4465484 | 1 | 672190.13 | 189.63 |
| 55 | PRAGATHI NAGAR - HYDERABAD | SRIPATHI MAHESHWAR | 4465032 | 2 | 392181.15 | 108.6 |
| 56 | PRAGATHI NAGAR - HYDERABAD | VENKATA SUBBAIAH | 4525371 | 1 | 71078.58 | 20.7 |
| 57 | PRAGATHI NAGAR - HYDERABAD | YALAVARTHI | 4440225 | 1 | 358668.94 | 106.95 |
| 58 | SECUNDERABAD | DUBBAKA | 7162667 | 1 | 182875.12 | 58 |
| 59 | SECUNDERABAD | GHAN SHYAM | 4453836 | 2 | 1880027.62 | 546 |
| 60 | SECUNDERABAD | GHANSHYAM | 7387560 | 4 | 105666.02 | 32.7 |
| 61 | SECUNDERABAD | LINGARKAR | 4287139 | 2 | 78499.01 | 24 |
| 62 | SECUNDERABAD | MATURI | 4496593 | 1 | 142753.71 | 39.4 |
| 63 | SECUNDERABAD | MOHIT | 4248535 | 1 | 36202.63 | 10.47 |
| 64 | SECUNDERABAD | PASHAM | 4401566 | 1 | 2411858.4 | 697.5 |
| 65 | SECUNDERABAD | THANDYALA | 4503840 | 1 | 105296.2 | 30 |
| 66 | SECUNDERABAD | THONNGGARR SSHANNKAR | 4018648 | 1 | 24246.23 | 7.4 |
| 67 | SECUNDERABAD | THUMU | 4424900 | 1 | 144751.24 | 42.6 |
| 68 | SR NAGAR | BANDA | 4510213 | 1 | 1078436.16 | 302.2 |
| 69 | SR NAGAR | CHINTHAPALLY | 7319318 | 3 | 157913.31 | 48 |
| 70 | SR NAGAR | D SANDEEP RAO | 4503222 | 1 | 205663.84 | 59.9 |
| 71 | SR NAGAR | KADIYALA | 4498169 | 1 | 518839.76 | 145.4 |
| 72 | SR NAGAR | KANAPARTHY | 4463397 | 1 | 455373.74 | 125 |
| 73 | SR NAGAR | KAVURI | 4473737 | 1 | 964600.78 | 266.7 |
| 74 | SR NAGAR | KOTLA | 4459798 | 1 | 354035.01 | 96.6 |
| 75 | SR NAGAR | LAKSHMI | 4478442 | 2 | 740314.39 | 207.6 |
| 76 | SR NAGAR | SADDI | 4448102 | 2 | 640816.96 | 176.1 |
| 77 | SR NAGAR | SHAIK KADHEER | 4441430 | 1 | 759062.17 | 214.4 |
| 78 | SR NAGAR | SINGIREDDY | 4380925 | 1 | 378158.96 | 109.8 |
| 79 | SR NAGAR | SYED AGHA ALI | 4467793 | 1 | 493858.4 | 140.3 |
| 80 | SR NAGAR | UMA MAHESHWAR RAO | 4382848 | 1 | 1342143.35 | 394.6 |
| 81 | UPPAL | AJAY BHAVARLAL CHAUDHARI | 7435867 | 2 | 132213.68 | 38.5 |
| 82 | UPPAL | GAJJE | 7345829 | 1 | 60090.87 | 17.5 |
| 83 | UPPAL | K BUDAH | 7321211 | 3 | 51141.84 | 15 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

Hyderabad | 14th December 2022



## యాదాద్రి ఆలయ 19 రోజుల హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

**యాదగిరిగుట్ట, డిసెంబరు 13, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో భక్తుల నుండి కానుక రూపంలో వచ్చిన 19 రోజుల హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు 1,83,13,333 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## సీనియర్ ప్రిన్సిపాళ్లకు డిఐఇఒ, నోడల్ ఆఫీసర్స్ ఇన్‌ఛార్జ్‌లుగా ఇవ్వాలి

ఇంటర్ విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్‌కు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్‌ల ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రకారమే జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈవో), నోడల్ ఆఫీసర్ పోస్టుల్లో ఇన్‌ఛార్జ్‌లుగా, ఎఫ్‌ఏసీలుగా ఇవ్వాలని ఇంటర్ విద్యా పరిరక్షణా సమితి తెలంగాణ ఇంటర్ విద్యా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు రామకృష్ణ గౌడ్, జంగయ్య, కొప్పిశెట్టి సురేష్, వస్కుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కమిషనర్‌ను కలిసిన తరువాత నాయకులు మాట్లాడుతూ నాన్ టీచింగ్ సిబ్బందికి 10 శాతం కోట కింద జూనియర్ లెక్చరర్లుగా ఇచ్చే పదోన్నతులను పారదర్శకంగా డీపీసీని నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డుకు డెప్యూటేషన్స్ మరియు ఓడీ రూపంలో సీవోఈ, జేఎస్, డీఎస్, పీఆర్‌వో, రీడర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఇచ్చే పోస్టులకు ప్రిన్సిపల్స్, జూనియర్ లెక్చరర్స్ ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రకారమే ఇవ్వాలని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో ఇచ్చే నీట్, ఎంసెట్, జేఈఈ కోచింగ్‌లకు కొన్ని మార్పులతో ప్రత్యేక సెంటర్ల ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన బేసిక్ లెర్నింగ్ మెటీరియల్ సాధ్యమైనంత త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు.

# షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి

షరతులు వర్తిస్తాయని వెల్లడి

కోర్టుకు వెళ్లకుండా అడ్డుకోవడంపై షర్మిల ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వరంగల్ జిల్లాలో షర్మిల పాదయాత్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు అనుమతి రద్దు చేసిన విషయం తెలిసిందే. పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్టీపి సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి తదిరులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం... షర్మిల పాదయాత్రకు ఇటీవల షరులతో కూడిన అనుమతిచ్చింది. అయితే ఆ సందర్భంగా న్యాయ స్థానం కొన్ని షరతులు విధించింది. సిఎం కెసిఆర్‌పై, రాజకీయ, మతపరమైన అంశాలను రెచ్చగొట్టేలా మాట్లాడవద్దని ఆదేశించింది. పాదయాత్ర కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటీషనర్‌కు సూచించిన హైకోర్టు... పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. అయినా పోలీసులు అప్పటి నుంచి పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోవడంతో వైఎస్సార్టీపి నేతలు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ' పాదయాత్రకు కోర్టు అనుమతిచ్చాక పోలీసులెలా నిరాకరిస్తారు? రాజకీయ నేతలందరూ పాదయాత్ర కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు' అని ధర్మాసనం ప్రశ్నించింది. కోర్టు అర్డర్ ఇచ్చినా తర్వాత కూడా టిఆర్ఎస్ నేతలపై షర్మిల అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణను తాలిబన్ల రాష్ట్రంగా మారుస్తున్నారని రాజ్‌భవన్ నుంచి బయటకు వచ్చాక షర్మిల అభ్యంతర వ్యాఖ్యలు చేశారని వివరించారు. రాజ్‌భవన్ దగ్గర వ్యాఖ్యలు చేస్తే పాదయాత్రకు ఎందుకు అనుమతి నిరాకరించారని ధర్మాసనం ప్రశ్నించింది. హైదరాబాద్‌లో ఉంటూ రాష్ట్రం గురించి వ్యాఖ్యానించడం సరికాదు. రాజకీయ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సాధారణం అని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం షర్మిల పాదయాత్రకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన షరతులు గుర్తుంచుకోవాలని షర్మిలకు హైకోర్టు సూచించింది. సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణను ఒక అఫ్గానిస్థాన్‌లా తయారు చేశాడని, ఇక్కడ తాలిబాన్ పాలన కొనసాగుతుందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ మండిపడ్డారు. మంగళవారం హైకోర్టుకు హాజరు అయ్యేందుకు లోటస్ పాండ్ నుంచి బయటకు రాగా వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారని, నన్ను అడ్డుకోవడం దీనికి రుజువు అని మండిపడ్డారు. ఒక పార్టీ అధ్యక్షురాలిగా, ఒక సిటిజన్‌గా హైకోర్టుకి వెళ్లడానికి హక్కు లేదా అంటూ ప్రశ్నించారు. నేను హౌజ్ అరెస్టులో కూడా లేను అన్నారు. నా నోటీసు ఏది అని పోలీసులను అడిగితే దిక్కులు చూస్తున్నారని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యమేనా అని అడుగుతున్నా,. ఆమరణ దీక్ష చేస్తే చుట్టుపక్కల కర్ఫ్యూ విధించారు. ఎక్కడా చూసినా బారికేడ్ పెట్టారు. వందల సంఖ్యలో పోలీసులను పెట్టారని తెలిపారు. కార్యకర్తలను కూడా రానివ్వలేదని, వచ్చిన వాళ్లను నానా రకాలుగా హింస పెట్టారన్నారు. కోర్టుకి వెళ్దామని అడుగు బయటపెడితే అనుమతి లేదని అంటున్నారు. ఏ ఇతర ప్రతిపక్ష పార్టీకైనా వారి ఇంటి చుట్టూ ఇంత మంది ఉన్నారా? హౌజ్ అరెస్టు నోటీసు ఇవ్వకుండా ఇలా చిత్రహింసలకు గురి చేస్తారా? ఇతర పార్టీ అధ్యక్షల ఇళ్లలకు కార్యకర్తల్ని రానివ్వకుండా ఉన్నారా? అని ప్రశ్నించారు. కెసిఆర్‌కి వైఎస్సార్‌టిపియే ప్రత్యామ్యాయం అన్నారు.

## యుజి కోర్సుల కరికులం, క్రెడిట్ ఫ్రేంవర్క్ విడుదల

**నాలుగేళ్ల డిగ్రీ కోర్సుకు 160 క్రెడిట్స్ మార్గదర్శకాలు జారీ చేసిన యుజిసి**

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అండర్ గ్రాడ్యుయేషన్(యూజీ) కోర్సుల కరికులం, క్రెడిట్ ఫ్రేంవర్క్‌కు సంబంధించిన మార్గదర్శకాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీ చేసింది. నాలుగేండ్ల డిగ్రీకి 160 క్రెడిట్స్‌ను నిర్ధేశించింది. 160 క్రెడిట్స్ పొందిన వారికి ఆనర్స్ డిగ్రీని ప్రధానం చేయనున్నారు. విద్యార్థులకు మల్టీపుల్ ఎంట్రీ, ఎగ్జిట్‌కు అవకాశం ఉంటుందని మార్గదర్శకాల్లో యూజీసీ స్పష్టం చేసింది. 90 రోజులకు ఒక సెమిస్టర్ ఒక సెమిస్టర్ చొప్పున ఒక విద్యా సంవత్సరంలో రెండు సెమిస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుందని యూజీసీ మార్గదర్శకాల్లో పేర్కొంది. మొత్తం క్రెడిట్స్‌లో 50 శాతం క్రెడిట్స్‌ను దక్కించుకుంటే మేజర్ డిగ్రీ, 12 క్రెడిట్స్ దక్కించుకుంటే మైనర్ డిగ్రీని జారీ చేయాలని ప్రకటించింది. ఏడాది తరువాత రెండు సెమిస్టర్లు పూర్తి చేసి ఎగ్జిట్ అయితే యూజీ సర్టిఫికెట్, రెండేళ్ల తరువాత 4 సెమిస్టర్లు పూర్తిచేసి ఎగ్జిట్ అయితే యూజీ డిప్లమా, మూడేండ్లలో 6 సెమిస్టర్లు పూర్తి చేస్తే విద్యార్థి క్రెడిట్స్‌ను బట్టి డిగ్రీ, నాలుగేండ్లలో 8 సెమిస్టర్లు పూర్తిచేస్తే ఆనర్స్ డిగ్రీని జారీచేస్తారు. యూజీ సర్టిఫికెట్‌కు 40, యూజీ డిప్లమాకు 80, మూ దేండ్ల డిగ్రీకి 120, నాలుగేండ్ల ఆనర్స్ డిగ్రీ కోర్సుకు 160 క్రెడిట్స్ పొంది ఉం డాలి. 75శాతంకన్నా అధికమార్కులు పొందిన విద్యార్థులు ఆనర్స్‌విత్ రీసెర్చ్‌కు అర్హుల వుతారని యూజీసీ మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అటువంటి వారు రీసెర్చ్ ప్రాజెక్టుకు 12 క్రెడిట్స్‌ను అదనంగా పొంది ఉండాలని యూజీసీ పేర్కొంది.

పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా

# ముందస్తు పరీక్షలు చేయాలి

● నిమ్స్, ఎంఎన్‌జె ఆసుపత్రుల సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా ముందస్తు పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు అన్నారు. నిమ్స్, ఎంఎన్‌జే ఆసుపత్రుల పనితీరుపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ నుంచి జూమ్ ద్వారా నెలవారీ సమీక్షను మంత్రి హరీష్ రావు మంగళవారం నిర్వహించారు. పిల్లల్లో జన్యులోపాలు నివారించేలా ముందస్తు పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని.. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేయాలని, నివేదికను ఇవ్వాలని నిమ్స్ జెనిటిక్స్ విభాగం, జేడీ మేటర్నల్ హెల్త్‌కు మంత్రి ఆదేశించారు. ఓపీ పెరుగుదలకు అనుగుణంగా కౌంటర్లను పెంచాలన్నారు. ఐఎండీలో బెడ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బ్రెయిన్‌డెడ్ డిక్లరేషన్ చేసి అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీకింద రూ. 10 లక్షలు ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవయవదానంపై అవగాహన పెంచాలని, బ్రెయిన్‌డెడ్ నిర్ధారణ కేసులోలన అవయవదానం చేసేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదుల సహకారంతో కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. అవసరం అయితే తాను కూడా స్వయంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఒప్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మంత్రి చెప్పారు. నిమ్స్ అధ్వర్యంలో స్పోక్ మోడల్‌లో వివిధ జిల్లాల్లో ఉన్న డయాలసిస్ సెంటర్లను మానిటరింగ్ చేయాలని.. సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో 300 పడకల కొత్త బ్లాక్ వచ్చేవారంలో ప్రారంభిస్తామన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని.. ఇది అందుబాటులోకి వస్తే మొత్తం 750 పడకలు కేన్సర్ చికిత్స కోసం అందుబాటులో ఉంటాయన్నారు. పాలియేటీవ్ సేవల గురించి అవగాహన కల్పించి, ఎక్కువ మందికి సేవలు అందేలా చూడాలన్నారు. మొబైల్ స్క్రీనింగ్ బస్ ద్వారా నిర్వహించే క్యాంపుల సంఖ్య పెంచాలని.. మారుమూల ప్రాంతాల్లోనూ వీటిని నిర్వహించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీఎం కేసీఆర్ అన్ని విధాల సపోర్ట్ చేస్తున్నారని.. అడిగినవన్నీ సీఎం కేసీఆర్ ఇస్తున్నారని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ మీద పెట్టుకున్న నమ్మకం వమ్ముకాకుండా పనిచేద్దామని .. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం.. వారిని బాగా చూసుకోవడం అందరి బాధ్యత అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అధికారులకు సూచించారు.

# అన్నదాతను ముంచిన మాండుస్ తుపాను

● తడిసి ముద్దయిన ధాన్యం, పత్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మాండౌస్ తుపాను తెలంగాణలోని పలు జిల్లాల రైతులను ముంచింది. చేతికి అందివచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. తుపాను ప్రభావంతో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలకు ధాన్యం, పత్తి తదితర పంటలు తడిసిముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం, ఏరివేతలో ఉన్న పత్తి పూర్తిగా తడిసిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.

తెలంగాణలోని భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, జగిత్యాల, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోని పత్తి, ధాన్యం, కోతకు వచ్చిన వరి చేలు దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. వర్షాల కారణంగా రాష్ట్రంలోని 14 జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. మరి కొన్ని జిల్లాల్లో నామ మాత్రంగానే ధాన్యం కొనుగోలు జరిగాయి. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులు, రోడ్ల మీద, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షంతో తడిసిపోయింది. ఆసిఫాబాద్, దహెగాం, సిర్పూర్, చింతలమానెపల్లి, కౌటాల, జగిత్యాల, మెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం కుప్పలు, బస్తాలోన నింపిన ధాన్యం, ఆరబెట్టిన ధాన్యం నీటి పాలయింది.న కోతకు వచ్చిన వరి చేలు నేలవాలి నీటి ముంపునకు గురయ్యాయి. ఇక కోత దశకు వచ్చిన పత్తి అయితే తడిసిపోయింది. దీంతో పత్తి నల్లబడి నాణ్యత కోల్పోయి భారీగా నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# 2024లోపు కుల గణన చేయకపోతే ఉద్యమానికి సిద్ధం

● తెలంగాణ ప్రజలను అవమానించిన కేంద్రమంత్రి క్షమాపణ చెప్పాలి

● బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** దేశంలో జంతులు ఎన్ని ఉన్నాయో లెక్కలు ఉన్నాయి కానీ .. బిసిలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేకపోవడం భాధాకరమని 2024 లోపు బిసిల కులగణన చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమి స్తామని రాష్ట్ర బిసికమిషన్ చైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ అన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో జాతీయ బిసిదళ్ అధ్యక్షులు దండు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన "జనగణనలో కులగణన "అనే అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. కుల గణన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం బిసిల కోసం ఏపథకమైనా ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. ఉన్నత న్యాయస్థానం బిసిల లెక్కలు తేల్చాలని ఆదే శించినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ కుల గణన చేయాలని లేకపోతే బిసిలు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణమోహన్, బిసి దళ్ అధ్యక్షుడు కుమారస్వామి తదితరులు

**కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ క్షమాపణ చెప్పాలి**

మరోవైపు తెలంగాణ భాషను అవమానించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని కృష్ణమోహన్‌రావు డిమాండ్ చేశారు. కాగా ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో నిర్మలాసీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నుంచి వచ్చే వాళ్లలో కొందరి హిందీవీక్‌గా ఉంటుందని వీక్ హిందీవాళ్లకు వీక్ హిందీలోనే సమాధానం ఇస్తానని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి రూపాయిపతనంపై జరిగిన చర్చలో భాగంగా వ్యాఖ్యానించారు.

# దేశం అప్పుల్లో కూరుకుపోయింది

**పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి**

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** దేశం అప్పుల్లో కూరుకుపోయిందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారతదేశంలో రూపాయి విలువ పడిపోయిం దన్నారు. ఒక్క డాలర్‌కి రూ.82 రూపాయలకు చేరిందన్నారు. దేశంలో అప్పుల్లో కూరుకు పోయిందని, ఎనిమిది సంవత్సరాల్లో బిజెపి చేసిన అప్పులు అత్యధికంగా ఉన్నాయి. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో నిర్మలా సీతారామన్‌కు తెలిసేందుకు రేవంత్‌రెడ్డి హిందీలో మాట్లాడారు. స్వచ్ఛమైన హిందీలో మాట్లాడితే గొప్ప నాయకుడు అన్నట్లు నిర్మలా సీతారామన్ హేళనగా మాట్లాడారన్నారు. తెలం గాణ ప్రజలకు ఆర్థిక మంత్రి కించపరిచారు. మోడి గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థ ఐసియులో ఉందన్నారు. అంటే ప్రస్తుతం రూపాయి విలువ చనిపోయి మార్చరిలో ఉందన్నారు. జిఎస్‌టి వల్ల కేంద్రానికి నిధులు వస్తున్నాయి కానీ రాష్ట్రానికి ఆదాయం రావడం లేదన్నారు. ప్రభుత్వం రంగ సంస్థలు ప్రైవేటు పరం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి అందరికి నష్టం చేసే విధంగా ప్రైవేటుపరం చేస్తున్నారు. హిందీని బలవంతంగా ఇతర ప్రాంతీయ భాషల వారి మీద రుద్దు తున్నారన్నారు. తెలుగు రాష్ట్రం కోడలుగా ఉంది తెలుగును అవమానించే విధంగా నిర్మలా సీతారామన్ మాట్లాడారు అన్నారు. నల్లధనం బయటకు తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వాళ్లు ఎంత తీసుకుని వచ్చారని ప్రశ్నించారు. పెద్ద నోట్ల రద్దు తరువాతే నల్లధనం ఇంకా పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలలో అందరికి సముచిత స్థానం ఏఐసిసి కల్పించారు.ఎస్సీలకు 18, ఎస్టీలకు 8శాతం, బిసిలకు 29శాతం, అగ్రవర్ణాలకు 35శాతం మాత్రమే అవకాశం కల్పించారన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌లలో కమటీ ప్రకటన మాట్లాడే పరిస్థితి ఉండదన్నారు. బిఆర్ఎస్‌ప ఖర్టీ కోసం సిఎం, 90శాతం మంది మంత్రులు ఢిల్లీకి వెళ్లాని, ఇక్కడ పరిపాలన గాలికి వదిలేదశారన్నారు. బిఆర్ఎస్‌కి అంత పెద్ద స్థలం ఢిల్లీలో ఎక్కడిది...అది మోడి ఇచ్చారన్నారు. మోడి కెసిఆర్ చేత బిఆర్ఎస్ పెట్టారన్నారు. ఇతర పార్టీల కార్యాలయాలు వారి ఎంపి ఇండ్లలోనే ఉంటుందన్నారు. పంజాబ్ రైతు కుటుంబాలకు కెసిఆర్ ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయన్నారు. ఎమ్మెల్సీ కవితను సిబిఐ విచారణలో కూడా ఉదాసీనతగా చేశారన్నారు. ఎసీన సెల్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ ఏఐసిసి కమిటీ బాగుందని, కొత్త కమిటీలో దళితులకు పెద్ద పీట వేశారన్నారు. కొత్తగా వచ్చిన వారికి కమిటీలో అవకాశం ఇచ్చారంటూ కొందరు మాట్లాడుతున్నారని, యువకులకు పదవులు ఇవ్వడం వల్ల పార్టీ ముందుకు పోతుందని రాహుల్‌గాంధీ అభిప్రాయం అన్నారు. రాజనర్సింహా కొంత అసంతృప్తితో ఉన్నారని, అధిష్ఠానంతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## పన్నుల ద్వారా రూ.8.77 లక్షల కోట్ల ఆదాయం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నవంబరు నెలాఖరు వరకూ కేంద్రానికి ప్రత్యక్ష పన్నుల ద్వారా 8.77 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. వ్యక్తులు, కార్పొరేట్ ఆదాయపు పన్ను తదితర ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 24 శాతం వృద్ధి చెందడం విశేషం. ప్రస్తుత వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న అంచ నాల్లో 61.79 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక మంత్రితన శాఖ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 14.10 లక్షల కోట్ల రూపాయల వసూళ్ల కంటే ఇది అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ 2.15 లక్షల కోట్ల రూపాయల మేర పన్ను రిఫండ్స్ జరపగా, గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 67 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 14.20 లక్షల కోట్ల రూపాయలకు చేరవచ్చని 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక పరోక్ష పన్నుల పరిధిలోకి వచ్చే జీఎస్టీ ద్వారా నెలకు 1.45 లక్షల కోట్ల రూపాయల నుండి 1.50 లక్షల కోట్ల రూపాయల వరకూ నమోదవుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## డిపాజిట్లపై వడ్డీ రేటు పెంచిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. ఈ పెంచిన వడ్డీ రేట్లు మంగళవారం నుండి అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది. 2 కోట్ల రూపాయలలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు పెంపుదల ఉంటుంది. కొత్తగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు వేసిన వారికే ఈ పెరిగిన వడ్డీ రేట్లు వర్తిస్తాయని ఎస్‌బిఐ స్పష్టం చేసింది. అలాగే కాలపరిమితి ముగిసిన పాత ఫిక్స్‌డ్ డిపాజిట్లను రెన్యు వల్ చేసుకునే వారికి కూడా ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లో ఉంటాయని తెలిపింది. వడ్డీ రేట్లు పెంపుదల తర్వాత ఈ విధంగా ఉంటాయి. 7 రోజుల నుండి 45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3 శాతం వడ్డీని అందిస్తుంది. అలాగే 46 రోజుల నుండి 179 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.9 శాతం, 180 రోజుల నుండి 210 రోజుల కాల పరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.25 శాతం వడ్డీని అందిస్తోంది. అలాగే 211 రోజుల నుండి యేడాదిలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు అయితే 5.75 శాతం, ఏడాది నుండి 2 ఏళ్లు, 3 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లకు 6.75 శాతం, 3 ఏళ్ల నుండి 10 ఏళ్లకు 6.25 శాతం వడ్డీ రేటు వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది.

## రైతు సమన్వయ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రైతు సమన్వయ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా సిహెచ్ శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన నియామక పత్రాన్ని హైదరాబాద్‌లో విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా తనను నియమించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. కాగా శ్రీనివాసరెడ్డి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కూడా గతంలో పనిచేశారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కేంద్ర సిల్క్ బోర్డు డైరక్టరుగా వ్యవహరించారు. అంతేకాకుండా 2009 జనవరిలో ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ సొసైటీ అండ్ సౌత్ ఆఫ్రికా చేతుల మీదుగా ప్రతిష్టాత్మక భారత్ జీవన జ్యోతి అవార్డును సైతం అందుకున్నారు.



ధరేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## బిసిల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచండి

జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ స్కీం పెట్టండి


కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సమర్థిస్తూ తీర్పు చెప్పినందున 50శాతం గరిష్ట పరిమితి తొలగిపోయినందున జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లను 50శాతానిని పెంచుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని అలాగే జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీమ్‌లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి .ఆర్.కృష్ణయ్య కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని ధర్మేంద్ర కార్యాలయంలో బిసి ప్రతినిధులు గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, నీల వెంకటేష్ ,భూపేష్ సాగర్ లతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషర్వేషన్లపై విధించిన గరిష్టపరిమితి తొలగిపోయి ఎలాంటి న్యాయపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ఇది బిసిలకు ఇచ్చే బిక్ష కాదని రాజ్యాంగబద్ధమైన హక్కు అన్నారు. స్వాంతత్రం వచ్చినప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వేషన్లు పెట్టకుండా బిసిలకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికే బిసిబిల్లుకు మద్దతుగా 14 పార్టీలు సంసిద్దత వ్యక్తం చేశాయని మిగతా పార్టీల మద్దతు సైతం కూడగడతామన్నారు. లోక్‌సభలో ఉన్న 94మంది బిసి లోక్‌సభ సభ్యులు పార్టీలకు అతీతంగా బిసిబిల్లుకు మద్దతివ్వాలని లేకుంటే వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి

● మొదటి రోజున 12 నామినేషన్‌ల స్వీకరణ

● 15 డైరెక్టర్ స్థానాలు.. 80,130 మంది ఓటర్లు



సెస్ ప్రధాన కార్యాలయం

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సహకార ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో విద్యుత్ వెలుగులు అందిస్తున్న సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలకవర్గం సభ్యుల ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోపాటు ఈసారి సెస్ ఎన్నికల్లో బిఎస్పీ మద్దతుదారులు కూడ పోటీ చేయనున్నారు. ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ మంగళవారం నుంచి ప్రారంబం కావడంతో రాజకీయ వాతవరణం వేడెక్కింది. అన్ని పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ నెల ఐదున సెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో నామినేషన్‌లను జిల్లా కేంద్రంలోని సెస్ ప్రధాన కార్యా లయంలో స్వీకరిస్తున్నారు. ఈ నెల 16న నామినేషన్‌ల పరిశీలన, 17న నామినేషన్‌ల ఉపసంహారణతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. ఈ నెల 24న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు జరిగిన తరువాత 26న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ నెల 27న ఎన్నికైన డైరెక్టర్‌లు చైర్మన్‌ను ఎన్నుకుంటారు. మొత్తం జిల్లాలో సెస్ పరిధిలో 15 డైరెక్టర్ పదవులుండగా ఇందులో ఒకటి ఎస్సీకి, ఇద్దరు మహిళలకు, 12 జనరల్ స్థానాలకు కేటాయించారు. మొత్తం 87,130 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈ ఎన్నికలు ప్రాదాన్యత సంతరించుకున్నాయి. అధికార బిఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేయాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అలాగే మంత్రి కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను హైదరాబాద్ ప్రగతిభవన్‌కు సోమవారం పిలిపించుకుని సెస్ ఎన్నికలపై చర్చించారు. పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించాలని నాయకులకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆద్వర్యంలో ఇప్పటికే సెస్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై చర్చించారు. అధికార పార్టీకి దీటుగా అభ్యర్థులను బరిలోనిలుపాలని చూస్తున్నారు. అలాగే బిజెపి పార్టీ కూడ తమ అభ్యర్థులను రంగంలో దింపి సత్తా నిరూపించుకునేందుకు సిద్ధమైంది. ఈ సారి ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ బలపర్చిన అభ్యర్థులు రంగంలో ఉండనున్నారు. బిఎస్పీ పార్టీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించి సెస్ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. దీంతో సెస్ ఎన్నికలు ఈ సారి రసవత్తరంగా మారనున్నాయి. సెస్‌పై జెండా ఎగురవేసి తమ సత్తా చాటాలని బిఆర్ఎస్ పట్టుదలగా ఉండగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడ అందుకు తగ్గట్లు వ్యూహాలు రూపొందించుకుంటూ అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. జిల్లాలో సెస్ సంస్థకు వందలాది కోట్ల ఆస్తులు ఉండగా చైర్మన్, డైరెక్టర్‌ల పదవులకు ప్రోటోకాల్, పలుకుబడి ఉండడంతో ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. పార్టీరహితంగా ఎన్నికలు జరుగు తున్నప్పటికీ ఆయా పార్టీల కండువాలు కప్పుకుని నేతలు ప్రచారం నిర్వహిస్తారు.

# గాల్వాన్‌లో గెలవలేక తవాంగ్‌లో తకరారు

## కరోనా కట్టడిలో విఫలమైన చైనా..
## భారత్ భూభాగాలను కాజేసేందుకు కుటిల యత్నం
## చైనా వ్యూహంలో చికెన్ నెక్ రహదారి, గాల్వాన్, తవాంగ్‌లున్నట్లు రక్షణరంగ నిపుణుల వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఈశాన్య భారత్‌లో కీలకమైన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో ముఖ్యమైన భాగాలను ఆక్రమించేందుకు చైనా సైనికులు యత్నించడం ఇప్పుడు యావత్ దేశంలో హాట్ టాఫిక్‌గా మారింది. తవాంగ్‌పై చైనా తకరారు ఈనాటిది కాదు. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని వీలు కుదిరితే మొత్త అరు ణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని కబళించాలని చైనా వ్యూహం. అయితే భారత సైనికుల ముందు చైనీయుల ఆటలు సాగడం లేదు. రెండేళ్ల క్రితం గాల్వన్ లోయలో భారత సై నికులతో జరిగిన ఘర్షణలో చావుతప్పి కన్నులొట్టపోయిన చైనాకు మరోసారి భారత భూభాగంపై దుస్సాహసం చేసేందుకు ఎలా ధైర్యం వచ్చిందనేది అంతర్జాతీయ విశ్లేషకులకు సైతం అంతుచిక్కడం లేదు. గాల్వాన్‌లో గెలవలేక పోయిన చైనా తవాంగ్‌లో తకరాకు దిగి మరోసారి అంతర్జాతీయ సమాజం ఎదుట పరుగు పోగొట్టుకుందని వారంటున్నారు. మరోవైపు భారత్‌లో కీలకంగా వున్న చికెన్ నెక్ రహదారి, గాల్వాన్, తవాంగ్‌లను ఎలాగైనా కాజేయాలని చైనా చాలా కాలంగా భావిస్తోందని, ఈ విష యంలో చిన్న అవకాశం దొరికినా గొడవలకు దిగుతోందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ విషయంలో భారత్ మరింద ధృడచిత్తంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

భారత్‌తో అనాదిగా శత్రుత్వంతో రగిలిపోతున్న చైనా మరోసారి ఇండియా భూభాగాన్ని కాజేసేందుకు ప్రయత్నించి చేతులు కాల్చుకుంది. 2020 జూన్ నెలలో గాల్వా లోయలో భారత సైనికులపై వున్న పళంగా ఇనుప రాడ్లు, లాఠీలతో దాడికి దిగడం తెలిసిందే. దీనికి భారత్ కూడా ధీటుగా బదులివ్వడం విదితమే. ఈ ఘర్ణణలో తె లుగు అధికారి కల్నల్ సంతోష్ బాబుతో పాటు 20 మంది సైనికులు మరణించారు. చైనా తరపున 50 మందికి పైగా మరణించారని ఆ దేశలోని పౌర హక్కుల సం ఘాలు చెప్పినా చైనా దానిని ధృవీకరించలేదు. గాల్వాన్ లోయ ఘర్షణ తరువాత అంతర్జాతీయ సమాజం ముందు చైనా ఏకాకిగా మారింది. ఇక తాజా ఘటన విషయానికి వస్తే అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌ను కాజేసేందుకు చైనా ఈ నెల తొమ్మిదవ తేదీన కుటిల యత్నం చేసింది. గాల్వాన్ లోయ తరహాలోనే ఇనుప రాడ్లు, లా ఠీలతో సరిహద్దు దాటివచ్చి గస్తీలో వున్న భారత సైనికులపై చైనా మిలటరీ దాడికి దిగింది. భారత సైనికులు కూడా ఎదురు దాడికి దిగడంతో రెండు వైపుల నుంచి సై నికులు గాయపడడం జరిగింది. భారత్ తరపున 20 మంది వరకు చైనా నుంచి 50 మంది వరకు గాయపడ్డారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ గొడవ తరువా త రెండు దేశాలకు చెందిన కమాండింగ్ అధికారులు సమావేశపై యధాతథ పరిస్థితిని కొనసాగించేందుకు నిర్ణయించారు. ప్రస్తుతానికి తవాంగ్‌లో ఉద్రిక్తలు చల్లారినా ని వురుగప్పిన నిప్పులానే వుందని అక్కడి ప్రజలను ఉటంకిస్తూ వార్తా సంస్థలు చెబుతున్నాయి.

**చైనా వ్యూహంలో తవాంగ్‌తోపాటు చికెన్ నెక్ రహదారి..**

ఇదిలావుండగా భారత్‌పై ఆది నుంచి ద్వేషం పెంచుకున్న చైనా ఇండియాలోని కీలక భాగాలను కాజేసేందుకు దశాబ్దాలుగా కుట్రలు పన్నినట్లు రక్షణ రంగ నిపుణు లు చెబుతున్నారు. ఇందులో మొదటిది ఈశాన్య రాష్ట్రాలకు పశ్చిమ బెంగాల్ మీదుగా వెళ్లేందుకు వున్న చిన్నపాటి రహదారి. ఈ రహదారి సన్నగా వుండడంతో దీనిని చికెన్ నెక్‌గా చెబుతుంటారు. నేపాల్, భూటాన్, చైనాలకు ఈ మార్గం దగ్గరగా వుంది. ఈ మార్గాన్ని భారత్ నుంచి విడదీస్తే ఈశాన్య రాష్ట్రాలను సులభంగా కాజేయవ చ్చని చైనా వ్యూహం. ఈ నేపథ్యంలోనే చికెన్ నెక్ మార్గంపై చైనీయులు పలుమార్లు దాడులకు పథకాలు రచించినా భారత సైనికులు వీటిని సాగనివ్వలేదు. దీని తరు వాత గాల్వాన్ లోయ. భూటాన్, నేపాల్‌లకు ఇది దగ్గరగా వుంటుంది. ఈ లోయను కబ్జా చేసేందుకు చైనీయులు చేయని కుట్రలు లేవంటే అతిశయోక్తి కాదు. అయితే ప్రతీసారి ఇక్కడ బారత సైనికులదే విజయం వరించింది. 2020 జూన్‌లోనూ చైనీయులకు భంగపాటు తప్పలేదు. ఇక తవాంగ్ విషయానికి వస్తే ఈ ప్రాంతం చైనా స రిహద్దుకు అతి సమీపంలో వుంటుంది. టిబెట్‌కు మరింత సమీపంలో వుంటుంది. టిబెట్‌ను ఇప్పటికే ఆక్రమించిన చైనా తవాంగ్ తమదేనని అంటోంది. దీంతో పాటు యావత్ అరుణాచల్ ప్రదేశ్ తమదేనని, ఈ ప్రాంతాన్ని దక్షిణ టిబెట్‌గా చైనా చెబుతోంది. ఇక్కడి ప్రజల సంప్రదాయం టిబెట్ వాసులకు దగ్గరగా వుండడంతో అరుణా చల్ ప్రదేవ్ అంతా తమదేనని చైనా అంటున్నా ఇక్కడి ప్రజలు మాత్రం తాము భారతీయులమని సగర్వంగా చెబుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమ ని అంతర్జాతీయ సమాజం పదే పదే చెబుతున్నా చైనా మాత్రం ఇదంతా జాన్తానై అంటోంది.

**దేశ ప్రజల దృష్టి మరల్చేందుకు పొరుగు దేశాలతో గిల్లికజ్జాలు**

ఇక చైనాలో కరోనా అంతకంతకూ తీవ్రరూపం దాలుస్తుందని నిత్యం వార్తలు వస్తూనే వున్నాయి. దీనిని కట్టడి చేయలేక అక్కడి పాలకులు నానా పాట్లు పడుతున్నా రు. అయితే దీనిపై ప్రజల దృష్టిని మరల్చేందుకు భారత్ సహా పొరుగు దేశాలతో చైనా గిల్లికజ్జాలు పెట్టుకుంటూనే వుంది. ఇప్పటికే కజగిస్తాన్, రష్యా, నేపాల్‌తో సరి హద్దు వివాదాలు కలిగిన చైనా భారత్‌తో దశాబ్దాలుగా గొడవలకు దిగుతూనే వుంది. ఈ క్రమంలోనే తవాంగ్ తకరారు వెలుగు చూసింది. చైనా విషయంలో రక్షణ శా ఖ మరింత అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్ వార్ రూమ్‌పై పోలీసుల దాడి

## దాడిపై నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేసి సీజ్ చేశారు. మాదాపూర్ ఇనార్బిట్‌మాల్ సమీపంలోని ఎస్‌కే కార్యాలయంలో సైబర్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సాయంత్రం కార్యాలయంలోకి వెళ్లిన పోలీసులు వెంటనే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వద్ద నుంచి సెల్‌ఫోన్లు తీసుకున్నారు. ఆ తర్వాత కార్యాలయం అంతా తనిఖీలు నిర్వహించి కంప్యూటర్,ల్యాప్‌టాప్‌లు సీజ్ చేశారు. సిఎం కెసిఆర్,ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియగానే కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ,మల్లు రవి, అనిల్‌కుమార్ ఇతర నేతలు అక్కడికి చేరుకున్నారు. సునీల్ కనుగోలు కార్యాలయాన్ని కుట్ర పూరితంగా సీజ్ చేశారని, ఎఫ్‌ఆర్‌ఐ లేకుండా ఎలా సీజ్ చేస్తారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సునీల్ కార్యాలయంపై పోలీసులు దాడి,సీజ్ చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసులు దాడి,సీజ్ చేయడం పట్ల టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలు జరుగుతాయని, ఇక్కడ పోలీసుల పెత్తనం ఏంటీ అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతుంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల్లో పోలీసులు తల దూరిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ వార్ రూమ్‌పైన పోలీసుల దాడికి నిరసనగా బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద నిరసన తెలుపుతామన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని, దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

# ఆప్ జాతీయ ప్రధానకార్యదర్శిగా సందీప్‌పాఠక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ఆమ్ ఆద్మీపార్టీ కొత్తగా తమ పార్టీ సంస్థాగత వ్యవహారాల విభాగానికి జాతీయ ప్రధాన కార్యదర్శిగా సందీప్‌పాఠక్‌ను నియమించింది. రాజ్య సభ్యునిగా ఉన్న సందీప్ పార్టీ రాజ కీయ వ్యవహారాల కమిటీలో శాశ్వత ఆహ్వానితునిగా కొనసాగుతారని ప్రకటించింది. పంజాబ్, గుజరాత్‌లలో పార్టీ ఎన్నికల ఇన్ ఛార్జిగా కూడా సందీప్‌పనిచేసారు. గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ఆప్ అంతగా ప్రభావంచూపించలేకపోయింది. అయితే అరవింద్ కేజ్రీవాల్ పార్టీ జాతీయ హోదాను దక్కించుకోగలిగింది. 12.9 శాతం ఓట్లను సాధించడంతోపాటు ఐదు స్థానాలు గెలిచింది. ఇప్పటికే ఆప్ ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. ఇపుడు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలమేరకు జాతీయ హోదాకు అవసరమైన ఓట్లశాతాన్ని దక్కించుకుంది. అంతేకాకుండా సుదీర్ఘ పరిజ్ఞానం కలిగిన మేధావి వర్గానికి చెందిన సందీప్‌పాఠక్‌ను సంస్థాగత వ్యవహారాల పటిష్టంకోసం నియమించింది. పార్టీ భవిష్యత్తు వ్యూహాలకు సందీప్ రూపకర్త కాగలరని అంచనా.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,213 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5608 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,82,933 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,032మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 70కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో7 మంది కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

# రేపు కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ

## ముఖ్యఅతిథిగా జెపి నడ్డా
## హాజరుకానున్న తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్
## నేటితో 1400 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర ఈనెల 15వ తేదితో ముగియనుంది. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ముఖ్యఅతిథిగా వస్తున్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, మధ్య ప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మురళీధర్‌రావు సహా పలువురు ముఖ్యనేతలు ఈ బహిరంగ సభకు హాజరు అవుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంబమయ్యే ఈ సభ సాయంత్రం ముగియనుంది. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు స్వచ్ఛదంగా తరలిచేవచ్చేలా పార్టీ నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పార్టీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులంతా హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించడంతో పాటు వారి రవాణాకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎస్సార్ మైదానంతో పాటు కరీంనగర్ యావత్తు జన సంద్రం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఈ బహిరంగ సభను సక్సెస్ చేయడం ద్వారా రాష్ట్రంలోన అధికారంలోకి రాబోయేది బిజెపియేననే సంకేతాలను పంపాలని భావిస్తుంది. అత్యధిక సంఖ్యలో జనం అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనకు కాలం చెల్లిందనే భావన పాదయాత్రతో అనేక మార్పులు వస్తున్నాయని బిజెపి నేతలు అంటున్నారు. తెలంగాణ ప్రజలంతా స్వచ్ఛందంగా తరలిరావాలని ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మరోవైపు తెలంగాణ యువత, హిందుత్వ భావజాలమున్న ప్రజలంతా స్వచ్ఛందంగా కరీంనగర్ బహిరంగ సభకు రావాలన్నారు. మరోవైపు ఈనెల 15న నాటికి బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర పూర్తి కానుంది. కెసిఆర్ కుటుంబ-అవినీతి, నియంత పాలనకు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్‌కుమార్ గత నాలుగు విడతల్లో చేపట్టిన పాదయాత్ర 13 ఎంపి, 48 అసెంబ్లీ, 21 జిల్లాలో మీదుగా సాగింది. మొత్తం 1178 కిలోమీటర్లు నడించారు.

తాజాగా బైంసా నుంచి ప్రారంభమైన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర నిర్మల్, ఖానాపూర్, కోరుట్ల, జగిత్యాల, కొండగట్టు, గంగాధర్ మీదుగా సాగి కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల వద్ద ముగిసింది. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 222 కిలోమీటర్లు నడిచారు. దీని ద్వారా మొత్తం ఐదు విడుత్లో బండి సంజయ్ మొత్తం 56 అసెంబ్లీ నియోకవర్గాల్లో 1400 కిలోమీటర్లు నడిచారు.

మరోవైపు కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభ వేదికపైన 6వ విడత ప్రజాసంగ్రామ యాత్ర షెడ్యూల్‌ను ప్రకటించేందుకు పాదయాత్ర ప్రముఖ్ డా.గంగిడి మనోహర్‌రెడ్డి ప్రణాళికను సిద్ధంచేస్తున్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి పాదాల చెంత బండిసంజయ్ ప్రారంభించినప్పటికీ నుంచి ఎల్లుండి కరీంనగర్‌లో నిర్వహించబోయే సభ వరకు మొత్తం 14భారీ బహిరంగ సభలు, వందకుపైగా మినీ సభలతో పాటు పెద్ద ఎత్తు ఎత్తున రచ్చబండలు, స్థానిక నేతలతో ఇంట్రాక్షన్ చర్చలు జరిగాయి. భారత దేశ చరిత్రలో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ ఇంత తక్కువ కాలంలో ఈ స్థాయిలో భారీ బహిరంగ సభలు నిర్వహించిన దాఖలాలు లేవని మనోహర్‌రెడ్డి తెలిపారు.

## ఫాంహౌస్ కుట్ర కేసు..

# హైకోర్టులో విచారణ నేటికి వాయిదా

## సంతోష్, జగ్గుస్వామిలకు వున్న స్టే కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కే సుపై హైకోర్టులో సోమవారం నాడు మరోసారి విచారణ జరి గింది. ఈ కేసును రాష్ట్ర పోలీసు విభాగం నుంచి సిబిఐ లేదా ఏదైనా స్వతంత్ర సంస్థ చేత దర్యాప్తు చేయించాలని బిజెపితో పాటు ఈ కేసులో నిందితులుగా వున్న రా మచంద్ర భారతి, సింహయాజుల తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై నెల రోజులుగా హైకోర్టులో విచారణ జరుగుతుండడం తెలిసిందే. ఈ కేసు విచారణ సిబిఐ లేదా స్వతంత్ర సంస్థ ద్వారా దర్యాప్తు చేస్తేనే నిజాలు వెలుగు చూస్తాయని డిఫెన్స్ న్యాయవాదులు ఓవైపు, సిట్ విచారణ చాలని ప్రభుత్వ న్యాయవాది మరో వై పు తమ వాదనలు వినిపిస్తుండడం విదితమే. ఇదే అంశమై సోమవారం కూడా విచారణ జరిగింది. తాజా విచారణలో ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు హైకో ర్టు ఎదుట గట్టిగానే వినిపించారు. రామచంద్ర భారతి, సింహయాజులు తరపున వాదనలు వినిపించిన డిఫెన్స్ న్యాయవాది ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు నెలన్నర అవుతున్నా ఇప్పటి వరకు ఏమీ తేల్చలేదని వెల్లడించారు. అసలు ఈ కేసులో ఎలాంటి విషయం లేదని అనిపిస్తోందని ఆయన వాదించారు. ఈ నేపథ్యంలోనే తాము సిబిఐ విచారణను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. తమ క్లయింట్లను ఇబ్బందులకు గురిచేసేందుకు ఒకటికి మించిన కేసులను నమోదు చేస్తున్నారని, దీనివల్ల నిందితులుగా వున్న వారిని చాలాకాలం పాటు జైల్లో వుంచాలని సిట్ అధికారులు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. అయితే డిఫెన్స్ న్యాయవాది వాదనల ను సర్కారు న్యాయవాది ఖండించారు. ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు ఇప్పటి వరకు అనేక నిజాలను వెలుగులోకి తెచ్చారని, ఈ వివరాలు ఇప్పటికే కోర్టుకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనుమానితులను విచారణ సాగుతోందని, ఇంకొందరి విచారణ మిగిలి వుందని ఆయన తెలిపారు. నిందితులపై ఒకటికి మి ంచి కేసులు కావాలని నమోదు చేయలేదని, వారిపై వున్న నేరారోపణల నేపథ్యంలోనే వీటిని నమోదు చేశారని హైకోర్టుకు ఆయన విన్నవించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. మ రోవైపు ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ పోలీసులు బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేర ళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామిలకు సిఆర్‌పిసి 41 కింద జారీ చేసిన తాఖీదులపై ఇంతకు ముందు ఇచ్చిన స్టేను హైకోర్టు మరోసారి పొడిగించింది. వీరిద్దరి విషయం లో ఇచ్చిన స్టేను ఈ నెల 22వ తేదీ వరకు హైకోర్టు పొడిగించింది.

**పోలీసులు టార్చర్ చేస్తున్నారు: న్యాయవాది శ్రీనివాస్ ఫిర్యాదు**

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో పోలీసుల నుంచి తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన న్యాయవాది శ్రీనివాస్ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చే స్తూ ఈ కేసుకు సంబంధించి సిట్ పోలీసులు తనను టార్చర్ చేస్తున్నారని వాపోయాడు. ఫాం హౌస్ కుట్ర కేసులో బండి సంజయ్, ఎంఎల్ఎ రఘునం దన్ రావులు వున్నట్లు చెబితే విచారణను ఐదు నిమిషాల్లో ముగించి వదిలేస్తామని సిట్ పోలీసులు తనను వేధిస్తున్నారని, లేకుంటే విచారణ సుదీర్ఘకాలం పాటు కొనసాగుతూనే వుం టుందని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. తనకు బండి సంజయ్‌తో కానీ రఘు నందన్‌రావుతో కానీ ఎలాంటి పరిచయం లేదని ఎంత చెప్పినా సిట్ పోలీ సులు విని పించుకోవడం లేదని న్యాయవాది శ్రీనివాస్ హైకోర్టుకు విన్న వించారు. ఈ విషయంలో సిట్ పోలీసులు తనపై పదేపదే ఒత్తిడి తెస్తుం డడం వల్ల తాను మానసికంగా కృంగిపోతున్నానని ఆయన వెల్లడిం చారు.

**రంగారెడ్డి జిల్లా కోర్టులో**

**పైలట్ రోహిత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు**

మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి మొదటగా పోలీసులకు ఫిర్యాదు చేసిన తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి వాంగ్మూలాన్ని రంగారెడ్డి జిల్లా కోర్టు సోమవారం నమోదు చేసింది. పోలీసుల సమక్షంలో ఈ వాంగ్మూలం నమోదు చేశారు. సిఆర్‌పిసి సెక్షన్ కింద రోహిత్‌రెడ్డి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు.

# ఇది 1962 కాదు.. తల తిక్కవేషాలను తిప్పికొడతాం



## అరుణాచల్ సిఎం పెమా ఖండూ
## సరిహద్దుల్లో భారత యుద్ధవిమానాల చక్కర్లు

**ఇటానగర్, డిసెంబరు 13:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో ఈనెల 9న భారత్‌చైనా సైనికులమధ్య జరిగిన ఘర్షణపై రాష్ట్రముఖ్యమంత్రి పెమా ఖండూ స్పందించారు. చైనా దుందుడుకు తనాన్ని భారత్‌సేనలు సమర్థంగా తిప్పి కొట్టాయన్నారు. ఇది 1962 కాదని ఆదేశం గుర్తుంచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారత సైనికులు సరైనబుద్ధిచెపుతారన్నారు. ఘర్షణ చోటుచేసుకున్న తవాంగ్ సెక్టార్‌లోని యాంగట్సే నా నియోజకవర్గపరిధిలోకి వస్తుంది. ఏటా యాంగట్సే సరిహద్దులో ఉన్న జవాన్లను సమీపగ్రామాల ప్రజలను కలుస్తుంటాను. వారి బాగోగులు అడిగి తెలుసుకుంటాను. 1962నాటిపరిస్థితులు మళ్లీ రానేరావు. ఎవరైనా అతిక్రమిస్తే మా సైనికులు సరైన బుద్ధిచెపుతారని ఆయన ట్వీట్‌చేసారు. మరోవైపు ఈఘటనను భారత్ తీవ్రంగా పరిగణిస్తోంది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తవాంగ్ సెక్టార్‌లో జరిగిన ఘర్షణపై పార్లమెంటులో ప్రకటించారు. దేశభూభాగంలోకి చొచ్చుకొచ్చేందుకు యత్నించిన చైనా బలగాల దుశ్చర్యను భారత్‌సేనలు ధీటుగా తిప్పికొట్టాయన్నారు. 2020 జూన్‌లో తూర్పు లడ్డక్‌లోనిగల్వాన్‌లోయలో భారత్‌చైనా బలగాలు తీవ్రస్థాయిలో ఘర్షణపడిన తర్వాత ఇరుదేశాలమధ్య ఆందోళనకరపరిస్థితులు ఏర్పాడ్డాయి. నాటి ఘటనలో కల్నల్ సంతోష్‌బాబుసహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. ఆ తర్వాత వివిధ దశల్లో కమాండర్‌స్థాయి చర్చలుజరిగిన తర్వాత యధాతథ స్థితిని కొనసాగించాలన్న నిబంధనపై ఇరుదేశాలను తమ బలగాలను వెనక్కి తీసుకున్నా పరిస్థితులు నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. తాజాగా తవాంగ్‌సెక్టార్‌లో మరోసారి ఘర్షణకు దిగడం చైనా కుట్రలకు అద్దంపడుతోంది. భారత్ ఇందుకు తక్కువేమీ లేదు. సరిహద్దుమీదుగా అక్కడ యుద్ధవిమానాన్ని పంపించింది. ఆ విమానం చక్కర్లుకొట్టి సరిహద్దు ఆవలివైపున ఉన్న చైనా స్థావరాల సమాచారం మొత్తం సంగ్రహించింది. అలాగే డ్రోన్లను కూడా గగనతలంలో తిప్పేందుకు గువాహతిలో సిద్ధంచేసింది.

# బిఆర్ఎస్‌తో బిజెపి బ్రెయిన్ డ్యామేజ్

- ఎపి ప్రజలను మేము ఎప్పుడూ తిట్టలేదు
- అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా ఓడిస్తా:
- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** దేశంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)తో కొత్త చరిత్ర సృష్టిస్తామని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని చెప్పారు. మంగళవారం ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిఆర్ఎస్ వల్ల బిజెపి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని పేర్కొన్నారు. మహిళలను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అవహేళన చేస్తున్నారని కవిత ఆరోపించారు. సరైన సమయంలో బిజెపికి బుద్ధి చెబుతామన్నారు. బతుకమ్మను కూడా బండి సంజయ్ అవమానించారని, బండి సంజయ్ మాటలు బాధ కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ రాష్ట్ర సమితి ప్రకటనతో బిజెపి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని ఎద్దేవా చేశారు. బిజెపికి మహిళలను కించపరచడం అలవాటేనని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ప్రధాని నరేంద్ర మోడీ, తనను బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అవహేళన చేశారని విమర్శించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ది చెప్పారని, తెలంగాణ ఎన్నికల్లో కూడా బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని జోస్యం చెప్పారు.



యాగాలు చేయడం సిఎం కెసిఆర్‌కు కొత్త కాదని, బిఆర్ఎస్‌కు దైవశక్తి అవసరం కాబట్టే యాగాలు చేస్తున్నామన్నారు.

**బిజెపి వ్యతిరేక కూటములను ఏకం చేస్తాం**

రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు ఉంటాయని ఆమె తెలియజేశారు. జాతీయ స్థాయిలో బిజెపికి బిఆర్ఎస్ ప్రత్యామ్నాయం కానుందని చెప్పారు. బిజెపి వ్యతిరేక పార్టీలను,కూటములను, ఏకం చేస్తామని,ఇతర రాష్ట్రాల్లో అక్కడి పరిస్థితులను బట్టి వ్యూహాలను ఖరారు చేస్తామన్నారు. బిజెపిలో రణనీతిలో దర్యాప్తు సంస్థలు భాగమని ప్రజలకు తెలుసునని తెలిపారు. ఈ విషయంలో భయపడేది లేదని, భారత్ జాగృతి ద్వారా దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్రంలో తెలంగాణ జాగృతి యథావిధిగా కొనసాగుతుందన్నారు. ఏపీలో ఎన్నికలకు సమయం ఉన్నందున ఇంకా అక్కడ మా వ్యూహాలు ఆలోచించలేదన్నారు. ఏపీ ప్రజలను తాము ఎప్పుడూ తిట్టలేదని, ఆంధ్ర నేతలను మాత్రమే విమర్శించామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా వెళ్లి ఓడిస్తా**

రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని తెలిపారు. బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా అక్కడికి వెళ్లి ప్రచారం చేసి ఆయన్ను ఓడిస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్లమెంట్‌లో భాష విషయంలో నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై కవిత స్పందించారు.

**నిర్మలా సీతారామన్‌పై ఫైర్**

నిర్మలా సీతారామన్ వీక్ హిందీ గురించి కాకుండా వీక్ రూపీ గురించి స్పందిస్తే మంచిదని కవిత సూచించారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా నిర్మల అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భాషపై దృష్టి కాకుండా ప్రజల సమస్యలపై మా దృష్టి ఉంటుందని, బిజెపి కూడా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# స్టాలిన్ భార్యకు ఆలయ ఛత్రం

**చెన్నై, డిసెంబరు 13:** తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చాలా సాదాసీదాగా ఉంటారు. ఎక్కడా అధికార దుర్వినియోగాన్ని దర్పాన్ని ప్రదర్శించరు. ప్రజల్లోకి వెళుతూ అందరివ్యక్తిలా కలిసిపోతారు. ఆయన కుటుంబ సభ్యులుసైతం ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా వ్యవహరిస్తుంటారు. అలాంటిస్టాలిన్ కుటుంబం ఇపుడు వివాదాలు కొనితెచ్చుకుంది. చెన్నైలోని ఓ ఆలయంలో జరిగిన వేడుకలకు స్టాలిన్‌భార్య దుర్గ హాజరయ్యారు. మాడవీధుల్లో ఉత్సవమూరి ఊరేగింపుజరిగింది. ఈ సందర్భంగా ఉత్సవమూర్తి వర్షంలో తడవకుండా ఉండేందుకు ఆలయసిబ్బంది ఛత్రాన్ని పట్టుకున్నారు. అదేసమయంలో దుర్గ ఊరేగింపు వెనుక వస్తుండగా ఆమె తడవకుండా ఓ ఉద్యోగి ఆలయఛత్రాన్ని పడుతూ అనుసరించాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. స్టాలిన్‌భార్యకు ఆలయ ఛత్రాన్ని వాడటం వివాదంగా మారింది. అత్యంత పవిత్రమైన ఆలయగొడుగును స్టాలిన్‌భార్యకోసం వాడటంపై విమర్శలు వస్తున్నాయి. ఇది దేవాదాయ శాఖలో జరిగిన పెద్ద తప్పిదమని బిజెపి విమర్శించింది. ఆలయ అధికారులు స్పందిస్తూ సదరు ఆలయ ఉద్యోగి గొడుగును ఉత్సవమూర్తి వెనుకనుంచి తీసుకెళుతుండగా సీఎం భార్య వేగంగా నడుచుకుంటూ వెళ్లారని చెప్పారు. ఆలయ ఛత్రాన్ని దుర్గకు పట్టలేదని వివరణ ఇచ్చుకున్నారు.

# చెన్నైలో 50 కిలోల మెథపెటమైన్ డ్రగ్స్ జప్తు

## వాహనంలో తరలిస్తుండగా టోల్ ప్లాజా వద్ద పట్టుకున్న డిఆర్ఐ అధికారులు



**చెన్నైలో పట్టుబడిన మెథపెటమైన్ రకం రసాయన మాదకద్రవ్యాలను కోర్టుకు తరలిస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తమిళనాడు రాజధాని చెన్నై సమీపంలోని ఓ టోల్‌ప్లాజా గేటు వద్ద మెథపెటమైన్ రకం రసాయన మాదకద్రవ్యాలను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. చెన్నై నుంచి ఒక వాహనంలో దక్షిణ తమిళనాడు జిల్లాల వైపు వెళుతున్న ఈ వాహనాన్ని చత్రకూడి సమీపంలోని పొగలూరు టోల్‌ప్లాజా వద్ద డిఆర్ఐ అధికారులు కాపుకాసి సోమవారం పట్టుకున్నారు. 50 కిలోల మెథపెటమైన్ డ్రగ్స్‌ను ఇద్దరు వ్యక్తులు తరలిస్తూ దొరికిపోయారు. దీనిపై డిఆర్ఐ అధికారులకు ముందుగానే సమాచారం వుండడంతో పక్కాగా దాడి చేసి పట్టుకున్నారు.

కాగా పట్టుబడిన మాదకద్రవ్యం ఖరీదు అంతర్జాతీయ మార్కెట్లో రూ. 150 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా పట్టుబడిన ఇద్దరిలో ఒకడిని కొండుంగయ్యూర్‌కు చెందిన ధనశేఖరన్ (32), చెన్నైకి చెందిన బక్కియరాజ్ (39)గా గుర్తించారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరిచిన డిఆర్ఐ అధికారులు అనంతరం న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం రిమాండుకు తరలించారు. ఈ మాదకద్రవ్యం చెన్నైలోని ఏదైనా ఒక రసాయన పరిశ్రమలో తయారయి వుంటుందని డిఆర్ఐ అధికారులు భావిస్తున్నారు. దీనిపై వారు ఆరా తీయసాగారు.

# వచ్చేనెలలో లవ్‌సీన్స్ షూటింగ్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం తన తాజా చిత్రాన్ని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ తేదీలు ఫిక్స్ అయ్యాయని సమాచారం..కాగా జనవరి నుంచి ఈసినిమా షూటింగ్ స్టార్ట్‌కానుందని తెలిసింది.. ఈ తొలి షెడ్యూల్ కోసం హైదరాబాద్‌లోని సారధి స్టూడియోస్‌లో ప్రత్యేకంగా సెట్‌ను తీర్చిదిద్దుతున్నారు.. ఈసెట్‌లో మహేష్-పూజా పై లవ్‌సీన్స్ తీసేలా దర్శకుడు ప్లాన్‌చేశారనితెలిసింది.. ఈచిత్రంలో మహేష్ సరసన పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. త్రివిక్రమ్-మహేష్ కాంలో ఈచిత్రం ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి భారీస్థాయిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ హారిక, హాసిని క్రియేషన్స్ సన్నాహాలు చేస్తోంది.




# విశాల్ 'లాఠీ' ట్రైలర్

యాక్షన్ హీరో విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబోతున్న పాన్‌ఇండియా మూవీ లాఠీ... రమణ నంద సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన యాక్షన్‌తో కూడిన లాఠీ టీజర్‌కుమంచి స్పందన వస్తోంది.. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశ్వారు. త్రీవంగా గాయపడిన విశాల్ డంప్ యార్డులో నగ్నంగా నడుస్తున్నట్టుగా ట్రైలర్ ప్రారంభమైంది. నేరస్తులను లాఠీతో కొట్టటానికి తన పైఅధికారుల నుంచి



ఆదేశాలు పొందేందుకు ఇష్టపడే నిజాయితీ గత పోలీసు అధికారిగా విశాల్ పరిచయమయ్యారు. సునైనా విశాల్ భార్యగా నటించింది.. ట్రైలర్‌లో రొమాంటిక్ పార్ట్ కూడ చూపించారు.. వీరికి 10 ఏళ్ల బాబు కూడ ఉన్నారు. ట్రైలర్ సినిమాలోని అన్ని అంశాలను చూపించింది.. అయితే యాక్షన్ పార్టీ మన దృష్టిని ఆకర్షించింది.. నిర్మాణంలో ఉన్న భవనంలో భారీ స్టంట్ సన్నివేశాలు మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. విశాల్ ఇంటెన్స్ రోల్స్‌లో కన్పించగా., సునైనా కూల్ క్యారెక్టర్‌లో కన్పించింది.. బాలసుబ్రమణియన్ వండర్‌ఫుల్ ఫ్రేమ్‌లు, యువన్ శంకర్‌రాజా సంగీతం అద్భుతంగా ఉన్నాయి.. ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది.ఈనెల 22న లాఠీ అన్ని భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# 'అవతార్2' తెలుగు వెర్షన్‌కు 'అవసరాల' డైలాగులు

జేమ్స్ కామెరూన్ అద్భుత సృష్టి అవతార్.. ఇపుడు ఈసినిమాకు సీక్వెల్‌గా 'అవతార్-2 ది వే ఆఫ్ వాటర్' రూపొందించారు. దాదాపు13 సంవత్సరాల తర్వాత వస్తున్న ఈసీక్వెల్‌కోసం ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. ఈ సీక్వెల్ కోసం జేమ్స్ కామెరూన్ అండ్ టీ ఏడాదిపాటు పనిచేసి మరోసారి అద్భుతమైన హై-ఎండ్ స్టీరియోస్కోపీని అందించనున్నారు.. అవతార్2 ప్రపంచ సినీ చరిత్రలో నాల్గవ అత్యంత ఖరీదైన చిత్రం..గత అవతార్ రికార్డులను బ్రేక్ చేసి అత్యధిక వసూళ్లు సాధించే చిత్రంగా అవతార్2 సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని






భావిస్తున్నారు. అనేక ఇరత భాషలతో పాటు అవతార్2 తెలుగు వెర్షన్ కూడ డిసెంబర్ 16న ప్రేక్షకులముందుకు రానుంది.. ఒక ఆసక్తికమైన విషయం ఏంటంటే.. తెలుగు దర్శకుడు అవసరాల శ్రీనివాస్ కూడ ఈ అద్భుత చిత్రం కోసం పనిచేశారు.. అవతార్2 తెలుగు వెర్షన్‌కు డైలాగులు రాశారు.. రచయిత, దర్శకుడైన ఆయన డైలాగ్స్ రైటింగ్ విలక్షణంగా ఉంటాయనే విషయం విదితమే.

# మరో పురస్కారం అందుకున్న ఆర్‌ఆర్‌ఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కలయికతో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన భారీ మల్టీ స్టారర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్.. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది సినీ ప్రేక్షకుల అభిమానాన్ని అందుకుందీ చిత్రం.. ఇప్పటికే ఈచిత్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్న సంగతి విదితమే. తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ తన స్కోర్‌కు మరోఅంతర్జాతీయ అవార్డును గెల్చుకుంది.. మంచి అసాధారణమైన స్కోర్‌ను అందించినందుకు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ అవార్డును గెల్చుకున్నట్లు లాస్ ఏంజెల్స్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ వెల్లడించింది.. లాఫ్కాతోపాటు , బోస్టన్ సొసైటీ ఆఫ్ ఫిల్మ్ క్రిటిక్స్ కూడ కీరవాణికి పట్టాభిషేకం చేసింది.. కాగా ఆర్‌ఆర్‌ఆర్ విజయపరంపరకు నెటిజన్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.


# 'సుందరాంగుడు' టైటిల్ సాంగ్

ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు 'సుందరాంగుడు'మూవీ సిద్ధమైంది.. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఎమ్మెస్కే ప్రమిదశ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌లో కృష్ణసాయి, మౌర్యాని, ఈషా, రీతూ, సాక్షి హీరోహీరోయిన్లుగా దర్శకుడు వినయ్‌బాబు తెరకెక్కించిన చిత్రమిది.. ఏవీ సుబ్బారావు సమర్పణలో బీసు చందర్‌గౌడ్, ఎంఎస్‌కె రాజు నిర్మిస్తున్నారు.. ఈసినిమాఈనెల 17న విడుదల



కానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం లోని టైటిల్ సాంగ్‌ను ప్రముఖ హీరో శ్రీకాంత్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, హీరో కృష్ణసాయి ఎంతో ఇష్టంతో ఈచిత్రాన్ని నిర్మించారన్నారు. సినిమా రన్‌చూశా నని, చాలా క్వాలిటీగా తీశార న్నారు. ఈచిత్రం మంచి హిట్ అవ్వాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. హీరో కృష్ణ సాయి మాట్లాడుతూ, తాను, చంద్రగౌడ్ గారు రెండేళ్లు కష్టపడి ఈ సినిమాను పూర్తిచేశామన్నారు. లవ్, ఫ్యామిటీ ఎంటర్‌టైనర్‌గా రాబోతోందన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంద న్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీ, గోవాలోని అందమైన ప్రదేశాల్లో పాటలను చిత్రీకరించినట్టు తెలిపారు. జీవా, జూనియర్ రేలంగి, మిర్చి మాధవి, బాషా, మెయిన్‌విలన్‌గా అమిత్ తివారి తదితరులు నటించారన్నారు.

# స్టైలిష్‌గా రజనీకాంత్ 'జైలర్' టీజర్




సౌత్‌సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్'.. నెల్సన్ దిలీప్‌కుమార్ ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తు న్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. మంగళవారం రజనీకాంత్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమాకు సంబంధించి టీజర్‌ను యూనిట్‌విడుదల చేసింది. ఇందులో ముతువెల్ పాండియన్ పాత్రలో రజనీకాంత్ ఎంట్రీని వీడియోలో చూపించారు.. ఈ వీడియోకు అనిరుధ్ రవిచందర్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్ అందించటం విశేషం. టీజర్ రిలీజైన కొద్దిసేపటికే వైరల్‌గా మారింది.. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రం రిలీజ్ డేట్ కోసం రజనీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రామ్‌చరణ్, ఉపాసన



టాలీవుడ్ స్టార్‌హీరో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు.. తమ కుమారుడు రామ్‌చరణ్, కోడలు ఉపాసన తల్లిదండ్రులు కాబోతున్నారని, త్వరలో మా ఇంట ఒక బిడ్డ రాబోతోందని పేర్కొంటూ మంగళవారం మధ్యా హ్నం మెగాస్టార్ చిరంజీవి తన సోషల్‌మీడియా ద్వారా ఒక ప్రకటన చేశారు. హనుమంతుని దివ్య ఆశీస్సులతో చరణ్ దంపతులు తల్లిదండ్రులు కాబోతున్న విషయం మీ అందరినీ ఆనందంతో తెలియజేస్తున్నాను అంటూ చిరంజీవి పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్‌గా మారింది.

# హీరోయిన్‌గా...స్టార్‌హీరో కుమార్తె



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్... తన కుమార్తె ఐరాఖాన్ ఇపుడు హీరోయిన్‌గా పరిచయం కాబో తోంది.. ఆమె త్వరలో సినిమాల్లోకి అడుగుపెట్టాలని భావిస్తోందట.. ప్రస్తు తం అమీర్‌ఖాన్ వివిధ ప్రాజెక్టులకు సంబంధించి స్టోరీలు వింటున్నారని తెలిసింది.. కాగా ఐరాఖాన్ తన తండ్రి అమీర్ మాదిరిగా అద్భుతంగా నటిస్తుందని భావిస్తున్నారు.. హిందీలో అనేక సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి ఓ ప్రత్యేకతను చాటుకున్న అమీర్ నటవారసురాలిగా ఆయనకుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని టాక్ విన్పిస్తోంది.. ఆయన అభిమానులు సంతోష పడుతున్నారు. ఐరాఖాన్‌కు శుభా కాంక్షలు అంటూ ప్రేక్షకుల ఆశీర్వాదం ఉండా లని కోరుకుంటున్నారు.

# 'అమ్మాయిలు అర్ధంకారు'..

1940లో ఒక గ్రామం, కమలతో నా ప్రయాణం , జాతీయ రహదారి వంటి అవార్డు సినిమాల దర్శకుడు నరసింహ నంది తెరకెక్కిస్తున్న తాజా చిత్రం అమ్మాయిలు అర్ధంకారు. అల్లం శ్రీకాంత్, ప్రశాంత్, కమల్, మీరావలి హీరోలుగా, సాయిదివ్య, ప్రియాంక, స్వాతి, శ్రావణి హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీలక్ష్మి నరసింహ సినిమా పతాకంపై నిర్మాతలు నందిరెడ్డి విజయలక్ష్మిరెడ్డి, కర్ర వెంకట సుబ్బయ్య నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. సీనియర్ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, తెలుగు నిర్మాతల



మండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ తదితరులు ట్రైలర్‌ను విడుదల చేశారు. తమ్మారెడ్డి మాట్లాడుతూ, నరసింహ నంది తన అభిరుచికి తగ్గట్టు సినిమాలు చేస్తూఉంటారన్నారు. టి. ప్రసన్నకుమార్‌రెడ్డి, బసిరెడ్డి మాట్లాడుతూ, నరసింహ నంది తన తొలి సినిమాతోనే జాతీయ అవార్డు సాధించారన్నారు. అలాంటి దర్శకులను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది తదితరులు మాట్లాడారు.

# టొరెంటోలో నూతన తెలుగు చిత్రం ప్రారంభం



తాజాగా టొరెంటోలో కొత్త తెలుగు చిత్రం ప్రారంభమైంది.. 6 సినిమాస్ ప్రొడక్షన్స్ పతాకంపై సూర్య బెజవాడ నిర్మాతగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వరుణ్ కోరుకొండ దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు ప్రేక్షకుల మధ్య వైభవంగా పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. కన్సులేట్ జనరల్ ఆఫ్ ఇంఇయా టొరెంటో అపూర్వ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. కాగా పలు అవార్డు విన్నింగ్ షార్ట్ ఫిలింస్‌కు దర్శకత్వం వహించిన వరుణ్ కోరుకొండ తొలిసారి ఒక మూవీకి దర్శకత్వం వహించబోతున్నారు. ఆయన గత షార్ట్‌ఫిల్మ్ తరహాలో థ్రిల్లింగ్ నేపథ్యంలో ఈచిత్రం ఉంటుందని అంటున్నారు. వెన్నెల కిశోర్‌తోపాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ కామెడీ థ్రిల్లర్ సినిమాలో కన్పించబోతున్నారు. ఈచిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్, టైటిల్ త్వరలో వెల్లడించనున్నారు.. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందనున్నఈచిత్రం ప్రేక్షకులందరినీ నచ్చేలా ఉంటుందని నిర్మాత సూర్య బెజవాడ వెల్లడించారు.

# 'కాంతారా'పై స్టార్‌హీరో ఆసక్తికర కామెంట్స్

కన్నడలో విడుదలై దేశవ్యాప్తంగా సెన్సేషన్‌క్రియేట్ చేసిన చిత్రం 'కాంతార'.. బాక్సాఫీసు వద్ద భారీస్థాయిలో వసూళ్లను రాబట్టుకుంది.. ఈ ఏడాదిలో సరికొత్త రికార్డులను నెలకొల్పింది.. ఈచిత్రంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈచిత్రంపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు.తాజాగా బాలీవుడ్ స్టార్‌హీరో హృతిక్ రోషన్ ఈచిత్రాన్ని చూసి ప్రశంసలు అం దించారు.. కాంతారను చూసిచాలా నేర్చుకున్నా.. రిషబ్‌శెట్టి ఈచిత్రాన్ని తీసిన విధానం అసాధారణం.. స్టోరీ, దర్శకత్వం, నటన చాలా బాగున్నాయి. సినిమా క్లైమాక్స్‌లో గూస్ బంప్స్‌ను ఇచ్చింది.. ఈచిత్రాన్ని తీసిన యూనిట్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు.. కాగా హృతిక్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. ఈచిత్రంలో సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించింది. రిషబ్‌శెట్టి రచన, దర్శకత్వం వహించారు. హోంబలే ఫిలిమ్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.



# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు–మూడు, గులాబీనీరు–టీస్పూన్, తేనె–రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం– అర టీస్పూన్, నీళ్లు–లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు.

**దీంట్లో** ఎక్కువగా ఉండే విటమిన్–సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గు, జలుబు బారినపడకుండా అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్లు, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయులను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



## గోంగూరపూలతో...

కావాల్సినవి : ఎండిన గోంగూరపూలు–ఆరు, నీళ్లు–రెండు కప్పులు, తేనె–రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్–ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ❑



## శంఖుపుష్పాలతో....

కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు–అర కప్పు, తేనె– టేబుల్ స్పూన్, నిమ్మచెక్క–ఒకటి, నీళ్లు–రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.



# విదేశాల్లో వందల స్టార్టప్‌లకు మార్గదర్శి



**ఇప్పుడంతా స్టార్టప్‌ల హవా! పెద్ద సంస్థలు, పరిశ్రలన్నింటికీ ప్రత్యేక సేవలందించే న్యాయ సంస్థలున్నాయి. తమ ఆలోచనకు వ్యాపారవేత్తలకు ఈ సంస్థలను భరించే శక్తి ఉండదు. అలాగని ఒక గొప్ప ఆలోచన మరుగున పడటమేనా? ఇలాంటి ప్రశ్నలెన్నో వేధించాయి. శివాంజలిని. దానికి ఆమె పరిష్కారం 'దస్తావేజ్' వివిధ దేశాల్లోని వందల స్టార్టప్‌లకు మార్గదర్శి అవుతోంది.**

'లా' చదువుతున్నప్పుడే పెద్ద సంస్థలు, లాయర్ల వద్ద ఇంటర్న్ అవకాశం! అదృష్టవంతురాలిననుకున్నా. అయితే వీళ్ల సేవలన్నీ పెద్ద సంస్థలకే! మరి చిన్న సంస్థల సంగతేంటి? నెలలోనే పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లు పుట్టుకొస్తున్నాయి. వాళ్లెలా నెగ్గుకొస్తున్నారన్న ఆలోచన వచ్చింది. కొందరిని కలిసి ఇదే విషయమడిగా. ఎన్ని అద్భుతమైన ఆలోచనలో! సంస్థ నమోదు, ఫౌండర్లుగా ఉన్న హక్కులు, వాటిని కాపాడుకోవడం వంటి విషయాలపైనా వారికి కనీస అవగాహన లేదు. అందుబాటులో ఉన్న ఎవరో ఒకరి సాయం తీసుకుంటున్నారు. వాళ్లకేమో స్టార్టప్‌లకు సంబంధించిన పరిజ్ఞానం ఉండదు. డబ్బుతోపాటు శ్రమా వృథా. వీళ్లకు నా సాయం అవసరమనిపించింది' అంటుంది శివాంజలి మాలిక్. ఈమెది ఢిల్లీ . గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ నుంచి పట్టా అందుకుంది.

**బృందాన్ని ఏర్పరచుకొని...**

'ఆలోచన రాగానే దూకేయాలనుకోలేదు. దీని గురించి అవగాహన పెంచుకోవాలనుకున్నా. సీనియర్లు, గతంలో పని చేసిన వారితో ఆలోచనను పంచుకున్నా. వివిధ అంశాలపై పని చేసే వారితో నెట్‌వర్క్ ఏర్పరచుకుని సేవలు ప్రారంభించా. సంస్థ చిన్నదైనా, పెద్దదైనా అనుభవం ఉన్నవారికే ప్రాధాన్యమని నాకు తెలుసు. కాబట్టి, వ్యక్తిగత సమస్యలున్న వారే నన్ను ఆశ్రయిస్తారనుకున్నా. ఆశ్చర్యంగా స్టార్టప్‌లే సంప్రదించడం మొదలుపెట్టాయి. వీళ్లకు న్యాయపరమైన వాటితోపాటు ఆర్థిక సలహా దారులూ అవసరమని అర్థమైంది. దీంతో ప్రొఫె షనల్ ఛార్టర్డ్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలనూ ఏర్పాటు చేసేదాన్ని. నా మీద నాకు నమ్మకం వచ్చాక 2021 ఫిబ్రవరిలో 'దస్తావేజ్' సంస్థని ప్రారంభించా. స్టార్టప్ నమోదు దగ్గర్నుంచి, న్యాయవాదులు, సిఎలు, కంపెనీ సెక్రటరీలు.. ఇలా అందరి సేవలూ అందిస్తున్నాం' అని చెబుతోందీమె.

**విదేశీ సేవలు...** 'సంస్థ ప్రారంభించి రెండేళ్లలోపే. ఇప్పటి వరకూ 200కుపైగా స్టార్టప్‌లకు సేవలందించాం. సంస్థ అన్నాక విదేశీ లావాదేవీలూ ఉంటాయిగా! అయితే అక్కడి చట్టాలు మనకు భిన్నం. దీనికీ ముందుగానే సిద్ధమయ్యా. అక్కడి లాయర్లతో ఒప్పందాలు చేసుకున్నా. స్థానిక వ్యవహారాలు వాళ్లు చూసుకుంటే వాళ్లకు కావాల్సిన అదనపు సాయం మేమందిస్తాం. అలా ఏడు దేశాల్లోని సంస్థలకు సేవలందించా. నా సంస్థ ఉద్యోగుల్లో అమ్మాయిలే ఎక్కువ. ఇంటర్న్‌లుగా చేస్తున్న వారూ ఉన్నారు. నేనొక సంస్థ నిర్వహిస్తున్న దాన్నే! ప్రారంభంలో ప్రతి రూపాయీ ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే.. మొదటిసారి సలహా, సంప్రదింపులకు డబ్బులు తీసుకోలేను. వాళ్ల అవసరాలు తెలుసుకొని కస్టమైజ్‌డ్ ప్లాన్ రూపొందిస్తా. ఎలా ముందుకెళ్లొచ్చో వివరంగా చెబుతా. ఆపై నమ్మకం ఉంటేనే సంప్రదించమని చెబుతా. చాలామంది మొదటిసారే నన్ను నమ్మి నాతో నడిచినవారే' అని ఆనందంగా వివరిస్తోన్న శివాంజలి తన సంస్థ అభివృద్ధిపైనా దృష్టి పెడుతోంది. న్యాయసేవలకు టెక్నాలజీని జోడించే పనిలో ఉంది. అందరికీ ఉపయోగపడే న్యాయ అంశాల సమాచారాన్ని తన లింక్‌డిన్ ఖాతాలో రాస్తూ ఉంటుంది. 5 వేలమంది అనుసరించడమే కాదు.. ఆ సమాచారం తమకెంతో సాయపడుతోందని ప్రశంసల్లో ముంచెత్తుతూ ఉంటారు. 'కష్టం తెలిసినవారికే సాయం విలువ అర్థమవుతుంది. నాకది తెలుసు. అందుకే ఈ సాయ'మంటున్న ఈమె ఎందరికో స్ఫూర్తి కూడా ! ❑

# ఉద్యోగం భద్రమవ్వాలంటే..

**ఆర్థిక మాంద్యం భయంతో సంస్థలన్నీ 'సేఫ్'బాట పట్టాయి. కొన్ని సంస్థలు తొలగింపులు చేపడుతున్నాయి. ఆ జాబితాలో మీరుండొద్దంటే..**

- తక్కువతో ఎక్కువ లాభం.. సంస్థ అనుసరించే ప్రధాన సూత్రమిది! ఇచ్చిన పని చేసుకొని పోతా.. అన్న తీరు ఎప్పుడూ పనికిరాదు. ఎలాంటి స్థితిలోనైనా బాధ్యత తీసుకునే తత్వం ఉంటేనే స్థానాన్ని పదిలపరచుకోగలరు. ఆ తత్వం ఉందేమో చెక్ చేసుకోండి.
- ఫలానా వ్యక్తి పని చేస్తే పక్కాగా ఉంటుంది. కొందరి విషయంలో ఈ ప్రస్తావన చాలా సార్లు విటుంటాం. నిజానికి వంట పూర్తవగానే స్టవ్ తుడి చేయడం, గట్టు ఖాళీ చేయడం.. ఇలా ఇంట్లో ఈ పద్ధతిగా చక్కగా అనుసరిస్తాం. మరి ఆఫీసులోనూ ఈ విధానాన్ని పాటిస్తున్నారా? మీ పనిని ఇంకొకరు సరి చేయాల్సి వస్తోందంటే ఇద్దరి సమయ వృథా అవుతోందని! సంస్థ ఆచితూచి ఖర్చు చేస్తుందీ సమయంలో.. అలాంటప్పుడు వనరులు వృథా అనుకుంటుంది కదా.. మీ తీరును సరిచూసుకోండి.



- ఏడాదంతా ఆఫీసుకే పరిమితమవ్వాలని ఏ సంస్థా కోరుకోదు. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య సమస్యలతో సెలవులు తప్పదు. ఎన్ని బాధ్యతలున్నా.. మరీ ఎక్కువగా పెడుతున్నారేమో గమనించుకోండి. కొన్ని సార్లు సెలవు రోజుల్లోనూ పని చేయాల్సి ఉంటుంది. తరచూ దాన్ని వదులుకోవడం ఇబ్బందే! కానీ ఎప్పుడో ఒకసరి రావడానికీ ఇష్టపడకపోతే.. సంస్థ అవసరాల కంటే స్వవిషయాలకే ఎక్కువ ప్రాధ్యామిస్తున్నారన్న మెసేజ్ వెళ్లొచ్చు. అందుకే అత్యవసరాలకు ముందుండేలా సిద్ధమవ్వండి.
- సమయం బాగాలేనప్పుడు అరటిపండు తిన్నా పళ్లూడాయని సామెత! అంతా బాగున్నప్పు కాస్త సేదతీరినా చూసీ చూడనట్లే ఉంటారు. పరిస్థితి మారినప్పుడే సమస్య. టీ, భోజనర విరామాలను నిర్దేశిత సమయాన్ని మించనీయకండి. కావాలంటే మధ్య మధ్యలో అలా వెళ్ళిరావొచ్చు. కానీ అప్పుడూ ఎక్కువ సేపు వద్దు. అవసరమైతే అదనపు సమయామూ చేయాల్సి రావొచ్చు. మిగతావారు ఉన్నారులే అని తప్పించుకుంటున్నారో.. మీకే సమస్య అవొచ్చు.
- ఇలాంటి సమయాల్లో చిన్న పొరపాటుకీ భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చు. కాబట్టి, ఆదిమరచి వపొద్దు. ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకున్నాకే సబ్‌మిట్ చేయడం అలవాటు చేసుకుంటే ఆ పరిస్థితి దరిచేరదు. ❑

# ఎక్కడికి వెళుతున్నారో గమనించండి..

**మారుతోన్న జీవనశైలిలో సోషలైజేషన్ పేరుతో అమ్మాయిల పబ్‌లకు వెళ్లడం, మద్యం సేవించడం వంటివి జరుగుతున్నాయి. తను సొంతంగా సంపాదించడం, బాధ్యతలు లేకపోవడం వంటివి కూడా దీనికి కారణం కావచ్చు.** ఈ రకమైన పద్ధతి మంచిదా కాదా అన్నది పక్కన పెడితే యువత విషయంలో ఇది కొన్ని అవాంఛనీయ ధోరణులకుదారితీస్తోందని చాలా సందర్భాల్లో రుజువవుతోంది. అయితే నేటి తరం యువతీ యువకుల్లో చాలామందికి పెద్ద వాళ్లు చెప్పె నీతి వాక్యాలు రుచించడం లేదు. కాబట్టి ఈ సమస్యను ఇతర మార్గాల్లో పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలి. ప్రత్యేకించి యుక్త వయసు వచ్చిన పిల్లలతో ఎంత స్నేహంగా ఉంటే అంత మంచిది. మీరు కూడా ఈ మార్గాన్ని అనుసరించండి. మీ అమ్మాయితో ఒక స్నేహితురాలిగా మెలగండి. ఇలా చేయడం వల్ల తన కష్టసుఖాలను మీతో పంచుకోవడంతో పాటు మీ మాటకు విలువిచ్చే అవకాశం ఉంటుంది. అప్పటికీ మీ మాట వినకపోతే తన సేహ్నితులతో కానీ, దగ్గరి బంధువులతో కానీ చెప్పించే ప్రయత్నం చేయండి. ఈ క్రమంలో పబ్‌లకు వెళ్లడం, పార్టీల పేరుతో తరచుగా మద్యం సేవించడం.. మొదలైన వాటివల్ల కలిగే లాభ నష్టాలను ఒక పేపర్‌పైన రాయమనండి. సాధారణంగా ఇలాంటి అంశాల్లో నష్టాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఆ విషయం తన మనసుకు ఎప్పుడైతే స్పష్టంగా ఎక్కుతుందో అప్పుడు తను ఆ అలవాట్లకు దూరం జరిగే అవకాశం ఉంటుంది. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏంటంటే సాధారణంగా ఒక అలవాటును మాన్పించడానికి మరొక అలవాటును పరిచయం చేస్తే సత్ఫలితాలు పొందచ్చు. ఈ క్రమంలో మీ అమ్మాయిని కూడా తనకు నచ్చిన వ్యాపకం మీద దృష్టి కేంద్రీకరించేలా చేయండి. ఈ ప్రయత్నంలో తనకు కావాల్సిన సహాయం అందిస్తూ ప్రోత్సహించండి. క్రమంగా దానిపై మక్కువ పెంచుకుని చెడు అలవాట్లకు దూరమయ్యే అవకాశం ఉంటుంది. అప్పటికీ ఆశించిన ఫలితం రాకపోతే మంచి సైకాలజిస్టును సంప్రదించండి. వారు ఆ అమ్మాయితో మాట్లాడి సరైన కౌన్సెలింగ్ అందించే అవకాశం ఉంటుంది. ❑



# వన్నెలీనే చర్మానికి బీట్‌రూట్ !

**బీట్‌రూట్‌ని తింటే ఎన్ని పోషకాలు అందుతాయో.. దీన్ని చర్మ, కేశ సంరక్షణకు వాడినా అన్నే ఫలితాలు ఉంటాయి. మరి దీన్ని ఎలా వాడాలో తెలుసుకుందాం..**



- టేబుల్ స్పూన్ బియ్యప్పిండిలో, చెంచా ఆపిల్ గుజ్జు, రెండు చెంచాల బీట్‌రూట్ రసం, చెంచా నువ్వుల నూనెల వేసి పేస్ట్‌లా కలపాలి. దీన్ని ఒంటికి రాసుకుని నలుగు పెట్టుకుంటే.. మృతకణాలు తొలగి చర్మం నిగనిగలడుతుంది.
- పావుకప్పు పెరుగులో చెంచా బీట్‌రూట్ రసాన్ని కలిపి బాగా గిలకొట్టాలి. ఇందులో పావుకప్పు ముల్తానీ మట్టివేసి.. మరోసారి కలపాలి. దీన్ని మెడ, చేతులు రాసుకుని కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జిడ్డు తత్వం తగ్గి. మెరిసి పోతుంది. బీట్‌రూట్‌లోని సిలికాన్ ఖనిజం చర్మాన్నితాజాగా కనిపించేలా చేస్తుంది.
- ముఖంపై మచ్చలు కాంతివిహీనంగా కనిపించేలాచేస్తున్నాయా?కాసిన్ని బీట్‌రూట్‌వ ముక్కలు, చెంచా తేనె, అరచెంచా నిమ్మ రసం, కాస్త పాలపొడి కలిపి.. ముఖానికి పూత వేయండి. ఇలా కొన్ని రోజులు చేస్తే సమస్య దూరమవుతుంది. చర్మం వన్నెలీనుతుంది. ❑

## చెలి చిట్కా

బాణలి అడుగున పదార్థాలు అంటుకుపోయి ఉంటే ఉప్పులో ముంచిన నిమ్మచెక్కతో రుద్దితే త్వరగా వదిలిపోతాయి.



# ఆవాలతో నొప్పులు మాయం!



ఆవాలను, ఆవ పిండిని రకరకాల వంటకాల్లో వేసుకుని తినడం అందరికీ తెలిసిందే. అయితే ఇవి శరీర లోపలి ఆరోగ్యానికి ఎంత మంచివో, శరీరం పైభాగంలో తలెత్తే రకరకాల నొప్పులు, అలసిన కండరాలకు మంచి మందులా పని చేస్తాయంటున్నారు భారత సంప్రదాయ వైద్య నిపుణులు. స్నానం చేసే ముందు నీళ్లల్లో రెండు టేబుల్‌స్పూన్ల ఆవ పొడితో పాటు కొద్దిగా ఎప్సమ్ సాల్ట్‌ను నీళ్లలో వేసి ఆ నీళ్లతో స్నానం చేస్తే నొప్పులు పోతాయి. ఆవాల్లో ఉండే సల్ఫర్ శరీరంపై చర్మ ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. నొప్పి, వాపును తగ్గిస్తుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరిగేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల అలసట నుంచి సాంత్వన పొందుతారు. ❑

# తలకిందుల స్వర్గం

**ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు** బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'మజ్ఞం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పురమాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హవిర్భాగాలను తీసుకోవడానికి దేవతలు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వెళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑



ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com



## ఎట్టకేలకు ఛాన్స్ రాబట్టిన అర్జున్ టెండూల్కర్

**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఎట్టకేలకు ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి అరంగేట్రంచేసాడు. ముంబై తరపున రంజీల్లో ఆడేందుకు సుదీర్ఘంగా నిరీక్షించిన అర్జున్ అక్కడ పోటీ ఎక్కువ ఉండటంతో గోవాకు మారి రంజీఛాన్స్ సాధించాడు. రంజీట్రోఫీ 2022:23సీజన్‌లోభాగంగా రాజస్థాన్‌తో మంగళవారం మొదలైన మ్యాచ్‌తో అర్జున్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకూ ఏడు లిస్ట్ ఎ మ్యాచ్‌లు, తొమ్మిది టి20లు ఆడిన అర్జున్‌కు ఇది తొలి ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌కావడం విశేషం. బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన 23 ఏళ్ల ఆర్జున్ గ్రూప్‌సిలో భాగంగా ఇవాళ రాజస్థాన్‌తో మొదలైన మ్యాచ్‌లో బరిలోకి దిగి తొలిరోజు ఆటముగిసేసమయానికి నాలుగు పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గోవా, సుయాస్‌ప్రభుదేశాయ్ 81 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. స్నేహల్ సుహాస్ ఖౌతాంకర్ 59 అర్ధసెంచరీలతో రాణించడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఐదు వికెట్లు నష్టంతో 210 పరుగులుచేసింది. సుయాస్, అర్జున్ టెండూల్కర్ క్రీజులో ఉన్నారు. రాజస్థాన్ బౌలర్లలో అంకిత్‌చౌదరి రెండు, అరాఫత్‌ఖాన్, కమలేశ్ నాగర్‌కోటి, మానవ్‌సూతర తలో వికెట్ దక్కించుకున్నారు. ఐపిఎల్‌సీజన్‌లో క్యాష్‌రిచ్‌లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అర్జున్ టెండూల్కర్ ముంబై ఫ్రాంచైజీలో స్థానం దక్కించుకున్నా ఐపిఎల్ అరంగేట్రంచేసే ఛాన్స్‌రాలేదు. ఎంత సచిన్ కుమారుడయినా ట్యాలెంట్ ఉంటేనే తుదిజట్టులో అవకాశం ఇస్తామని ముంబయి కోచ్ జయవర్ధనే అప్పట్లోనే వెల్లడించాడు. దీనితో అర్జున్ స్వయం కృషితో ఇపుడు రంజీటీమ్‌లో ప్లేస్ సాధించాడు.

# ఐపిఎల్ వేలానికి 405మంది క్రికెటర్లు

ఆట




**రూ.2కోట్ల జాబితాలో 19 మంది**
**రూ.1.5కోట్ల లిస్ట్‌లో 11 మంది**
**రూ.కోటి బేస్‌ప్రైస్‌లో 20 మంది**
**కోచిలో వేలానికి సర్వం సిద్ధం**

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023కోసం ఈనెల 23న జరిగే వేలంకోసం ఫ్రాంచైజీలు క్రోడీకరించిన జాబితాను సిద్ధంచేసాయి. మొత్తంగా 991 మంది ఆటగాళ్లలో 405 మంది వేలంలోకి వస్తున్నారు. ఇంతకుముందు 369 మందిని షార్ట్‌లిస్ట్‌చేయగా తాజాగా ఫ్రాంచైజీలు మరో 36 మందిని ఇందులోచేర్చాల్సిందిగా కోరాయి. దీనితో మొత్తం వేలంలో పాల్గొనే ప్లేయర్స్ సంఖ్య 405కి చేరింది. ఈసారి మినీ వేలానికి కొచ్చి వేదిక అవుతోంది. మొత్తం 405 మందిలో 273 మంది భారత్ ఆటగాళ్లుకాగా 132 మంది విదేశీక్రికెటర్లు. వీరిలో నలుగురు ఐసిసి అసోసియేట్‌దేశాలకు చెందినవాళ్లు. ఈ మొత్తం 405మందిలో 119 మంది ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. ఇక 282 మంది తమ నేషనల్స్‌కు ఆడని వాళ్లు కూడా ఉన్నారు. ప్రస్తుతం పది ఫ్రాంచైజీలకు 87 మంది క్రికెటర్లు కావాలి. వీరిలో 30 వరకూ విదేశీ క్రికెటర్లను తీసుకోవచ్చు. ఇకవేలంలో అత్యధిక బేస్‌ప్రైస్ అయిన రూ.2 కోట్లతో 19 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఇందులో ఇండియన్ ప్లేయర్లు ఎవ్వరూ లేరు. 11 మంది రూ.1.5 కోట్ల కనీసధరతో ఉన్నారు. ఇక కోటి బేస్ ధరతో 20 మంది ఉంటే వారిలో మయాంక్ అగర్వాల్, మనీష్ పాండేలాంటి భారత్ ఆటగాళ్లున్నారు. ఐపిఎల్ వేలం డిసెంబరు 23న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం అవుతుంది. రెండుకోట్ల ధర లిస్టులో కౌల్టర్‌నైల్, కామరూన్ గ్రీన్, ట్రెవిస్ హెడ్, క్రిస్‌లిన్, టామ్ బాంటన్, సామ్‌కరన్; క్రిస్‌జోర్డాన్, టైమాల్ మిల్స్, జెమీ ఓవర్టన్, క్రెయిగ్ ఓవర్టన్, ఆదిల్‌రషీద్, ఫిల్ సాల్ట్, బెన్‌స్టోక్స్, ఆడమ్ మిల్న్, జిమ్మీ నీషమ్, కేన్ విలియమ్సన్, రైలీ రూసో, రాసీ వెండెర్‌డుస్సెన్; ఏంజెలో మాథ్యూస్, నికొలస్‌పూరన్; జేసన్ హోల్డర్లున్నారు. ఇక రూ.1.5 కోట్ల జాబితాలో సీన్ అబ్బాట్, రైలీ మెరిడిత్ జైరిచర్డ్సన్, ఆడమ్‌జంపా, షకీబుల్‌హసన్, హ్యారీబ్రూక్, విల్‌జాక్స్, డేవిడ్‌మలన్, జేసన్‌రాయ్, షెర్ఫానే రూథర్‌ఫర్డ్‌లున్నారు. ఇక కోటి జాబితాలో మయాంక్ అగర్వాల్, కేదార్‌జాదవ్, మనీష్‌పాండే, మహ్మద్‌నబీ, ముజీబుర్‌రెహమాన్, మొయిసిన్ హెన్రిక్స్, ఆండ్రూ టై, జోరూట్, లూక్‌వుడ్, మైకేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, మార్టిన్ గప్టిల్, కైల్ జెమీసన్, మాట్‌హెన్రీ, టామ్‌లేథమ్, డారిల్‌మిచెల్, హెన్రిచ్‌క్లాసెన్, తబ్రైజ్‌షంసీ, కుశాల్‌పెరీరా, రోస్టన్‌ఛేజ్, రఖీమ్‌కార్న్‌వాల్, షెయ్‌హోప్, అకీల్ హోస్సేన్, డేవిడ్‌వీస్‌లున్నారు.

## మెస్సీ టీమ్‌కు ఈసారి ఫిఫా కప్ రాకపోవచ్చు

### స్టార్ ఫుట్‌బాలర్ రొనాల్డో



**దోహా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ రొనాల్డో ఈసారి ఫిఫా వరల్డ్‌కప్ మెస్సీ నేతృత్వంలోని అర్జంటీనాకు కష్టమేనని డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి వచ్చిన ఫ్రాన్స్‌కు మరోసారి కప్‌కొట్టే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని వెల్లడించాడు. ఇక ఫిఫా వరల్డ్‌కప్ తుది అంకానికి చేరింది. రెండు సమీఫైనల్స్ జరగనున్నాయి. తొలి సెమీస్‌లో అర్జంటీనా, క్రోయేషియా తలపడతాయి. రెండో సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్, ఆఫ్రికన్ సెన్సేషన్ మొరాకోలు పోటీపడతాయి. మెస్సీ ఈసారైనా తన వరల్డ్‌కప్ కల నెరవేర్చుకోవాలన్న ఆశతో ఉన్నాడు. సెమీఫైనల్‌లోనే క్రోయేసియా చేతిలో అర్జంటీనా ఓడే ఛాన్స్ ఉంది. అయితే ఒక కపట వ్యక్తిలాగా అంటూ అర్జంటీనా గెలిస్తే సంతోషిస్తానని చెప్పనని, తాను ఫుట్‌బాల్‌ను రొమాంటిక్ యాంగిల్‌లోచూస్తానని, ఎవరు ఛాంపియన్ అయినా సంతోషమేనని, అయితే మొదటినుంచి నా ఫేవరేట్స్ బ్రెజిల్, ఫ్రాన్స్ మాత్రమే ఉన్నాయన్నాడు. ఇపుడుబ్రెజిల్ లేదని, లిస్ట్‌లో ఉన్న ఫ్రాన్స్ రోజురోజుకూ ఫేవరేట్ అనే ట్యాగ్‌ను పెంచుకుంటూ వస్తోందని, ఇప్పటికీ ఆటీమ్‌నే ఫేవరేట్ అని చెప్పగలనని అనానడు. ఇకరెండో సెమీస్‌లోమొరాకోనే గెలవాలని అనుకుంటానని, కానీ అది జరుగుతుందని భావించలేనన్నాడు .ఫ్రాన్స్‌టీమ్ చాలా బలంగా ఉంది. డిఫెన్స్ అటాక్ మిడ్‌ఫీల్డ్ అన్నింటిఫ్రాన్స్ బలంగా ఉందని అన్నాడు.

## అంబులెన్స్‌లో ఆసుపత్రికి టెస్ట్‌కెప్టెన్



**ఛతోగ్రామ్:** భారత్‌తో టెస్ట్‌సిరీస్ ప్రారంభానికి బంగ్లాదేశ్‌కు గాయం ముప్పుతప్పింది. బంగ్లా టెస్ట్‌కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ ఫ్టిఫ్‌నెస్ కారణంగా కదల్లేకపోవడంతో షకీబ్‌ను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. శిక్షణకోసం స్టేడియానికి వచ్చిన షకీబ్ ఉదయం పదిగంటల్లోపే వెనక్కిపోయాడు. షకీబ్ ఆరోగ్యంగానే ఉన్నాడని, మరోదారిలేక అంబులెన్స్‌లో తరలించామని బంగ్లా క్రికెట్‌బోర్డు అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో చెకప్ పూర్తయిన తర్వాత షకీబ్ తిరిగి శిఓణకోసం మైదానానికి వచ్చాడు. బుధవారం షురూ అవుతున్న తొలిటెస్ట్ మ్యాచ్‌తో షకీబ్ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. వన్డేసిరీస్‌లో భారత్‌ను బంగ్లా టీమ్ 2:1 తేడాతో ఓడించింది.

భారత్ బంగ్లాదేశ్‌మధ్య ఇప్పటివరకూ 11 టెస్టు సిరీస్‌లు జరగ్గా బంగ్లాదేశ్ ఒక్కసారికూడా టీమిండియాపై విజయం సాధించలేకపోయింది. చివరిసారి బంగ్లాదేశ్‌లో ఫతుల్లాలో ఇరుజట్లు తలపడగా వర్షం కారణంగా ఆమ్యాచ్‌డ్రాగా ముగిసింది. ఛతోగ్రామ్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. చివరి వన్డేలో ఇక్కడ భారతక్ష్ 409 పరుగులుచేసింది. బ్యాటింగ్‌పిచ్‌పై వికెట్లు తీయం బౌలర్లకు కష్టం అవుతుంది. బ్యాటర్లు తప్పులుచేసేంతవరకూ పేసర్లుఓపిగ్గా ఉండాలని బంగ్లా పేసర్ టస్కిన్ అహ్మద్ అన్నాడు. 2022 జూన్‌లో స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్‌ను బంగ్లా టెస్ట్‌కెప్టెన్‌గా నియమించారు. షకీబ్ నాయకత్వంలో వెస్టిండీస్ గడ్డమీద రెండుటెస్టులసిరీస్ ఆడిన బంగ్లాదేశ్ 0:2 తేడాతో సిరీస్ నష్టపోయింది.

## భారత్ వర్సెస్ బంగ్లా టెస్ట్ సిరీస్ నేడే!

**ఛతోగ్రామ్:** బంగ్లాదేశ్ భారత్‌మధ్య రెండు టెస్టుల సిరీస్‌బుధవారం ప్రారంభం అవుతోంది. వన్డే సిరీస్‌ను 1:2 తేడాతో కోల్పోయిన టీమిండియా టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే బంగ్లాపై సిరీస్ గెలవడం భారత్‌కు ఎంతో అవసరం రెండో వన్డేలో గాయపడిన రోహిత్‌వర్మ తొలిటెస్టుకు దూరం అవుతున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. దీనితో ఛతోగ్రామ్ వేదికగాజరిగే మొదటి టెస్టుకు కెఎల్‌రాహుల్‌కెప్టెన్‌గా వస్తున్నాడు. సీనియర్ ఆటగాడు ఛతేశ్వర్‌పుజారావైస్‌కెప్టెన్‌గా నియమించారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు భారత్ అర్హత సాధించాలంటే ఆరు టెస్టులకుగాను ఐదింట్లో గెలవాలి. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చిలోజరిగే ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్‌లో టీమిండియా తలపడుతోంది. దీంతో బంగ్లాపై సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తేనే భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరే అవకాశాలు మెరుగవుతాయి. రోహిత్ గైర్హాజరీలో కెఎల్‌రాహుల్‌తోకలిసి యువ ఆటగాడు శుభమన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకూ 11 టెస్టులు ఆడిన గిల్ నాలుగు అర్ధసెంచరీలు చేసాడు. ఆస్ట్రేలియాపై 91 పరుగులుచేసాడు. ఇప్పటివరకూ టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోయిన గిల్‌కు ఇది చక్కటి అవకాశం. వన్డేసిరీస్‌కు దూరం అయిన రిషబ్‌పంత్ టెస్టుల్లో వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తాడు. రోహిత్‌స్థానంలో తొలిటెస్టుకు ఎంపికైన ఇండియా ఎ కేటగిరీ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్ ఛతోగ్రామ్‌టెస్టులో ఆడే అవకాశాలు తక్కువే. ఇక పూర్తిగా ఫిట్‌నెస్‌లేని రవీంద్రజడేజా బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌కు దూరం అవుతున్నాడు. బంగ్లాదేశ్ ఏతో జరిగిన రెండు మ్యాచ్ల సిరీస్‌తో బ్యాట్‌తో బంతితో రాణించిన సౌరభ్‌కుమార్ టీమిండియా తరపున అరంగేట్రంచేసే అవకాశం ఉంది. సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్ 12ఏళ్ల విరామం తర్వాత తిరిగి భారత్ తరపున టెస్ట్‌క్రికెట్‌ఛాన్స్ రాబట్టాడు. మహ్మద్‌షమీ, ఉమేష్‌యాదవ్‌పేస్‌భారం మోస్తాఈడు. కుల్దీప్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్‌లు స్పిన్ విభాగానికి నాయకత్వం వహిస్తారు. భారత జట్టులో కెఎల్‌రాహుల్,శుభమన్‌గిల్, చతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, రిషబ్‌పంత్, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, సౌరభ్‌కుమార్, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.




## ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల రుణాల రద్దు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** గడచిన ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల విలువైన మొండి బాకీలను బ్యాంకులు రద్దు చేశాయని కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. రాజ్యసభలో ఓ సభ్యుడి ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు సమాధాన మిచ్చారు. నాలుగేళ్లు దాటిన మొండి బకాయిలను బ్యాంకులు రద్దు పేరిట తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తాయని పేర్కొన్నారు. రద్దు అంటే సాంకేతికంగా రద్దుచేసినట్లే గానీ, రుణాలు పూర్తిగా మాఫీ చేసినట్లు కాదని చెప్పారు. 'తమ బ్యాలెన్స్ షీట్లను క్లీన్ చేసేందుకు బ్యాంకులు మొండి బకాయిల రద్దు ప్రక్రియను నిరంతరం చేపడుతుంటాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి సంబంధిత బ్యాంకు బోర్డు ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకుంటాయి. వాణిజ్య బ్యాంకుల నుంచి ఉన్న సమాచారం ప్రకారం, గడచిన ఐదేళ్లలో మొత్తం రూ.10,09,511 కోట్ల రుణాలు రద్దు అయ్యాయి' అని కేంద్రమంత్రి తెలిపారు. రుణాలు రద్దు చేసినప్పటికీ వాటిని తీసుకున్నవారు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. రద్దు వల్ల రుణ గ్రహీతకు ఎలాంటి ప్రయోజనమూ ఉండబోదని తెలిపారు. అలాగే బ్యాంకులు కూడా సివిల్ కోర్టుల్లో దావాలు వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, దివాలా స్మృతి కింద కేసులు నమోదు చేయడం, నిరర్థక ఆస్తుల విక్రయం వంటి ప్రక్రియల ద్వారా రుణాలను రికవరీ చేస్తున్నాయని చెప్పారు. గడచిన ఐదేళ్లలో రద్దు చేసిన రుణాల్లో రూ.1.32 లక్షల కోట్లతోపాటు మొత్తం రూ.6.59 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రికవరీ చేశాయని మంత్రి వివరించారు. బ్యాంకుల మొండి బాకీల విషయంలో ఆయా బ్యాంకు అధికారులే కారణమని ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని నిర్మాలా సీతారామన్ పేర్కొన్నారు.



## ఎఫ్‌డిలపై ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు

**ముంబై, డిసెంబర్ 13:** ప్రభుత్వ రంగ అతిపెద్దబ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ఖాతా దారులకు గుడ్‌న్యూస్ అందించింది. రూ.2కోట్ల కంటే తక్కువ విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ మంగళ వారం నిర్ణయం తీసుకుంది. సవరించిన రేట్లు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఇటీవల ఆర్‌బిఐ కీలక రెపో రేటును పెంచిన నేపథ్యంలో దానికి అనుగుణంగా బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు చివరిసారిగా అక్టోబరు 22న రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను 80 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ప్రస్తుతం వివిధ కాలవ్యవధులను బట్టి ఎఫ్‌డిలపై వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల నుంచి 65 బేసిస్ పాయింట్ల వరకు పెరిగాయి. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 7-210 రోజుల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డిలపై మునుపటి వడ్డీరేట్లనే కొనసాగించింది. 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఎఫ్‌డిలపై వడ్డీని 5.50శాతం నుంచి 5.75 శాతానికి, 1-2యేళ్ల ఎఫ్‌డిలపై 6.10శాతం నుంచి 6.75 శాతానికి, 2-3 యేళ్ల కాలానికి 6.25 శాతం నుంచి 6.75 శాతానికి, 3-5యేళ్ల ఎఫ్‌డిలపై 6.10 శాతం నుంచి 6.25 శాతానికి, 5-10 యేళ్లడిపాజిట్లపై 6.10శాతం నుంచి 6.25శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. సీనియర్‌సిటిజన్లకు పెంచిన అన్ని కాలవ్యవధులపై అదనంగా 50 బేసిస్ పాయింట్ల అధికవడ్డీ లభిస్తుంది.




## జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త రూల్స్

**ముంబై, డిసెంబరు 13:** వచ్చే యేడాది జనవరి 1 నుంచి గ్యాస్, పెట్రోడీజిల్ ధరల్లో మార్పులు రావొచ్చు. క్రెడిట్ కార్డు కొత్త రూల్స్ అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి. బ్యాంకు హాలిడేస్, వెహికిల్స్ వినియోగించే వారు ప్రీమియంకు సంబంధించి, ఇన్సూరెన్స్‌కు సంబంధించి కొన్ని నిబంధనలు మారే అవకాశం ఉంటుంది. అందుకు అనుగుణంగా మనకు మనమే ముందుగా సిద్ధం కావాలి. ఈ యేడాది బడ్జెట్ ప్రవేశపెట్టనున్నందున అందులో ఇన్‌కంటాక్స్‌కు సంబంధించి చాలా మార్పులే జరిగే అవకాశం ఉంది. మరోవైపు పాన్-ఆధార్ అనుసంధానానికి కూడా సమయం దగ్గర పడుతుంది. క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్ల గురించి చాలా బ్యాంకులు వచ్చే యేడాది జనవరి 1 నుంచి మార్పులు తీసుకొచ్చే అవకాశముంది. కాబట్టి ఈ ఒక్క నెలనే సమయం ఉంది. వాటిని వినియోగించుకోండి. 2023 జనవరి నుంచి ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఎక్కువ చెల్లించాల్సి రావొచ్చు. వెహికిల్స్ వినియోగం, మెయింటెనెన్స్ ఆధారంగా ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచేందుకు ఐఆర్‌డిఎఐ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఇన్సూరెన్స్ ప్రీమియం రూపంలో వచేచ యేడాది గట్టి షాక్ తగిలే అవకాశం ఉంటుంది. రూ.5కోట్ల ఎక్కువ విలువైన వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారు కచ్చితంగా ఇ-ఇన్‌వాయిసింగ్ జనరేట్ చేయాల్సిందే. 2023 జనవరి 1 నుంచి ఇది తప్పనిసరి అని తెలుస్తోంది. అంటే వారు ఎలక్ట్రానిక్ బిల్‌ను జనరేట్ చేయాలి. అంతకుముందు ఈ పరిమితి రూ.20 కోట్లుగా ఉండేది. కాబట్టి ఇది వ్యాపారులపై ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఇకపై అందరూ కచ్చితంగా తమ వెహికిల్‌కు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ ఫిట్ చేసుకోకుండా, త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లేనిచో రూ.5వేల వరకు ఫైన్ విధించనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ప్రతి నెలా మొదటి వారంలో సిఎన్‌జి, పిఎన్‌జి వంటి ధరలను సవరిస్తుంటాయి కంపెనీలు. 2022 నవంబర్‌లో కమర్షియల్ సిలిండర్ల ధరలు తగ్గాయి. డిసెంబర్‌లో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఇప్పుడు జనవరిలో మళ్లీ ఈ రేట్లు పెరగడమో, తగ్గడమో జరిగే ఆస్కారం ఉంది. జనవరిలో ఎక్కువగా సెలవులు ఉంటాయన్న విషయం విదితమే. సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు. ఇది పెద్ద పండుగ. ఈ సమయంలో బ్యాంకులు పనిచేయవు. ఇవి ప్రాంతాలను బట్టి తేదీల్లో మార్పులుంటాయి.



## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 13:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఏ దశలోనూ తడబడలేదు. దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 402.73 పాయింట్ల లాభంతో 62,533.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 110.85 పాయింట్లు పెరిగి 18,608.00 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.89 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నా లజీ, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, టాటా స్టీల్, మారుతీ సుజుకి, టైటాన్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు నో

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** ప్రభుత్వ ఉద్యోగులకు మళ్లీ పాత పెన్షన్ స్కీమ్‌ను ప్రభుత్వం ప్రారంభించబోతుందన్న దానికి పార్లమెంటులో సమాధానం లభించింది. పాత పెన్షన్ పథకం పునరుద్ధరించే ప్రతిపాదనేదీ తమ పరిశీలనలో లేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవత్ కరాద్ స్పష్టం చేశారు. పాత పెన్షన్ పథకం కింద ఉద్యోగులను నిర్దిష్ట పెన్షన్ లభిస్తుంది. చవిరి నెల వేతంలో సగం వేతనం పెన్షన్‌గా పొందుతారు. కానీ 2004లో అమల్లోకి వచ్చిన నేషనల్ పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్ మొత్తం కంట్రిబ్యూటరీగా ఖరారు అవు తుంది. అయితే తమ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునఃప్రారంభిస్తామని కేంద్ర ప్రభుత్వంకు, పెన్షన్ అండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీకి జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ప్రభుత్వాలు తెలిపాయి. దీంతో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరాద్ చేసిన ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే పంజాబ్ ప్రభుత్వ ఉద్యోగులను ఎన్‌పిఎస్ నుంచి ఒపిఎస్‌గా మారుస్తున్నట్లు పంజాబ్‌లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం నవంబరు 18న నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై పంజాబ్ ప్రభుత్వం కేంద్రానికి సమాచారం ఇవ్వలేదనిభగవత్ తెలిపారు. పాత పెన్షన్ పథకం అమలు చేయడానికి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్- 2013 కింద ఎటువంటి నిబంధనల్లేవని స్పష్టం చేశారు.




## వాణిజ్య వాహనాల ధరలు పెంచిన టాటా మోటార్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కొత్త యేడాది జనవరి నుంచి అన్ని వాణిజ్య వాహనాల ధరలను పెంచుతున్నట్లు టాటా మోటార్స్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ధరల పెంపు రెండు శాతం వరకు ఉంటుందని పేర్కొంది. ఈ పెంపు వాహనం మోడల్, వేరియంట్ని వేర్వేరుగా ఉంటుంది, కంపెనీ పోర్ట్ ఫోలియోలోని అన్ని వాహనాలకు పెంపు వర్తిస్తుందని టాటా మోటార్స్ స్పష్టం చేసింది. వాహనాల తయారీలో ఖర్చులు గణనీయంగా పెరి గాయని, దేశీయ వాహన పరిశ్రమలో ఇప్పటికే పలు ప్యాసింజర్ వాహనాల తయారీ కంపెనీలు జనవరి నుంచి ధరల పెంపును ప్రకటించాయి. అందులో మారుతీ సుజుకి, కియా ఇండియా, హీరో మోటోకార్ప్‌తో పాటు ఆడి వంటి లగ్జరీ కార్ల కంపెనీలున్నాయి. క్రమంగా పెరుగుతున్న ఖర్చుల తగ్గింపులో భాగంగానే వాహనాల ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీలు పేర్కొన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.